www.andhrajyothy.com
ANDHRAJYOTHI
ఆదివారం | 11-2-2024 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 314
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, శుక్లపక్షం; తిథి: విదియ రా. 9.09 తదుపరి తదియ; నక్షత్రం:శతభిషం సా. 5.40 తదుపరి పూర్వాభాద్ర; వర్జ్యం: రా.11.20-12.45; దుర్ముహూర్తం: సా.4.41-5.26; అమృతఘడియలు: ఉ.11.20-12.44; రాహుకాలం: సా.4.30-6.00; సూర్యోదయం: 6.48; సూర్యాస్తమయం: 6.12

వరంగల్
Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

పీఎఫ్ వడ్డీలో స్వల్ప పెరుగుదల

8.25 శాతం చెల్లింపునకు సీబీటీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: భవిష్య నిధి ఖాతాదారులకు శుభవార్త. తమ ఆరు కోట్ల మంది ఖాతాదారులకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీ రేటు చెల్లించాలని ఈపీఎఫ్‌వో నిర్ణయించింది. ఈ మేరకు శనివారం సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) నిర్ణయం తీసుకుంది. గత మూడేళ్లలో ఇదే అత్యధికం. 2020-21లో 8.5% వడ్డీ రేటు చెల్లించిన ఈపీఎఫ్‌వో 2021-22 సంవత్సరంలో దానిని 8.10 శాతంగా నిర్ణయించింది. 2022-23 సంవత్సరంలో

మిగతా 2వ పేజీలో...



2

రిటైర్డు ఉద్యోగులకూ ఈఎస్ఐ సేవలు


నిబంధనల సడలింపు

కేంద్ర కార్మిక శాఖ ప్రకటన

సంక్షేమ గ్యారంటీలు

ఇచ్చిన హామీలకు బడ్జెట్లో పెద్దపీట | రూ.53 వేల కోట్ల కేటాయింపు

- సెగ్మెంట్‌కు 3,500 ఇందిరమ్మ ఇళ్లు.. రూ.7,740 కోట్లు
- ఉచిత విద్యుత్తుకు 2418 కోట్లు; ఆర్టీసీకి నెలకు 300 కోట్లు
- పశ్చిమ బెంగాల్ తరహాలో పంటల బీమా పథకం అమలు
- కొత్తగా రెండు పథకాలు.. మండలానికో పబ్లిక్ స్కూల్
- మూసీ ప్రక్షాళనకు వెయ్యి కోట్లు.. 3 జోన్లుగా ప్రణాళికలు
- గురుకుల స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ.1250 కోట్లు
- నాలుగు నెలల ఓటాన్ అకౌంట్ వ్యయం 78,911 కోట్లు
- ఇందులో మూలధన వ్యయం రూ.29,669 కోట్లు
- ప్రస్తుత బడ్జెట్ రూ.2.90 లక్షల కోట్లతో పోలిస్తే తాజా బడ్జెట్‌లో రూ.14,505 కోట్ల తగ్గింపు
- కేంద్ర గ్రాంట్లు రూ.41 వేల కోట్ల నుంచి 21 వేల కోట్లకు
- అప్పుల రూపంలో రూ.59 వేల కోట్లు తీసుకునే అంచనా



ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థిక మంత్రి భట్టి. చిత్రంలో విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య

సంక్షేమమే లక్ష్యం

- ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తెస్తాం
- అందుకోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం
- జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు
- ఉస్మానియా ఆస్పత్రికి కొత్తభవనం నిర్మాణం
- కృత్రిమ మేధతో ప్రజల జీవన స్థితిగతుల మార్పు
- హామీలకు గత తప్పులు.. అప్పులు అడ్డంకి కావు
- అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

10

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రుణ మాఫీ వినహా హామీ ఇచ్చిన గ్యారంటీల అమలుకు నిధుల కేటాయింపు! ఇందిరమ్మ ఇంటి పథకాన్ని నియోజక వర్గానికి 3500 మందికి ఇస్తామని వెల్లడి! పశ్చిమ బెంగాల్ తరహాలో పంటల బీమా అమలుకు నిర్ణయం! మండలానికి ఒక 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఏర్పాటుకు సంకల్పం! గురుకుల పాఠశాలలకు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు! గతానికి భిన్నంగా నిధులు ఖర్చు చేసుకోవడానికి సర్పంచులకు స్వేచ్ఛ! మూడు జోన్లుగా రాష్ట్ర విభజన! రైతు భరోసాలో సంస్కరణలు! వెరసి, కేవలం నాలుగు నెలలకే ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ అయినా సంక్షేమ బాటలో పయనించిన కాంగ్రెస్ సర్కార్ తొలి బడ్జెట్! ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌లో కనిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్కు! గత ప్రభుత్వ తప్పులను, లోపాలను ఎత్తిచూపుతూ బడ్జెట్ పరిమాణంలోనూ గణనీయమైన మార్పు! వెరసి, ఓటాన్ అకౌంట్ రూపంలో కాంగ్రెస్ సర్కార్ తన తొలి బడ్జెట్‌ను శనివారం ప్రవేశపెట్టింది. శాసన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలిలో

మిగతా 11వ పేజీలో...

ఓటాన్ అకౌంట్ బడ్జెట్

₹ 2,75,891 కోట్లు

(రూ. కోట్లలో)

రెవెన్యూ వసూళ్లు	2,05,601
రెవెన్యూ వ్యయం	2,01,177
రెవెన్యూ మిగులు	4,424



కొత్త ఆర్టీసీ బస్సును ప్రారంభించి ప్రయాణిస్తున్న సీఎం రేవంత్, మంత్రులు

సాగు భూమికే భరోసా

- రాళ్లూరప్పలు, లే అవుట్ భూములకివ్వం
- రైతుబంధులో సాగు లేని భూములే ఎక్కువ
- సచివాలయం, అమరుల స్థూపం, అంబేడ్కర్ విగ్రహం నిర్మాణంపైనా విచారణ
- కమీషన్ల టెండర్ల రద్దు.. రుణమాఫీపై బ్యాంకర్లతో చర్చ
- కేసీఆర్ కోరితే మేడిగడ్డ పర్యటన వాయిదా
- మేడిగడ్డపై న్యాయవిచారణకు ఆదేశించాం
- జగ్గారెడ్డి దగ్గర ఎమ్మెల్యేల జాబితా ఉంటే చేరికలపై పార్టీ నిర్ణయిస్తుంది
- అసెంబ్లీలో మీడియాతో రేవంత్ చిట్‌చాట్

19 లక్షల ఎకరాలకు రైతు'బంద్'

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): సాగులో ఉన్న భూమికే రైతు భరోసా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. లే అవుట్లు అయిన, రాళ్ల, రప్పలు, గుట్టలు ఉండి సాగు చేయని భూములకు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. "రైతు భరోసా అంటేనే పెట్టుబడి సాయం. అది వ్యవసాయం చేసే వాళ్లకు ఇచ్చేది. ఎప్పుడో 30 ఏళ్ల కిందటే నేషనల్ హైవేల కింద ఎగిరిపోయిన భూములకు రైతు భరోసా ఇవ్వాలా!?" అని ప్రశ్నించారు. రైతు బంధు పథకంలో వ్యవసాయం చేయని భూమికి ఇచ్చేదే ఎక్కువగా

మిగతా 12వ పేజీలో...



మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న హరీశ్

కొండంత చెప్పి.. గోరంత!

- అంకెలు మార్చి ఆంక్షలు పెట్టేలా బడ్జెట్
- రైతుబంధు, రుణమాఫీ, బోనస్ బోగస్సే..
- హామీల అమలుపై చేతులెత్తేశారు: హరీశ్
- మహాలక్ష్మికే 50వేల కోట్లు కావాలి: కేటీఆర్
- పేర్ల మార్పు తప్ప కేటాయింపుల్లేవ్: కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశ పరిచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు తగ్గట్లుగా నిధుల కేటాయింపులు లేవని విమర్శించారు. శనివారం పార్టీ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, మధుతో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన

మిగతా 14వ పేజీలో...

టీడీపీతో పొత్తుపై త్వరలో వెల్లడి

- ఎన్డీయేలోకి కొత్త మిత్రులు.. అకాలీదళ్, లోక్‌దళ్‌తోనూ చర్చలు
- మిత్రపక్షాలను గౌరవించాం.. కేంద్రంలో ప్రతిపక్షానికి మళ్లీ అదే స్థానం
- ప్రధాని మోదీ ఓబీసీ కాదనడం కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి తగదు
- ఎన్నికల్లోపే సీఏఏ అమలు.. మైనారిటీల పౌరసత్వానికి దోకా ఉండదు
- ప్రతిపక్షాలే ప్రజలను రెచ్చగొట్టాయి: కేంద్ర హోం మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీతో పొత్తు విషయంపై ఇప్పుడే వెల్లడించలేమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. పొత్తులపై అన్ని విషయాలూ ఇప్పుడే చెప్పలేమని, కొద్ది రోజుల తర్వాత వెల్లడవుతాయని చెప్పారు. శనివారం ఢిల్లీలో జరిగిన ఎకనమిక్ టైమ్స్ నౌ- గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏపీలో మొదట టీడీపీ బీజేపీతో ఉందని, తర్వాత జగన్ గెలిచారని, ఇప్పుడు మళ్లీ టీడీపీ అధినేత చంద్రబాబుతో చర్చలు జరిపారని, ఆ రాష్ట్రంలో కూడా ఎన్డీయేను విస్తరిస్తున్నారా అని టైమ్స్ నౌ ప్రతినిధి

మిగతా 2వ పేజీలో...

ఆకాంక్షలను నెరవేర్చాం

- తరాలు నిరీక్షించిన పనులను చేశాం
- ఈ సామర్థ్యం, ధైర్యం అందరికీ రాదు
- 17వ లోక్‌సభ చివరి భేటీలో మోదీ
- ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు, రామ మందిరం ప్రస్తావన

ఆఖరిన అయోధ్యపై తీర్మానం



మోదీకి ఎదురేదీ!?

కొత్త పలుకు

ప్రస్తుత రాజకీయాలలో క్రియాశీలంగా ఉన్న నాయకులందరూ ఏడు పదులు దాటిన వారే. మోదీ వయస్సు కూడా ఏడు పదులు దాటినప్పటికీ వృద్ధులందరిలోకీ యువకుడిగా ఆయనే చలామణి అవుతున్నారు. తాము ప్రధాని మోదీతో తలపడి సాధించేది ఏమిటి? అధికారం దక్కించుకోలేకపోతే తమ రాజకీయ జీవితం ముగిసినట్టే కదా? అని ఆయా నేతలు ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్రలో శరద్ పవార్ పరిస్థితి ఏమిటో చూస్తున్నాం. ఆయన మోదీతో చేతులు కలపడానికి నిరాకరించడం వల్ల సొంత పార్టీని కూడా కోల్పోవలసి వచ్చింది. బెంగాల్, బిహార్ సీఎంలు మమత, నితీశ్ కూడా ఏడు పదులకు కాస్త అటూ ఇటూ ఉన్నారు. దీంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మోదీ ప్రభుత్వంతో రాజీ పడుతున్నారు.

4

తెలంగాణలో కేసీఆర్ తొమ్మిదున్నరేళ్లు మకుటం లేని మహారాజులా వెలుగొందారు. నియంత తరహా పాలన సాగించారు. రెండు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ అధికారం కోల్పోయారు. దీంతో బీఆర్ఎస్ మనుగడే ప్రశ్నార్థకం అయింది. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో 'సారు-కారు-పదహారు' అన్న నినాదంతో ఎన్నికలకు వెళ్లి 9 స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రెండు మూడు సీట్లైనా గెలుచుకోగలదా అన్న సందేహం కలుగుతోంది. తమ పార్టీ భవిష్యత్తుపై బీఆర్ఎస్ నాయకులకు బెంగపట్టుకుంది. ఎంతలో ఎంత తేడా?

కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక సీఎంలు విజయన్, స్టాలిన్, నవీన్ పట్నాయక్, సిద్ధరామయ్య 70 ఏళ్లు దాటిన వాళ్లే. చంద్రబాబు, కేసీఆర్ కూడా ఏడు పదులకు చేరినవారే.

వయోభారం కారణంగా.. జాతీయ రాజకీయాలలో మోదీతో తలపడే నాయకుడు ఒక్కరు కూడా కనబడటం లేదు. రాహుల్‌కు వయసు రీత్యా ఎడ్వాంటేజ్ ఉన్నప్పటికీ.. మోదీని ఎదుర్కొనే విషయమై దీటుగా ఎదగలేకపోతున్నారు. బీజేపీలో కూడా మోదీకి ప్రత్యామ్నాయ నాయకుడిగా ఎవరూ ఎదగలేదు.

టీడీపీ శ్రేణులు, ముఖ్యంగా రాయలసీమకు చెందిన వారు బీజేపీతో పొత్తును వ్యతిరేకిస్తున్నారు.

ఏపీలో అధికారంలోకి రావడం చంద్రబాబుకు ముఖ్యం. ఇప్పుడు అధికారంలోకి రాకపోతే చంద్రబాబు రాజకీయ జీవితం ముగిసినట్టే. ఏపీలో పరిస్థితులు టీడీపీకి అనుకూలంగా మారాయని ధ్రువీకరించుకున్న మీదటే మోదీ ఆ పార్టీని ఎన్డీయేలో చేర్చుకోవడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అవసరం టీడీపీకి గానీ, ఆ పార్టీ అవసరం బీజేపీకి గానీ లేదు. బీజేపీ లేకపోయినా టీడీపీ అధికారంలోకి వచ్చే చాన్స్ ఉంది. పొత్తు అనివార్యం ఎందుకవుతోందంటే.. ఎన్నికలు సజావుగా జరగాలంటే కేంద్రం, ముఖ్యంగా ఈసీ సహకారం అవసరం.

పీఎఫ్ వడ్డీలో స్వల్ప పెరుగుదల

(మొదటి పేజీ తరువాయి)

స్వల్పంగా పెంచి 8.15% వడ్డీని చెల్లించింది. కాగా, సీబీటీ తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ఆర్థిక శాఖకు పంపనున్నారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన తరువాత వడ్డీ రేటును అధికారికంగా ఈపీఎఫ్ నోటిఫై చేస్తుంది. ఆ తరువాత వడ్డీ మొత్తాన్ని తమ చందాదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. గడిచిన పదేళ్ల కాలంలో పీఎఫ్ వడ్డీ రేట్లను పరిశీలిస్తే... 2013-14లో 8.75 శాతం వడ్డీ చెల్లించగా 2015-16లో అత్యధికంగా 8.80 శాతం వడ్డీ చెల్లించింది. ఆ తరువాత క్రమేపీ తగ్గుతూ వచ్చిన వడ్డీరేటు 2021-22 ఆర్థిక సంవత్సరంలో అత్యల్ప స్థాయికి చేరుకుంది.

రిటైర్డు ఉద్యోగులకూ ఈఎస్‌ఐ సేవలు

పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా ఈఎస్‌ఐ ద్వారా వైద్య సేవలు అందనున్నాయి. ఈఎస్‌ఐ ద్వారా అంతకుముందు వైద్య బీమా చేయించుకున్నవారికే ఇది వర్తిస్తుంది. ఇందు కోసం నిబంధనలను సడలిస్తూ శనివారం ఈఎస్‌ఐ కార్పొరేషన్ నిర్ణయం తీసుకొంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈఎస్‌ఐ కార్పొరేషన్ 193వ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర కార్మిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వేతనం పెరిగిన కారణంగా ఈఎస్‌ఐ పరిధి నుంచి బయటపడ్డ ఉద్యోగులకు ఈ సౌకర్యం వర్తిస్తుంది. పదవీ విరమణ/స్వచ్ఛంద పదవీ విరమణ నాటికి వారు ఈఎస్‌ఐ పరిధిలో లేనప్పటికీ అంతకు కనీసం అయిదేళ్ల ముందు వైద్య బీమా పరిహారం చెల్లించి ఉంటే రిటైరైన తరువాత కూడా ఆ ప్రయోజనం పొందడానికి అర్హులవుతారు. 2012 ఏప్రిల్ 1 తరువాత వరుసగా అయిదేళ్ల పాటు ఈఎస్‌ఐ ప్రీమియం చెల్లించి, 2017 ఏప్రిల్ 1 తరువాత పదవీ విరమణ చేసిన రూ.30వేల నెల జీతం ఉన్న ఉద్యోగులకు దీన్ని అమలు చేస్తారు.

ఉత్తరాఖండ్‌లో అల్లర్లు.. 5 వేల మందిపై కేసులు

హల్ద్వానీ, ఫిబ్రవరి 10: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో అల్లర్లపై పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. రెండు రోజుల క్రితం హల్ద్వానీలోని బందల్‌పురాలో చోటు చేసుకున్న అల్లర్లతో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించిన సంగతి తెలిసిందే. హల్ద్వానీ పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూను ఎత్తివేస్తున్నట్లు పోలీసు అధికారులు ప్రకటించారు. ఈ అల్లర్లకు కారకులైన 19 మందిని గుర్తించి... వారిపైనా, అలాగే, మరో ఐదు వేలమంది గుర్తు తెలియని వ్యక్తులపైనా కేసులు నమోదు చేసినట్లు ఎస్ఎస్‌పీ ప్రహ్లాద్ నారాయణ్ మీనా తెలిపారు. వీరిలో పలువురిని అదుపులోకి తీసుకున్నామని మిగిలిన వారిని గుర్తించేందుకు గాలింపు చేపట్టినట్లు మీనా పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, సీసీటీవీ ఫుటేజ్‌ని పరిశీలించి అల్లర్లకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దాదాపు 1200 మంది భద్రతా సిబ్బందిని ఈ ప్రాంతాల్లో మోహరించినట్లు ఆయన వివరించారు. శనివారం మరో ఇద్దరు చనిపోయారని వారి మృతికి కారణాలు పోస్టుమార్టం పూర్తయితే కాని చెప్పలేమని ఎస్ఎస్‌పీ తెలిపారు. గత శుక్రవారం చేపట్టిన ఆక్రమణల తొలగింపు చర్యలతో హల్ద్వానీలో అల్లర్లు చేలరేగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనల్లో ఆ రోజు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. సంఘటన జరిగిన ప్రాంతాల్లో పర్యటించిన సీఎం పుష్కర్ సింగ్ మాట్లాడుతూ ఉత్తరాఖండ్‌లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టేందుకు కొన్ని శక్తులు యత్నిస్తున్నాయని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారెవరైనా ఉపేక్షించబోమని అన్నారు.

లోకం తీరు





అబుదాబీలో హిందూ మందిర ప్రతిష్ఠకు ప్రధాని మోదీ

» 13, 14 తేదీల్లో పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని అబుదాబీలో నిర్మించిన ప్రప్రథమ హిందూ మందిర ప్రతిష్ఠకు ప్రధాని మోదీ హాజరు కానున్నారు. బోచసన్వాసి అక్షర పురుషోత్తం స్వామినారాయణ (బీఏపీఎస్) సంస్థ ఈ మందిరాన్ని నిర్మించింది. ఈ ఆలయ ప్రతిష్ఠతో పాటు, ఇతర అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఈ నెల 13, 14 తేదీల్లో ఆయన యూఏఈలో పర్యటించనున్నారని శనివారం విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది. పర్యటనల్లో భాగంగా ఆయన అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జయేద్ అల్ నహ్యాన్, ఉపాధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తౌం, ప్రధాని, రక్షణ మంత్రులతో చర్చలు జరపనున్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందింపజేయడం, పలు ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై అభిప్రాయాలు పంచుకోనున్నారు. దుబాయిలో జరిగే వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్, జయేద్ స్పోర్ట్స్ సిటీలో జరిగే భారతీయుల సదస్సులోనూ ప్రసంగించనున్నారు.

బీజేపీ ఏడాది ఆదాయం రూ. 2,360 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: పార్టీ విరాళాలు పొందడంలో అధికార బీజేపీ అగ్రస్థానంలో ఉంది. 2022-23లో విరాళాల ద్వారా రూ.2,120 కోట్లు రాగా, అందులో ఎన్నికల బాండ్ల రూపంలోనే రూ.1,300 కోట్లు సమకూరింది. మొత్తం విరాళాల్లో ఎన్నికల బాండ్ల ఆదాయం 61 కావడం గమనార్హం. విరాళాలతో పాటు ఇతరత్రా రూపాల్లో రూ.2,360.80 కోట్ల ఆదాయం పొందింది. 2021-22లో మొత్తం 1,775 కోట్ల ఆదాయం రాగా, తదుపరి సంవత్సరంలో గణనీయంగా పెరిగింది. డిపాజిట్లపై వడ్డీయే రూ.237 కోట్లుగా ఉంది. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన ఆడిట్ నివేదికలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఎన్నికల బాండ్ల రూపంలో కాంగ్రెస్ కన్నా బీజేపీ ఏడు రెట్లు అధికంగా ఆదాయం పొందింది. ఎన్నికల బాండ్ల ద్వారా కాంగ్రెస్‌కు వచ్చిన ఆదాయం తగ్గుతోంది. 2021-22లో రూ.236 కోట్లు రాగా, 2022-23లో అది రూ.171 కోట్లకు పడిపోయింది.

ఆపరేషన్ థియేటర్‌లో ప్రీ వెడ్డింగ్ షూట్

» కర్ణాటకలోని చిత్రదుర్గలో డాక్టర్ సస్పెన్షన్

బెంగళూరు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా భరమసాగర ప్రభుత్వ ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్‌లో ప్రీ వెడ్డింగ్ షూట్ జరుపుకొన్న డాక్టర్‌ను సస్పెండ్ చేస్తూ ఆ జిల్లా అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ ఆరోగ్య అభియాన పథకం కింద డాక్టర్ అభిషేక్ పనిచేస్తున్నారు. ఈయనకు ఓ డాక్టర్‌తో వివాహం కుదిరింది. ప్రీ వెడ్డింగ్ షూట్‌ను భిన్నంగా జరుపుకోవాలని భావించి ఫొటో, వీడియోగ్రాఫర్లతో ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్‌లో షూట్ చేయించారు. బెడ్‌పై ఉన్న ఓ వ్యక్తికి.. వధూవరులు ఇద్దరూ ఆపరేషన్ చేసినట్లుగా చిత్రీకరించారు. సదరు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వ్యవహారంపై జిల్లా వైద్యాధికారి విచారణ జరిపి, జిల్లా అధికారికి నివేదిక సమర్పించారు. దీంతో డాక్టర్ అభిషేక్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా అధికారి వెంకటేశ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

హరియాణాలో ఏడు జిల్లాల్లో 3 రోజులు మొబైల్ ఇంటర్నెట్ సేవల రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: పంటలకు మద్దతు ధరలు కల్పించాలని డిమాండు చేస్తూ హరియాణాలోని రైతులు ఈ నెల 13న చలో ఢిల్లీ ఆందోళన చేయనున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు మొబైల్ ఇంటర్నెట్ సేవలను రద్దు చేసింది. ఏడు జిల్లాల్లో ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి మంగళవారం రాత్రి 11.59 నిమిషాల వరకు మొబైల్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉండవని ప్రభుత్వం ప్రకటించింది. బల్క్ ఎస్ఎంఎస్ సేవలు కూడా రద్దయ్యాయి. వాయిస్ కాల్స్ అందుబాటులో ఉంటాయి. మరోవైపు రైతు నాయకుల ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేసి, బెదిరిస్తున్నారని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ఆరోపించింది.

చిరకాల ఆకాంక్షల్ని నెరవేర్చాం

కీలక సంస్కరణలతో దృఢమైన భారత్‌కు పునాది.. 17వ లోక్‌సభ చివరి భేటీలో మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ప్రజల సుదీర్ఘ ఆకాంక్షలను, ఎన్నో తరాల కలలను తాము నెరవేర్చామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం 17వ లోక్‌సభ చివరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదేళ్లలో సాధించిన విజయాలను ప్రస్తావించారు. ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాఖ్ రద్దు చేయడం నుంచి ప్రతిష్ఠాత్మక జీ-20 సమావేశాలు నిర్వహించడం వరకూ ఆయన పలు పరిణామాలను వివరించారు. దేశం వేగంగా భారీ మార్పుల దిశగా కదిలిందని, ప్రజలు శతాబ్దాలుగా ఎదురుచూసిన పనులను పూర్తి చేశామని చెప్పారు. ఈ అయిదేళ్లు సంస్కరణలు, పనితీరు ప్రదర్శించడం, దేశం రూపురేఖలు మార్చడంపై దృష్టి సాధించామన్నారు. కీలకమైన సంస్కరణలు పటిష్ఠ భారతదేశానికి పునాది వేశాయన్నారు. సభలో రామ మందిరంపై తీర్మానం.. భవిష్యత్తు తరాలకు దేశ విలువలపై గర్వపడేలా రాజ్యాంగపరమైన స్థైర్యం ఇస్తుందన్నారు. రామ మందిరం అంశంపై బీజేపీ లక్ష్యంగా ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. 'ఈ పనులు చేసే సామర్థ్యం అందరికీ ఉండదు. కొంతమంది ధైర్యంగా నిలబడి ఎదుర్కొంటారు. మిగతావాళ్లు కదన రంగాన్ని వీడి పారిపోతార'ని వ్యాఖ్యానించారు. ఎన్నో తరాలుగా దేశంలో ఒకే రాజ్యాంగం ఉండాలని ప్రజలు భావించారని, దాన్ని కశ్మీర్‌లో ఆర్టికల్ 370ను రద్దు చేయడం ద్వారా సాధించామన్నారు. దీని తర్వాత రాజ్యాంగ నిర్మాతలు తమను ఆశీర్వదించి ఉంటారన్నారు. డాటా పరిరక్షణ బిల్లు, ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు కఠిన చట్టాలు చేయడం, కాలం చెల్లిన చట్టాలను తొలగించడం, మహిళా రిజర్వేషన్ బిల్లు మొదలైనవన్నీ ప్రభుత్వ విజయాలని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం, పార్లమెంట్ లైబ్రరీలోకి ప్రజలను అనుమతించడం గురించి ప్రస్తావించారు. ట్రాన్స్‌జెండర్లతో సహా అణగారిన వర్గాలకు ప్రభుత్వం న్యాయం చేసిందని, 17 వేల మందికి గుర్తింపు కార్డులు ఇచ్చామన్నారు. ట్రాన్స్‌జెండర్‌కు పద్మ అవార్డు బహూకరించామన్నారు. కొవిడ్ మహమ్మారి దేశం ఎదుర్కొన్న అతి తీవ్ర సంక్షోభమని, అయినప్పటికీ పార్లమెంట్ సమావేశాలు నిర్వహించామన్నారు. 17వ లోక్‌సభ 97 శాతం ఉత్పాదకత సాధించిందని, 18వ లోక్‌సభలో నూటికి నూరు శాతం ఉత్పాదకత సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు, చీకాకులు వచ్చినా ముఖంపై చిరునవ్వు చెరగకుండా సమావేశాలను నిర్వహించినందుకు స్పీకర్ ఓం బిర్లాను ప్రశంసించారు.


శనివారం లోక్‌సభలో మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర ఎంపీలు

రామాలయంపై చర్చ

పార్లమెంటు సమావేశాల్లో చివరి రోజైన శనివారం ఉభయ సభల్లోనూ చర్చ ఎక్కువగా రామమందిరంపైనే సాగింది. లోక్‌సభలో 'అయోధ్య రామమందిరం ప్రాణప్రతిష్ఠ'పై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నాలుగు గంటల సుదీర్ఘ చర్చ అనంతరం సభ ఆమోదించింది. కాగా, బడ్జెట్ సమావేశాలు ముగియడంతో శనివారం రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ 263వ సెషన్‌ను ముగిస్తున్నట్టు చైర్మన్ ధన్‌ఖడ్ ప్రకటించారు. ఇది స్వల్పకాలం భేటీయే అయినప్పటికీ చాలా ముఖ్యమైనదని చెప్పారు. తొమ్మిది రోజుల పాటు మొత్తం 116 అంశాలపై చర్చలు జరిగినట్టు వివరించారు. 137% ఉత్పాదక సాధించినట్టు వెల్లడించారు.

17వ లోక్‌సభకు వీడ్కోలు

కాలపరిమితి ముగియనున్న నేపథ్యంలో సభ్యుల భావోద్వేగాల నడుమ 17వ లోక్‌సభ వీడ్కోలు సమావేశం శనివారం జరిగింది. లోక్‌సభ గడువు జూన్ 16వరకు ఉన్నప్పటికీ ఎన్నికలు సమీపిస్తుండడం, ఇదే రోజున బడ్జెట్ సమావేశాలు ముగియడంతో దీనినే చిట్టచివరి భేటీగా పరిగణించారు. స్పీకర్ ఓం బిర్లా తుది పలుకులు పలుకుతూ గత అయిదేళ్ల కాలంలో 222 బిల్లులు ఆమోదించినట్టు చెప్పారు. అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. అంతకుముందు కాంగ్రెస్ సభ్యుడు అధీర్ రంజన్ చౌధరి మాట్లాడుతూ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసేవారిని అణగదొక్కే విధంగా వ్యవహరించకుండా ఉంటే బాగుండేదన్నారు. కొత్త పార్లమెంటు భవనంలోకి మారడం చెప్పుకోదగ్గ పరిణామమని, అయితే తనలాంటి పాతకాలం వారు సర్దుకోలేకపోయారని అన్నారు. పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చి సంస్థ జరిపిన అధ్యయనం ప్రకారం..పూర్తి కాలంపాటు అధికారంలో కొనసాగినప్పటికీ 17వ లోక్‌సభ కాలంలోనే అతి తక్కువ సిట్టింగ్‌లు జరిగాయి. అయిదేళ్ల కాలంలో మొత్తం 272 భేటీలే జరిగాయి. అదే 16వ లోక్‌సభ కాలంలో 331 సిట్టింగ్‌లు జరిగాయి. 1952-57 నాటి ప్రథమ లోక్‌సభ రికార్డును ఇంతవరకు ఎప్పుడూ అధిగమించలేదు.

పాక్ ఎన్నికల్లో మాదే విజయం


» షరీఫ్ మూర్ఖుడు.. ఏఐ జనరేటెడ్ వీడియోలో ఇమ్రాన్ సందేశం



ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10: పాకిస్థాన్ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించిందని ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సారథ్యంలోని పాకిస్థాన్ తెహ్రీక్-ఈ-ఇన్సాఫ్ (పీటీఐ) ప్రకటించింది. వివిధ కేసులలో జైలు జీవితం గడుపుతున్న ఇమ్రాన్ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) జనరేటెడ్ ఆడియో-వీడియో ప్రసంగాన్ని శనివారం ఎక్స్ (ట్విటర్)లో పీటీఐ పోస్టు చేసింది. దేశ ప్రజలనుద్దేశించి ఇమ్రాన్ ప్రసంగించినట్టుగా ఆ వీడియోలో ఉంది. 'పీటీఐ కన్నా మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పార్టీ (పీఎంఎల్) 30 సీట్లు వెనుకబడి ఉంది. అయినా విక్టరీ ప్రసంగం చేసిన మూర్ఖుడు షరీఫ్. ప్రజలెవరూ దీన్ని అంగీకరించడం లేదు' అని వీడియోలో ఇమ్రాన్ పేర్కొన్నారు. పాక్ జాతీయ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 250 స్థానాల్లో ఫలితాలు వెలువడ్డాయి. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీగా ఇమ్రాన్ పార్టీ ముందంజలో ఉంది. ఆయన పార్టీ బలపరిచిన అభ్యర్థులు స్వతంత్రులతో సహా మొత్తం 99 సీట్లు గెలిచారు. మరో 15 స్థానాల్లో ఫలితాలు వెలువడాల్సి ఉంది. ఏ పార్టీకీ సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో.. ఐక్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని పార్టీలు చేతులు కలపాలని నవాజ్ షరీఫ్ శుక్రవారం పిలుపునిచ్చారు. మరోవైపు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇమ్రాన్ పార్టీ కూడా ప్రయత్నిస్తోంది. ప్రజలు ఆందోళన చెందవద్దని, 2024 ఎన్నికల్లో పూర్తి స్థాయిలో విజయం సాధించామని, విజయోత్సవాలు చేసుకుందామని వీడియో సందేశంలో ఇమ్రాన్ పేర్కొన్నారు.

రాజ్యసభలో రగడ

కాంగ్రెస్ చీఫ్ ఖర్గేపై నిప్పులు చెరిగిన చైర్మన్ ధన్‌ఖడ్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: రాజ్యసభలో శనివారం తీవ్ర రగడ చోటు చేసుకుంది. అరుపులు, కేకలతో అధికార, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. తాజాగా భారతరత్న ప్రకటించిన మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్‌ను అవమానిస్తున్నారంటూ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ కాంగ్రెస్ పక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేపై విరుచుకుపడ్డారు. "మీ వ్యాఖ్యలను ఎట్టిపరిస్థితిలోనూ ఉపేక్షించను. మనమంతా సిగ్గుపడేలా వ్యాఖ్యానించారు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేసమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ జైరాం రమేశ్‌పైనా చైర్మన్ విరుచుకుపడ్డారు. "మీకు సభలో ఉండే అర్హత లేదు. శ్మశానంలో విందు చేసుకునే వ్యక్తివి" అని పదేపదే వ్యాఖ్యానించారు. మరోవైపు, చైర్మన్ సహా దేశ ప్రజలకు ఖర్గే క్షమాపణలు చెప్పితీరాలంటూ కేంద్ర మంత్రి, సభా నాయకుడు పీయూష్ గోయల్ పట్టుబట్టారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.

ఏం జరిగిందంటే?

మాజీ ప్రధాని చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో ఆయన మనవడు, ఆర్ఎల్‌డీ నేత జయంత్ సింగ్ చౌధరి సభలో మాట్లాడేందుకు చైర్మన్ అనుమతించారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ఖర్గే.. జయంత్‌కు ఏ రూల్ ప్రకారం మాట్లాడేందుకు అనుమతిచ్చారని చైర్మన్‌ను నిలదీశారు. "భారతరత్న పురస్కారం పొందిన నేతలపై చర్చ జరగడం లేదు. కానీ, జయంత్‌కు మీరు(చైర్మన్) షేక్ ఇచ్చారు. ఏ రూల్ ప్రకారం జయంత్‌ను అనుమతించారు? మాకు కూడా అనుమతి ఇవ్వండి. ఒకవైపు మీరు రూల్స్ గురించి మాట్లాడతారు. మీకు విచక్షణ ఉంది. దానిని మీకు కావాల్సినప్పుడు కాకుండా.. తెలివిగా ఉపయోగించండి" అని ఖర్గే వ్యాఖ్యానించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు సైతం మద్దతు తెలుపుతూ చైర్మన్ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో చైర్మన్ ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. "ఇలాంటి భాషను వాడకండి. చరణ్‌సింగ్‌ను మీరు అవమానిస్తున్నారు. ఆయన రైతుల కోసం జీవితాన్ని ధార పోశారు. అలాంటి నేతను అవమానించడం ద్వారా మనమంతా సిగ్గుతో తలదించుకునేలా చేస్తున్నారు" అని తీవ్రంగా స్పందించారు. అనంతరం, ఖర్గే మాట్లాడుతూ.. ఇది గర్వించదగిన విషయమని, భారతరత్న పొందిన పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు తాము సెల్యూట్ చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈ గందరగోళం మధ్యే కేంద్ర మంత్రి పరషోత్తం రూపాల మాట్లాడుతూ.. చరణ్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. సభానాయకుడు, కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ మాట్లాడుతూ.. "చైర్మన్ సహా ఈ దేశానికి ఖర్గే క్షమాపణలు చెప్పితీరాలి" అని పట్టుబట్టారు. కాగా, జయంత్ సింగ్ మాట్లాడుతూ.. ఈ దేశానికి ప్రధానిగా చేసిన చరణ్‌సింగ్‌ను కాంగ్రెస్ అవమాన పరచడం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. గత పదేళ్లుగా తాను విపక్షంలో ఉన్నానని, ప్రస్తుత ప్రభుత్వం చరణ్ సింగ్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తోందని కొనియాడారు. "ప్రధాని మోదీ చేస్తున్న గ్రామాల్లో మరుగుదొడ్లు, మహిళా సాధికారత, గ్రామాభ్యుదయానికి పెద్దపీట వంటివి చరణ్‌సింగ్‌ను తలపిస్తున్నాయి" అని పేర్కొన్నారు. ఇదిలావుంటే, చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటన వెలువడిన తర్వాత బీజేపీతో కలిసి పయనిస్తామని ఇండియా కూటమి పార్టీగా ఉన్న ఆర్ఎల్‌డీ ప్రకటించింది.

అది వారి సైద్ధాంతిక క్షీణత: జయంత్

మాజీ ప్రధాని చరణ్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వడం వెనుక ఆర్ఎల్‌డీ, బీజేపీల మధ్య 'డీల్' కుదిరిందన్న విమర్శలపై జయంత్ సింగ్ చౌధరి స్పందించారు. సభ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "చరణ్‌సింగ్ వంటి మహోన్నత వారసత్వం ముందు 2024 ఎన్నికలు అత్యల్పం. చరణ్‌సింగ్ మరణించిన 37 ఏళ్ల తర్వాత ఆయనకు పవిత్రమైన భారతరత్నను ప్రకటించారు. దీనిలోనూ తప్పులు వెతుకుతున్నారంటే, దీనివెనుక ఏదో లావాదేవీ జరిగిందని భావిస్తున్నారంటే.. అది వారి సైద్ధాంతిక క్షీణతే తప్ప మరొకటి కాదు" అని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.


టీడీపీతో పొత్తుపై త్వరలో వెల్లడి

(మొదటి పేజీ తరువాయి)

అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. త్వరలో కొత్త మిత్రులు ఎన్డీయేలో చేరుతారని చెప్పారు. పంజాబ్‌లో అకాలీదళ్‌తో, ఉత్తర ప్రదేశ్‌లో లోక్‌దళ్‌తో చర్చలు జరుగుతున్నాయన్నారు. జనసంఘ్ కాలం నుంచి బీజేపీ సిద్ధాంతం ఏమీ మారలేదని, మిత్రపక్షాలు కొన్ని వస్తూ, పోతూ ఉంటాయన్నారు. బీజేపీ మాత్రం స్థిరంగా ఒకే సైద్ధాంతిక దృక్పథంతో ఉంటుందన్నారు. కుటుంబపరంగా ఫ్యామిలీ ప్లానింగ్ అవసరమని, కానీ రాజకీయంగా ఎంత పెద్ద కూటమి ఉంటే అంత మంచిదని భావిస్తున్నామని చెప్పారు. కొన్ని మిత్రపక్షాలు బీజేపీ నుంచి విడిపోవడానికి స్థానిక రాజకీయ సమీకరణలు, అప్పటి పరిస్థితులు కారణం కావచ్చన్నారు. బీజేపీ ఎప్పుడూ ఏ మిత్రపక్షాన్నీ వెళ్లిపొమ్మని చెప్పలేదని, వాటంతట అవే వెళ్లిపోయాయని చెప్పారు. బీజేపీ మిత్రపక్షాలను గౌరవించిందని, కొన్నిరాష్ట్రాల్లో బీజేపీకి మెజారిటీ ఉన్నా, మిత్రపక్షాల నేతకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని, మిత్రపక్షాల నేతలకు కీలకమైన మంత్రిపదవులు ఇచ్చామని ఆయన గుర్తు చేశారు.

అభివృద్ధి చెందిన అగ్రదేశంగా మారుస్తాం

"పార్లమెంట్‌లో అస్వస్థతతో ఉన్న ప్రతిపక్షాన్ని చూస్తుంటే వారు ప్రతిపక్షంలోనే ఉంటారని తేలిపోయింది. ఎన్నికల ఎజెండా ఏమిటన్నది ముఖ్యం. మోదీ మూడో టర్మ్‌లో భారతదేశం అభివృద్ధి చెందిన అగ్రదేశంగా మార్చడమే ప్రధానాంశం. దేశం సంపూర్ణంగా వికసిత భారతంగా, ఆత్మనిర్భర భారతంగా మారుతుంది. బీజేపీ విధానాలు ఈ మట్టి నుంచి వచ్చాయి. ఈ నేలపై ఉన్న సామాజిక పరిస్థితులు, సంస్కృతి, ప్రజల మనోభావాలకు అనుగుణంగా రూపొందాయి" అని అమిత్ షా అన్నారు.



ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాం

"భారతదేశ లౌకిక స్వభావాన్ని రామమందిరంపై సుప్రీం కోర్టు తీర్పు ప్రతిఫలించింది. ఏ దేశంలోనూ మెజారిటీ వర్గం తమ విశ్వాసాన్ని కాపాడుకోవడం కోసం ఇన్ని శతాబ్దాలు వేచి ఉండలేదు. అయోధ్యలో రామమందిరం కోసం ప్రజా ఉద్యమాలు 1528 నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పోరాటానికి ఈ ఏడాది జనవరి 22న ముగింపు పడింది. ఇది మహోన్నత భారత ప్రయాణానికి ప్రారంభం. న్యాయ వ్యవస్థ, రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగానే రామ మందిరం నిర్మాణం జరిగింది. బాలరాముడు ప్రాణ ప్రతిష్ఠ సమయంలో ఎలాంటి రాజకీయ నినాదాలు చేయలేదు. అద్వానీ రథయాత్రతో రామమందిరంపై ప్రజల మనోభావాలు మేల్కొన్నాయి. వారి ఆకాంక్షలను మోదీ పూర్తి చేశారు" అని అన్నారు.

రాహుల్‌కు అబద్ధాలు చెప్పడం అలవాటే

"ప్రధానమంత్రి ఓబీసీ కాదని కాంగ్రెస్ నేతలు విమర్శించడం దురదృష్టకరం. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అబద్ధాలు చెప్పడం, తర్వాత వెనక్కి తగ్గడం మామూలే. మోదీ కులాన్ని 1994లో గుజరాత్‌లో వెనుకబడిన వర్గంగా గుర్తించింది ఒకప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే. 2000లో కేంద్రం ప్రధానమంత్రి కులాన్ని ఓబీసీల్లో చేర్చింది. అప్పుడు కూడా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. తన కులాన్ని వెనుకబడిన వర్గంగా గుర్తించిన సమయానికి మోదీ ఎన్నికలలో పోటీ చేయనే లేదు. అప్పుడు ఆయన సర్పంచ్ కూడా కాదు" అని అమిత్ షా అన్నారు.

ఎన్నికల్లోపే సీఏఏ అమలు

లోక్‌సభ ఎన్నికలకు ముందే పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలుకు నిబంధనలు జారీ చేస్తామని అమిత్ షా వెల్లడించారు. ముస్లిమేతర వలసదారులకు భారత పౌరసత్వం అందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామన్నారు. సీఏఏ అనేది ఈ దేశానికి సంబంధించిన చట్టమని, దాని నోటిఫికేషన్ తప్పకుండా జారీ అవుతుందని, ఎన్నికలకు ముందే అమలవుతుందని చెప్పారు. పొరుగుదేశాల్లో హింసకు గురైన మైనారిటీలకు భారత పౌరసత్వం ఇవ్వాలనేది కాంగ్రెస్ నాయకత్వం ఇచ్చిన హామీ కూడానని అమిత్‌షా చెప్పారు. 'దేశ విభజన తర్వాత మతపరమైన హింసకు గురైన హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు భారతదేశానికి రావాలనుకున్నారు. వారందరికీ పౌరసత్వం ఇస్తామని వారు(కాంగ్రెస్ నేతలు) హామీ ఇచ్చారు. కానీ, ఆ (కాంగ్రెస్)నేతలు తామిచ్చిన మాటపై వెనక్కి తగ్గారు. సీఏఏపై ముస్లిం సోదరులను రెచ్చగొడుతున్నారు. సీఏఏ ఏ ఒక్కరి పౌరసత్వాన్నీ లాక్కోదు. ఆ చట్టంలో అలాంటి నిబంధన లేదు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసకు గురైన తర్వాత అక్కడి నుంచి వలస వచ్చినవారికి పౌరసత్వం ఇచ్చేందుకు సీఏఏను తీసుకొచ్చాం. ఈ చట్టాన్ని ఏ ఒక్కరూ వ్యతిరేకించకూడదు' అని అన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ నుంచి 2014 డిసెంబరు 31 నాటికి భారత్‌లోకి వలస వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు మోదీ ప్రభుత్వం భారత పౌరసత్వం అందించాలనుకుంటోంది.

పంజాబ్‌లో ఆప్ ఒంటరిగానే బరిలోకి..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పశ్చిమబెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామని కూటమిలోని భాగస్వామ్య పార్టీ తృణమూల్ కాంగ్రెస్ ప్రకటించగా, తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) కూడా అదే బాట పట్టింది. లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించింది. పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలు, చండీగఢ్‌లోని ఒక లోక్‌సభ స్థానానికి త్వరలో అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. శనివారం పంజాబ్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆ 14 లోక్‌సభ స్థానాలకు 10-15 రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. ఇప్పటికే అసోంలో మూడు సీట్లు, గుజరాత్‌లో ఒక సీటుకు అభ్యర్థులను ఆప్ ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నప్పటికీ సీట్ల పంపకాల చర్చలను కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆప్ ఆరోపించింది.



ప్రాపర్టీ షోలో పాల్గొన్న రెరా సభ్యుడు శ్రీనివాసరావు తదితరులు

బిల్డర్లు ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలి

» టీఎస్‌రెరా సభ్యుడు శ్రీనివాసరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను ప్రారంభించిన సంస్థలు సకాలంలో వాటిని పూర్తి చేయాలని తెలంగాణ స్టేట్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీఎస్ రెరా) సభ్యుడు కె.శ్రీనివాసరావు అన్నారు. శనివారం హైటెక్ సిటీలోని మేడాన్ ఎక్స్‌పో సెంటర్‌లో రూఫ్‌అండ్‌ఫ్లోర్ డాట్‌కామ్ ప్రాపర్టీ ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్మిస్తున్న దాదాపు 200 రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బిల్డర్లు తమ ప్రాజెక్ట్‌లను సకాలంలో పూర్తి చేయాలని శ్రీనివాసరావు సూచించారు. బిల్డర్ సకాలంలో ప్రాజెక్టును పూర్తి చేయడం లేదని వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. నిర్మాణం చేపట్టిన ప్రాజెక్ట్‌ను సకాలంలో పూర్తి చేయడం వల్ల ఈఎంఐ చెల్లిస్తున్న వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. నిర్మాణంలో జాప్యం జరిగితే వినియోదారులు నష్టపోతారని, దీంతో బిల్డర్లపై ఫిర్యాదులు వస్తాయన్నారు. ఈ ప్రదర్శనలో రెండు రకాల కస్టమర్లు వస్తారనుకుంటున్నామని ఓ కంపెనీ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. మొదటి కేటగిరీలో తమ తొలి గృహాన్ని అన్వేషించే 25 నుంచి 35 ఏళ్ల వయసువారు, రెండో కేటగిరీలో పదవీ విరమణ పొందిన లేదా పదవీ విరమణకు దగ్గరగా ఉండి మంచి పెట్టుబడి పెట్టాలనుకునే వారని పేర్కొన్నారు. రెండు రోజులు జరిగే ఈ షో ద్వారా విస్తృత శ్రేణి రెసిడెన్షియల్ ప్రాపర్టీలను గృహాల కొనుగోలుదారులు అన్వేషించే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

మా తొలి హామీని అమలు చేసింది ఆర్టీసీనే

ఉచిత ప్రయాణ రద్దీని అధిగమించేందుకు 1,300 బస్సులు.. ఆదాయం తగ్గినప్పటికీ సంస్థకు నిధులు ఆపలేదు

- బకాయిల చెల్లింపులకు రూ.280 కోట్లు విడుదల
- సమ్మక్క-సారక్క జాతరకు మహిళలకు ఉచిత బస్సులు
- వంద కొత్త బస్సుల ప్రారంభంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారంటీలలో.. తొలిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులదని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మహాలక్ష్మి పథకం సంస్థను బలోపేతం చేస్తోందని, రోజుకు సుమారు రూ.13 కోట్లు నెలకు రూ.300 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు ప్రభుత్వం చెల్లిస్తున్నదని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు బకాయిల చెల్లింపులకు రూ.280 కోట్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. గత ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు కార్మికులు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడడంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. శనివారం హైదరాబాద్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వంద కొత్త బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో 90 ఎక్స్‌ప్రెస్‌లతో పాటు శ్రీశైలానికి పది కొత్త బస్సులున్నాయి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినప్పటికీ.. ఆర్టీసీ నష్టాల్లో ఉన్నందున నిధులు ఆపడం లేదని చెప్పారు. ఆర్థిక మంత్రి భట్టి నెల 1వ తేదీనే కార్మికుల ఖాతాల్లో జీతభత్యాలు వేయాలన్న లక్ష్యంతో ఉన్నారని, కుటుంబ పెద్దలాగా దుబారాను అదుపు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణ రద్దీని అధిగమించేందుకు కొత్తగా 1,300 బస్సులు కొనేందుకు భట్టి సిద్ధంగా ఉన్నారని, పెత్తనం తనదే కాని తాళం చెవి ఆయన దగ్గరే ఉందని వ్యాఖ్యానించారు. సమ్మక్క-సారక్క జాతరకు మహిళలకు ఉచిత బస్సులు నడపనున్నట్లు తెలిపారు. సకల జనుల సమ్మెలో రవాణాను స్తంభింపజేసి ఆర్టీసీ కార్మికులు సహకరించారన్నారు. సమ్మెకు దిగారని ఆర్టీసీ కార్మిక సంఘాలను నాటి సీఎం రద్దు చేశారని విమర్శించారు. 90 రోజుల సమ్మె కాలంలో 36 మంది చనిపోయారని చెప్పారు. వారి కుటుంబాల గురించి ఆలోచించలేదన్నారు. రూ.2,75,891 కోట్లతో వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టామని.. గత ప్రభుత్వంలాగా కాగితాల్లో చూపించి అబద్ధాలు చెప్పదలుచుకోలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2.90 లక్షల కోట్లతో బడ్జెట్ పెట్టిందని.. మరో 50-60 వేల కోట్లు చేర్చుదామని అధికారులు చెబితే తిరస్కరించినట్లు సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. భట్టి మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం కోసం నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నట్టు తెలిపారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు పాల్గొన్నారు. రద్దీకి అనుగుణంగా 2,200 కొత్త బస్సుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. 1,325 బస్సులకు ఆర్డర్ చేసినట్టు పేర్కొన్నారు.


టీఎస్ఆర్టీసీ వంద బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

ఏసీబీకి చిక్కిన మరో అవినీతి అధికారి

- రూ.50 వేలు లంచం తీసుకుంటూ దొరికిన మహబూబ్‌నగర్ మునిసిపల్ ఏఈ


ఏఈ పృథ్వీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10: లంచాలకు అలవాటు పడిన ఓ మునిసిపల్ ఏఈ ఏసీబీకి పట్టుబడ్డారు. మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ పరిధిలో కాంట్రాక్ట్ పనులు చేయించే పిట్ల యాదయ్యకు అభివృద్ధి పనులకు సంబంధించి మొత్తం రూ.11 లక్షల బిల్లులు రావాల్సి ఉంది. దీని కోసం ఏఈ పృథ్వీ వద్దకు అతడు తిరుగుతున్నాడు. అయితే ఆ బిల్లులు పాస్ చేయాలంటే తనకు రూ.70 వేలు లంచం ఇవ్వాలని ఏఈ డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేనని.. రూ.50 వేలైతే ఇస్తానని యాదయ్య ఒప్పుకొన్నాడు. ఈనేపథ్యంలోనే అతడు ఈనెల 7న ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం డబ్బులు సిద్ధం చేసుకొని ఏఈకి ఫోన్ చేయగా మెట్టుగడ్డకు రావాలని చెప్పడంతో అతడు చెప్పిన చోటకు వెళ్లాడు. రోడ్డు మీదనే రూ.50 వేలు ఇవ్వగా ఏఈ తీసుకున్నాడు. వెంటనే ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా ఏఈని అదుపులోకి తీసుకొని, రూ.50 వేలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయనను మునిసిపల్ కార్యాలయానికి తీసుకెళ్లడంతో అక్కడున్న అధికారులంతా ఒక్కొక్కరుగా జారుకున్నారు. పలువురు అధికారులైతే ఫోన్‌లు స్విచ్ఛాఫ్ చేసి పెట్టుకున్నారు. ఏఈ వద్ద పూర్తి వివరాలు తీసుకొని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్ వెల్లడించారు.

రాజకీయాలకు అతీతంగా భారత రత్న: బీజేపీ

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా భారత రత్న అవార్డులను ప్రకటించిందని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు భారత రత్న ప్రకటించిన సందర్భంగా బీజేపీ ఎండోమెంట్ సెల్ కన్వీనర్ అన్నావజుల సూర్యప్రకాశ్, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు, అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తన మేధస్సుతో, ఆర్థిక సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను పురోభివృద్ధిలో నిలిపిన మహనీయుడు పీవీ అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఐదు జిల్లాలకు అదనపు కలెక్టర్లు

- భారీగా డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు
- మల్టీజోన్-1, 2 పరిధిలో తహశీల్దారుల బదిలీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ఐదు జిల్లాలకు అదనపు(రెవెన్యూ) కలెక్టర్లను నియమిస్తూ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాకు అదనపు కలెక్టరుగా వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లాకు అదనపు కలెక్టర్‌గా ఆదిలక్ష్మి, నిజామాబాద్ జిల్లాకు అదనపు కలెక్టర్‌గా కిరణ్ కుమార్, వనపర్తి జిల్లాకు అదనపు కలెక్టర్‌గా అసదుల్లా, హైదరాబాద్ జిల్లాకు అదనపు కలెక్టర్‌గా శ్రీనివాస్‌రెడ్డిని నియమించారు. సంగారెడ్డి జిల్లా డీఆర్(డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి)గా విధులు నిర్వహిస్తున్న నాగేష్‌ను బదిలీ చేశారు. ఆయన్ను రెవెన్యూ శాఖకు రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. నాగేష్‌తో పాటు మరో 10 మంది స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను కూడా ప్రభుత్వానికి రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. 27 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను ఆర్డీవోలు, భూసేకరణ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, పీఏ టూ స్పెషల్ కలెక్టర్లుగా బదిలీలు చేశారు. త్వరలో రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మల్టీజోన్-1, మల్టీజోన్-2 పరిధిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న తహశీల్దారులను, ఈ ఏడాది జూన్ 30 నాటికి పదవీ విరమణ పొందనున్న మరో 17 మంది తహశీల్దారులను సైతం బదిలీ చేశారు. మల్టీజోన్-1 పరిధిలో మొత్తం 81 మంది తహశీల్దారులు, మల్టీజోన్-2 పరిధిలో మొత్తం 48 మంది తహశీల్దారులను బదిలీ చేశారు.

కాంగ్రెస్‌తో పొత్తు..ఎంపీ సీటు కోరతాం: చాడ

హుస్నాబాద్, ఫిబ్రవరి 10: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీలో దిగే అవకాశాలు ఉన్నాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి చెప్పారు. ఒక వేళ అదే జరిగితే రాష్ట్రంలో ఒక ఎంపీ స్థానాన్ని తమకు ఇవ్వాలని కోరతామని అన్నారు. అయితే ఈ విషయమై ఇంకా ఎలాంటి చర్చలు జరగలేదని, అసెంబ్లీ సమావేశాల తర్వాత కలిసి మాట్లాడతామని వెల్లడించారు. శనివారం వెంకట రెడ్డి హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి 60 రోజులు కాకముందే ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. దేశంలో ఇండియా కూటమి ద్వారానే ప్రజాస్వామ్య మనుగడ ఉంటుందని, కూటమిలో నుంచి కొంత మంది వెళ్లి పోయినా ఏం ఫర్వాలేదని అన్నారు.

యాచకుడి గొంతు కోసి.. బావిలోకి తోసి..

- డబ్బులు దోచుకునే యత్నంలో ఆటోడ్రైవర్ ఘాతుకం
- యాచకుడి మృతి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10: ఓ యాచకుడిని ఆటోడ్రైవర్ గొంతుకోసి బావిలోకి తోశాడు. ఈ ఘటనలో ఆ యాచకుడు మృతి చెందాడు. యాచకుడిని తోసేసే క్రమంలో పట్టు తప్పి ఆటోడ్రైవర్ కూడా బావిలో పడ్డాడు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూరులో ఈ ఘటన జరిగింది. యాచకుడు బావిలో పడ్డ ఘటన ప్రమాదవశాత్తు సంభవించిందని అనుమానించిన పోలీసులు చివరికి హత్యగా నిర్ధారించారు. పోలీసులు, గ్రామస్థుల వివరాల ప్రకారం కోడూరు గ్రామానికి చెందిన వెంకటయ్య (55) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో భిక్షాటన చేస్తూ బతుకుతున్నాడు. శుక్రవారం రాత్రి గ్రామానికి చెందిన రాఘవేందర్ అనే వ్యక్తి ఆటోలో వెంకటయ్య ఎక్కాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న రాఘవేందర్, వెంకటయ్య వద్ద ఉన్న డబ్బును లాక్కునే ప్రయత్నం చేశాడు. వెంకటయ్య ప్రతిఘటించడంతో రాఘవేందర్‌గౌడ్ చాకుతో అతడి గొంతుకోసి బావిలోకి తోసేశాడు. ఈ క్రమంలో రాఘవేందర్ కూడా బావిలో పడిపోయాడు. లోపలి నుంచి అరుపులు విన్న స్థానికులు బావివద్దకు చేరుకున్నారు. రాఘవేందర్‌గౌడ్ నెమ్మదిగా బయటకు రాగా వెంకటయ అప్పటికే మృతిచెందాడు. మృతదేహాన్ని బయటకు తీసిన గ్రామస్థులు, రాఘవేందర్‌ను చితకబాదారు. ఈలోగా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని, చికిత్స కోసం రాఘవేందర్‌ను ఆస్పత్రికి తరలించారు. రాఘవేందర్ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి గొంతుపై కత్తిగాట్లు ఉండటంతో హత్యగా నిర్ధారించిన రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రాఘవేందర్ కోలుకుంటే హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు చెబుతున్నారు.

ఫుడ్ పాయిజన్‌తో ఇద్దరు కార్మికుల మృతి

పెద్దపల్లి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లాలోని ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు కలుషిత ఆహారం తిని మృతి చెందారు. మరో 20 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పెద్దపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపేట శివారులో గల ఎంఎస్ఆర్ ఇటుక బట్టీలో ఒడిశాకు చెందిన 22 మంది కార్మికులు పని చేస్తున్నారు. శుక్రవారం రాత్రి భోజనం చేసిన అనంతరం వారంతా అస్వస్థతకు గురికావడంతో ఇటుక బట్టీ యజమాని ఓ ఆర్‌ఎంపీని పిలిపించి, అక్కడే వారికి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో 16 మందిని కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి, మరో ఆరుగురిని పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇందులో చికిత్స పొందుతున్న చంద్రశేఖర్(40), లలితా మాది(35) శనివారం తెల్లవారు జామున మృతి చెందారు. కాగా బట్టీ యజమాని నిర్లక్ష్యం కారణంగానే కార్మికులు మృతి చెందినట్లు విమర్శలు వస్తున్నాయి. వారికి సరైన నీటి వసతి కల్పించకపోవడం, ఆస్పత్రికి సకాలంలో తరలించకపోవడమే ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. కార్మికులకు మంచినీటి వసతి కల్పించకపోవడంతో సమీపంలోని కుంట నుంచి గానీ, వ్యవసాయ బావుల నుంచి గానీ నీరు తెచ్చుకుంటారని తెలుస్తోంది.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా 17 మంది నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా 17 మంది నాయకుల నియమితులయ్యారు. వారిని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి నియమించారు. తాజాగా నియమితులయిన కార్యవర్గ సభ్యులు.. ఎ. భానుప్రకాశ్, కె. గీతామూర్తి, కొప్పు బాషా, జె.హుస్సేన్‌నాయక్, ఆలె భాస్కర్‌రాజ్, బస్వాపురం లక్ష్మినర్సయ్య, రావుల రాజేందర్, ఎం. నరేందర్‌రెడ్డి, డి. శ్రీకాంత్‌రెడ్డి, టి. సదానంద్‌రెడ్డి, కె.శ్రీధర్ రెడ్డి, పీవీ శ్యాంసుందర్‌రావు, వి. వీరబ్రహ్మాచారి, ఎ. రాజ్‌వర్ధన్‌రెడ్డి, ఒ. రాంచందర్‌రావు, కె.యుగదీశ్వర్, చింతలపూడి భాస్కర్‌రెడ్డి.

ఆంధ్రజ్యోతి

▲ తమసోమా జ్యోతిర్గమయ

ఆర్కే RK



కొత్తపలుకు

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

మోదీకి ఎదురేదీ!?

'పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న ఎన్డీయేలో మీరు మళ్లీ భాగస్వామి కావాలని కోరుతున్నాం' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు వద్ద ప్రతిపాదించారు. అమిత్ షా ఆహ్వానం మేరకు చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. ఈ పరిణామంపై ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పరోక్షంగా మద్దతు ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రస్తుత దుస్థితికి భారతీయ జనతా పార్టీ కారణమన్న అభిప్రాయంతో ఉన్న రాష్ట్ర ప్రజలు ఆ పార్టీపై ఆగ్రహంగా ఉన్నారు. ఈ కారణంగా చంద్రబాబు–అమిత్ షా సమావేశంపై మిశ్రమ స్పందన ఏర్పడింది. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ముఖ్యంగా ముస్లింల సంఖ్య అధికంగా ఉన్న రాయలసీమకు చెందిన వారు బీజేపీతో పొత్తును వ్యతిరేకిస్తున్నారు. అయినప్పటికీ బీజేపీతో చేతులు కలపడం తెలుగుదేశం పార్టీకి అనివార్యంగా మారింది. తెలుగుదేశం పార్టీ అభిప్రాయం ఎలా ఉన్నప్పటికీ చంద్రబాబును అమిత్ షా ఢిల్లీకి ఆహ్వానించడంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉలిక్కిపడి ఆ వెంటనే ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిసి వచ్చారు. రాష్ట్రంలో బీజేపీ ఓటు షేర్ రెండు నుంచి మూడు శాతం మాత్రమే ఉంది. అయినా అధికార, ప్రతిపక్షాలు ఆ పార్టీ కరుణాకటాక్షాల కోసం వెంపర్లాడటం వింతగా ఉన్నప్పటికీ అందుకు కారణం లేకపోలేదు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉన్నప్పుడు రెండు ప్రాంతీయ పార్టీలు మనుగడ సాగిస్తున్న రాష్ట్రాలలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. తమిళనాడులో ఒకప్పుడు ఎమ్జీఆర్, కరుణానిధి బలమైన నాయకులుగా ఉండేవారు. అప్పుడు కేంద్రంలో ఇందిరాగాంధీ అత్యంత శక్తిమంతమైన ప్రధానిగా ఉండేవారు. తమిళనాడులో కాంగ్రెస్ పార్టీకి చోటులేకపోయినా కరుణానిధితో పాటు ఎమ్జీఆర్ కూడా ఏదో ఒక దశలో కేంద్ర ప్రభుత్వంతో రాజీ పడిపోయారు. కేంద్రంలో బలహీనమైన ప్రభుత్వాలు, ముఖ్యంగా కూటముల ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు రాష్ట్రాలు పూర్తి స్థాయి స్వేచ్ఛను అనుభవించాయి. ఇందిరాగాంధీ తర్వాత మళ్లీ ఇంత కాలానికి కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో బలమైన ప్రభుత్వం అధికారం చలాయిస్తోంది. దీంతో ఆయా రాష్ట్రాలలో బలమైన నాయకులు అనుకున్న వారు సైతం మోదీ అధికారానికి తలొంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. కేంద్రంతో రాజీపడని తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పడుతున్నదో చూస్తున్నాం. ఆ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు జైలుకే పరిమితమయ్యారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పరిస్థితి కూడా చూస్తున్నాం. ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఏడాదిగా జైలుకే పరిమితమయ్యారు. మరో మంత్రి కూడా తీహార్ జైల్లోనే ఉన్నారు. కేజ్రీవాల్‌ను కూడా ఇవాళో రేపో అరెస్టు చేస్తారన్న వార్తలు వస్తున్నాయి. అంతేకాదు, అధికారం కోల్పోతే ప్రాంతీయ పార్టీల మనుగడ కూడా ప్రశ్నార్థకం అవుతోంది. అవధులు లేని అధికారం చలాయించడానికి అలవాటుపడిన ప్రాంతీయ పార్టీల నాయకులు ప్రతిపక్షంలో ఉండలేకపోతున్నారు. తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిస్థితే తీసుకుందాం. తొమ్మిదిన్నరేళ్లుగా ఆయన మకుటం లేని మహారాజులా వెలుగొందారు. నియంత తరహా పాలన సాగించారు. అప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు సంపాదనకు అలవాటుపడ్డారు. రెండు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ అధికారం కోల్పోయారు. దీంతో భారత రాష్ట్ర సమితి మనుగడే ప్రశ్నార్థకం అయింది. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో 'సారు–కారు–పదహారు' అన్న నినాదంతో ఎన్నికలకు వెళ్లి తొమ్మిది స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్ మరో రెండు నెలల తర్వాత జరగబోయే ఎన్నికల్లో రెండు మూడు సీట్లైనా గెలుచుకోగలదా అన్న సందేహం కలుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ పార్టీ భవిష్యత్తుపై బీఆర్ఎస్ నాయకులకు బెంగపట్టుకుంది. ఎంతలో ఎంత తేడా?

> ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా ఉండబోతున్నాయి. ఈ ఉపద్రవం నుంచి బయటపడటానికి జగన్‌రెడ్డిని నిజాయితీపరుడిగా చిత్రిస్తూ రూపొందించిన 'యాత్ర 2' చిత్రాన్ని విడుదల చేసి ప్రేక్షకులను ఆకర్షించడానికి నానా అగచాట్లు పడుతున్నారు. త్వరలో వర్మ తీసిన 'వ్యూహం' సినిమాను కూడా విడుదల చేస్తారు. అప్పటికీ అనుమానం తీరకపోతే వర్మ తీస్తున్న మరో చిత్రం 'శపథం' కూడా విడుదల చేయవచ్చు. మొత్తమ్మీద పడిపోతున్న తన గ్రాఫ్‌ను పెంచుకునేందుకు జగన్‌రెడ్డి కూడా సినిమాలనే నమ్ముకోవడం వింతగా ఉంది. ఒకప్పుడు 'నా వెంట్రుక పీకే వాళ్లు లేరు' అన్న జగన్, ఆ తర్వాత క్రమంలో 'మిమ్మల్నే నమ్ముకున్నాను, మీరే గెలిపించాలి' అని ప్రజలను అర్థించే వరకూ ఒక్కో మెట్టూ దిగుతూ వచ్చారు. ఇప్పుడు సినిమాలను కూడా నమ్ముకొనే దుస్థితి. అయినా సినిమాలకు, సినిమా హీరోలకు ప్రభావితమై జనం ఓట్లు వేసే రోజులు పోయాయి. తెలుగు రాష్ట్రాలలోనే కాదు– తమిళనాడులో కూడా ఇది రుజువైంది.

ఎందుకీ నిస్సహాయత...

వివిధ రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీల నాయకులతో పాటు ఇతర నాయకులు కూడా మోదీ ప్రభుత్వాన్ని ఎదిరించి నిలబడలేకపోవడానికి మరో ప్రధాన కారణం ఉంది. దేశ జనాభాలో యువత శాతం అధికంగా ఉన్నప్పటికీ నాయకులు మాత్రం వృద్ధాప్యంలోకి చేరిపోయారు. ప్రస్తుత రాజకీయాలలో క్రియాశీలంగా ఉన్న నాయకులందరూ ఏడు పదులు దాటిన వారే కావడం గమనార్హం. ప్రధాని మోదీ వయస్సు కూడా ఏడు పదులు దాటినప్పటికీ వృద్ధులందరిలోకీ యువకుడిగా ఆయనే చలామణి అవుతున్నారు. ఏడు పదులు దాటిన తాము ప్రధాని మోదీతో తలపడి సాధించేది ఏమిటి? అధికారం దక్కించుకోలేకపోతే తమ రాజకీయ జీవితం ముగిసినట్టే కదా? అని ఆయా నేతలు ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్రలో కురువృద్ధుడు శరద్ పవార్ పరిస్థితి ఏమిటో చూస్తున్నాం. ఆయన మోదీతో చేతులు కలపడానికి నిరాకరించడం వల్ల సొంత పార్టీని కూడా కోల్పోవలసి వచ్చింది. పశ్చిమ బెంగాల్, బిహార్ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, నితీశ్ కుమార్ కూడా ఏడు పదులకు కాస్త అటూ ఇటూ ఉన్నారు. దీంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మోదీ ప్రభుత్వంతో రాజీ పడుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో అఖిలేశ్ యాదవ్, బిహార్‌లో తేజస్వి యాదవ్ యువకులే అయినప్పటికీ సీరియస్ పొలిటీషియన్స్‌గా వారికి గుర్తింపు రాలేదు. దక్షిణాదికి వస్తే కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక ముఖ్యమంత్రులు పినరయి విజయన్, స్టాలిన్, నవీన్ పట్నాయక్, సిద్ధరామయ్య 70 ఏళ్లు దాటిన వాళ్లే. తెలుగునాట చంద్రబాబు, కేసీఆర్ కూడా ఏడు పదులకు చేరినవారే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిన్న వయసు వారే అయినప్పటికీ వారి పాత్ర పరిమితమే. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నందున ఆ పార్టీ అధినాయకత్వానికి మాత్రమే విధేయులుగా ఉండాలి. జగన్ ప్రాంతీయ పార్టీ అధినేత అయినప్పటికీ ఆయనపై ఉన్న కేసుల కారణంగా కేంద్ర ప్రభుత్వం ముందు తలవొంచాల్సిన పరిస్థితి. జాతీయ రాజకీయాలలో నరేంద్ర మోదీతో తలపడే నాయకుడు ఒక్కరు కూడా కనబడటం లేదు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి వయసు రీత్యా ఎడ్వాంటేజ్ ఉన్నప్పటికీ... ప్రధాని మోదీని ఎదుర్కొనే విషయమై ఆయన దీటుగా ఎదగలేకపోతున్నారు. భారతీయ జనతా పార్టీలో కూడా మోదీకి ప్రత్యామ్నాయ నాయకుడిగా ఎవరూ ఎదగలేదు. బీజేపీ మాతృ సంస్థగా భావించే ఆరెస్సెస్ కూడా మోదీ ఆధిపత్యాన్ని ఆమోదించక తప్పని పరిస్థితి. 'అబ్ కీ బార్ మోదీ సర్కార్' అని ప్రధాని మోదీ ప్రకటించినా అదేమిటి, బీజేపీ సర్కార్ అని చెప్పడం లేదు అని ప్రశ్నించలేని పరిస్థితిలో ఆ పార్టీ నాయకులు ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే బీజేపీని నరేంద్ర మోదీ అఖిల భారత స్థాయి ప్రాంతీయ పార్టీగా మార్చుకుని తిరుగులేని నాయకుడిగా చలామణి అవుతున్నారు. స్థూలంగా భారత రాజకీయ ముఖచిత్రం ఇది. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రధాని మోదీని ధిక్కరించగలరా?

గత వైభవం...

ఒకప్పుడు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటులో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు. వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్డీయే ప్రభుత్వంలో ఆయనే కీలకం. అప్పట్లో గుజరాత్‌లో చెలరేగిన అల్లర్లకు బాధ్యత వహించి అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీతో రాజీనామా చేయించాలన్న డిమాండ్ వచ్చింది. మోదీ రాజీనామా చేయాలని చంద్రబాబు కూడా స్వరం కలిపారు. ఆ సమయంలో ఎల్‌కే అద్వానీ మోదీకి అండగా నిలబడ్డారు. అయితే చంద్రబాబు మాటకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రధాని వాజపేయి మాత్రం... చంద్రబాబును కలసి ఆయనకు నచ్చచెప్పవలసిందిగా మోదీని ఆదేశించారు. ప్రధాని వాజపేయి ఆదేశాలతో చంద్రబాబును కలవడానికి ఢిల్లీలోని ఏపీ భవన్‌కు వెళ్లిన మోదీకి అపాయింట్‌మెంట్ కూడా దొరకలేదు. ఇదంతా గతం! ఇప్పుడు మోదీ దేశంలోనే అత్యంత బలమైన నాయకుడు! చంద్రబాబు బలహీనపడ్డారు. వయసు రీత్యా కూడా ఆయన జాతీయ రాజకీయాలను ప్రభావితం చేయలేని పరిస్థితి. ఏప్రిల్‌లో జరగనున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రావడం చంద్రబాబుకు ముఖ్యం. ఇప్పుడు అధికారంలోకి రాకపోతే చంద్రబాబు రాజకీయ జీవితం ముగిసినట్టే. ఈ కోణం నుంచి చూస్తే బీజేపీతో పొత్తును చంద్రబాబు కాదనుకోలేని పరిస్థితి ఎందుకొచ్చిందో తెలుస్తుంది.

ఎవరికి ఎవరు అవసరం...

నిజానికి ఈ ఎన్నికల్లో బీజేపీ అవసరం తెలుగుదేశం పార్టీకి గానీ, ఆ పార్టీ అవసరం బీజేపీకి గానీ లేదు. భారతీయ జనతా పార్టీ లేకపోయినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. అయినా పొత్తు అనివార్యం ఎందుకవుతోందంటే.. ఎన్నికలు సజావుగా జరగాలంటే కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఎన్నికల కమిషన్ సహకారం అవసరం. ప్రజల మద్దతు ఉన్నప్పటికీ ఎన్నికలు సజావుగా జరగని పక్షంలో పరిస్థితి ఏమిటి? అన్న ఆందోళన తెలుగుదేశం పార్టీని పట్టి పీడిస్తోంది. ఈ కారణంగానే తెలుగుదేశంతో కలవడంపై జనసేనాని పవన్ కల్యాణ్‌ను రెచ్చగొడుతున్నప్పటికీ, చంద్రబాబు ఢిల్లీ వెళ్లి అమిత్ షా కాళ్లు మొక్కారని దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ రెచ్చిపోకుండా వారు సంయమనం పాటిస్తున్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం పరిస్థితి ఏమిటి? తమ పరిస్థితి ఏమిటి? అన్న విషయంలో ఆ ఇరువురు నాయకులకు స్పష్టత ఉంది. వాస్తవానికి తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరే విషయమై ఎక్కువగా భయపడుతున్నది జగన్‌రెడ్డి మాత్రమే. తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరితే ముస్లింలను, క్రైస్తవులను రెచ్చగొట్టవచ్చు. తనకు భయంగా ఉందని చెప్పకుండా మీకు భయంగా ఉంటే వచ్చి నా చుట్టూ పడుకోండన్న తరహాలో జగన్ ఆ వర్గాలను రెచ్చగొట్టవచ్చు. జగన్‌రెడ్డి ట్రాప్‌లో చిక్కుకొని ప్రధాని మోదీని నేరుగా ఢీకొనే ప్రయత్నం చేసి ఆత్మహత్య చేసుకోవడమా? ప్రస్తుతానికి మోదీ ప్రమాదాన్ని తప్పించుకొని అధికారాన్ని అందుకోవడమా? అన్నది తెలుగుదేశం పార్టీ తేల్చుకోవాలి. ప్రజాబలం లేని వారి మాటలకు రెచ్చిపోవడమా? లేక విజ్ఞతతో ఆలోచించి గండం గట్టెక్కడమా? అన్నది తెలుగుదేశం పార్టీ ముందున్న ప్రశ్న. భారతీయ జనతా పార్టీ కోణం నుంచి చూస్తే వారికి కూడా తెలుగుదేశం పార్టీతో పొత్తు అనివార్యం కాదు. అయితే ప్రస్తుత పొత్తు ప్రతిపాదనకు కారణం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 25 ఎంపీ సీట్లలో ఎవరు ఎన్ని సీట్లు గెలుచుకున్నప్పటికీ ఎన్నికల తర్వాత తమకే మద్దతు ఇస్తారని బీజేపీ పెద్దలకు తెలియక కాదు. బీజేపీతో బహిరంగంగా పొత్తు లేకపోయినా జగన్‌రెడ్డి ఆ పార్టీతో ఎలా అంటకాగుతున్నారో చూస్తున్నాం. ఒకప్పటి తమిళనాడు పరిస్థితి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ది. రెండు ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ ప్రాపకం కోసం పాకులాడాల్సిన పరిస్థితి. అయినా ఉన్నట్టుండి ఎన్డీయేలో చేరవలసిందిగా తెలుగుదేశం పార్టీకి ఎందుకు ఆహ్వానం పలికారంటే, ఈ ఎన్నికల్లో గరిష్ఠ సంఖ్యలో ఎంపీ సీట్లు గెలిచి రికార్డు సృష్టించాలన్న లక్ష్యాన్ని ప్రధాని మోదీ పెట్టుకున్నారట! ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 403 స్థానాలను గెలుచుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే జరిగిన ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు అన్ని సీట్లు లభించలేదు. ఇందిర హత్యానంతరం మాత్రమే సానుభూతి వెల్లువెత్తి... యాభై శాతానికి పైగా ఓట్లతో 403 సీట్లు గెలుచుకుంది. ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 403 కంటే ఒక్క సీటైనా అధికంగా సాధించాలన్న పట్టుదలతో ప్రధాని మోదీ ఉన్నారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మారాయని ధ్రువీకరించుకున్న మీదటే ప్రధాని మోదీ ఆ పార్టీని ఎన్డీయేలో చేర్చుకోవడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 'మిమ్మల్ని ఎన్డీయేలో చేరాలని కోరవలసిందిగా ప్రధాని మోదీ ఆదేశించారు' అని హోం మంత్రి అమిత్ షా చంద్రబాబుతో సమావేశం సందర్భంగా తెలిపారు. జగన్‌రెడ్డి నేరుగా ఎన్డీయేలో చేరబోరు కనుక ఆయన బలాన్ని లెక్కలోకి తీసుకోవడానికి లేదు. ఏదేమైనా తెలుగుదేశం పార్టీ ఎన్డీయే భాగస్వామి అయ్యేదీ లేనిదీ మరో వారం రోజుల్లో తేలిపోతుంది. అప్పటి వరకు పొత్తుకు అనుకూల, వ్యతిరేక వర్గాలు ఎవరి ఆట వారు ఆడతారు. చంద్రబాబు గెలవబోతున్నారు కనుక భారతీయ జనతా పార్టీ నుంచి పొత్తుకు ఆహ్వానం అందింది. కేంద్రంలో మళ్లీ బీజేపీనే గెలవబోతోంది కనుక పిలిచిందే తడవుగా చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. ఇది వాస్తవం!

> చంద్రబాబు గెలవబోతున్నారు కనుక భారతీయ జనతా పార్టీ నుంచి పొత్తుకు ఆహ్వానం అందింది. కేంద్రంలో మళ్లీ బీజేపీనే గెలవబోతోంది కనుక పిలిచిందే తడవుగా చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. ఇది వాస్తవం!



> ప్రజల మద్దతు ఉన్నప్పటికీ ఎన్నికలు సజావుగా జరగని పక్షంలో పరిస్థితి ఏమిటి? అన్న ఆందోళన తెలుగుదేశం పార్టీని పట్టి పీడిస్తోంది. ఈ కారణంగానే తెలుగుదేశంతో కలవడంపై జనసేనాని పవన్ కల్యాణ్‌ను రెచ్చగొడుతున్నప్పటికీ, చంద్రబాబు ఢిల్లీ వెళ్లి అమిత్ షా కాళ్లు మొక్కారని దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ రెచ్చిపోకుండా వారు సంయమనం పాటిస్తున్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం పరిస్థితి ఏమిటి? తమ పరిస్థితి ఏమిటి? అన్న విషయంలో ఆ ఇరువురు నాయకులకు స్పష్టత ఉంది. వాస్తవానికి తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరే విషయమై ఎక్కువగా భయపడుతున్నది జగన్‌రెడ్డి మాత్రమే. తెలుగుదేశం పార్టీ ఎన్డీయేలో చేరితే ముస్లింలను, క్రైస్తవులను రెచ్చగొట్టవచ్చు. తనకు భయంగా ఉందని చెప్పకుండా మీకు భయంగా ఉంటే వచ్చి నా చుట్టూ పడుకోండన్న తరహాలో జగన్ ఆ వర్గాలను రెచ్చగొట్టవచ్చు. జగన్‌రెడ్డి ట్రాప్‌లో చిక్కుకొని ప్రధాని మోదీని నేరుగా ఢీకొనే ప్రయత్నం చేసి ఆత్మహత్య చేసుకోవడమా? ప్రస్తుతానికి మోదీ ప్రమాదాన్ని తప్పించుకొని అధికారాన్ని అందుకోవడమా? అన్నది తెలుగుదేశం పార్టీ తేల్చుకోవాలి. ప్రజాబలం లేని వారి మాటలకు రెచ్చిపోవడమా? లేక విజ్ఞతతో ఆలోచించి గండం గట్టెక్కడమా? అన్నది తెలుగుదేశం పార్టీ ముందున్న ప్రశ్న

ఇదీ మూడ్...

మూడ్ ఆఫ్ ద నేషన్ పేరిట 'ఇండియా టుడే' గ్రూపు తాజాగా నిర్వహించిన సర్వేలో కూడా బీజేపీ, టీడీపీల గెలుపు ఖాయమని తేలింది. ఈ సర్వే ఫలితాలు వెల్లడైన తర్వాత జగన్‌రెడ్డి శిబిరం ఉలికిపాటుకు గురైంది. దీంతో అలవాటు ప్రకారం ఆ సర్వే విశ్వసనీయతను ప్రశ్నిస్తూ తమ రోత పత్రికలో కథనాలు వండి వార్చారు. 2019కి ముందు, ఆ తర్వాత కూడా 'ఇండియా టుడే' గ్రూపు క్రమం తప్పకుండా సర్వేలు నిర్వహిస్తోంది. 2018లో అధికార తెలుగుదేశం పార్టీకంటే వైసీపీ ఆరు శాతం ఓట్ల ఆధిక్యంలో ఉందని తేల్చి చెప్పింది. 2022లో తెలుగుదేశం పార్టీకి 7 ఎంపీ సీట్లు, 2023లో 10 సీట్లు, 2023 ఆగస్టులో 15 సీట్లు, 2024 జనవరిలో 17 సీట్లు వస్తాయని ఈ సంస్థ అంచనా వేసింది. దీంతో కలవరపాటుకు గురైన జగన్ అండ్ కో తమ శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడానికై 'రిపబ్లిక్ సర్వే' అంటూ ఒక బోగస్ సర్వేను ప్రచారంలోకి తెచ్చింది. నిజానికి తెలుగునాట నెలకొన్న పరిస్థితుల వల్ల సర్వేలలో ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పలేని పరిస్థితి ఉంది. ఈ కారణంగానే ఎన్నికల షెడ్యూల్‌కు ముందు చేయించుకున్న సర్వేలను నమ్ముకొని తెలంగాణలో కేసీఆర్ బోర్లా పడ్డారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా ఉండబోతున్నాయి. ఈ ఉపద్రవం నుంచి బయటపడటానికి జగన్‌రెడ్డిని నిజాయితీపరుడిగా చిత్రిస్తూ రూపొందించిన 'యాత్ర 2' చిత్రాన్ని విడుదల చేసి ప్రేక్షకులను ఆకర్షించడానికి నానా అగచాట్లు పడుతున్నారు. త్వరలో వర్మ తీసిన 'వ్యూహం' సినిమాను కూడా విడుదల చేస్తారు. అప్పటికీ అనుమానం తీరకపోతే వర్మ తీస్తున్న మరో చిత్రం 'శపథం' కూడా విడుదల చేయవచ్చు. మొత్తమ్మీద పడిపోతున్న తన గ్రాఫ్‌ను పెంచుకునేందుకు జగన్‌రెడ్డి కూడా సినిమాలనే నమ్ముకోవడం వింతగా ఉంది. ఒకప్పుడు 'నా వెంట్రుక పీకే వాళ్లు లేరు' అన్న జగన్, ఆ తర్వాత క్రమంలో 'మిమ్మల్నే నమ్ముకున్నాను, మీరే గెలిపించాలి' అని ప్రజలను అర్థించే వరకూ ఒక్కో మెట్టూ దిగుతూ వచ్చారు. ఇప్పుడు సినిమాలను కూడా నమ్ముకొనే దుస్థితి. అయినా సినిమాలకు, సినిమా హీరోలకు ప్రభావితమై జనం ఓట్లు వేసే రోజులు పోయాయి. తెలుగు రాష్ట్రాలలోనే కాదు– తమిళనాడులో కూడా ఇది రుజువైంది. ముఖ్యమంత్రి జగన్‌కు ఆయన సోదరి షర్మిల రూపంలో కూడా ముప్పు ఎదురవుతోంది. షర్మిల సూటిగా సుత్తి లేకుండా జగన్‌ను ఎండగడుతున్నారు. 'సిద్ధం' అంటూ జగన్ ప్రచారం చేసుకుంటుండటంతో 'ప్రజలు నిన్ను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారంటూ ఆమె నేరుగా తేల్చి చెబుతున్నారు. క్రైస్తవ ఓటు బ్యాంకును కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించడంలో షర్మిల కొంత మేరకు సఫలమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఆమె సభలకు జనం కూడా క్రమంగా పెరుగుతున్నారు. ప్రతిపక్షాల కంటే వైసీపీ ఎమ్మెల్యేలే తమ వాచాలత్వంతో జగన్‌కు ఎక్కువ నష్టం చేస్తున్నారు. రాజధాని ఎందుకు? రాజధాని ఏమైనా కూడు పెడుతుందా? అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యపై విమర్శలు వస్తున్నాయి. రాజధాని కూడు పెట్టకపోవడం నిజమైతే మూడు రాజధానుల పాట ఎందుకు పాడుతున్నారు? అన్న ప్రశ్న వస్తోంది. అధికార మదం తలకెక్కడంతో ఏమి మాట్లాడుతున్నారో తెలియకుండా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో తమ ఆప్తుడు కేసీఆర్‌కు ఎదురైన చేదు అనుభవం చూశాక కూడా వైసీపీ నాయకుల వైఖరి మారడం లేదంటే వినాశకాలే విపరీత బుద్ధి అని సర్ది చెప్పుకోవాల్సిందే. ఆంధ్రప్రదేశ్‌లో గెలవడానికి, ఓడటానికి ఎవరు సిద్ధంగా ఉన్నారో ఎన్నికల షెడ్యూల్ వెలువడ్డాక మరింత స్పష్టంగా తెలుస్తుంది. అప్పటిదాకా ఎవరి లెక్కలు వారు వేసుకోవచ్చు. గాలిలో మేడలు కట్టుకోవచ్చు!

> ఇందిరాగాంధీ తర్వాత మళ్లీ ఇంత కాలానికి కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో బలమైన ప్రభుత్వం అధికారం చలాయిస్తోంది. దీంతో ఆయా రాష్ట్రాలలో బలమైన నాయకులు అనుకున్న వారు సైతం మోదీ అధికారానికి తలొంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. కేంద్రంతో రాజీపడని తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పడుతున్నదో చూస్తున్నాం. ఆ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు జైలుకే పరిమితమయ్యారు. ఢిల్లీ ముఖ్యమంత్రి క్రేజీవాల్ పరిస్థితి కూడా చూస్తున్నాం. ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఏడాదిగా జైలుకే పరిమితమయ్యారు. మరో మంత్రి కూడా తిహార్ జైల్లోనే ఉన్నారు. క్రేజీవాల్‌ను కూడా ఇవాళో రేపో అరెస్టు చేస్తారన్న వార్తలు వస్తున్నాయి. అంతేకాదు, అధికారం కోల్పోతే ప్రాంతీయ పార్టీల మనుగడ కూడా ప్రశ్నార్థకం అవుతోంది. అవధులు లేని అధికారం చలాయించడానికి అలవాటుపడిన ప్రాంతీయ పార్టీల నాయకులు ప్రతిపక్షంలో ఉండలేకపోతున్నారు.


అందరూ యువకులే, నైపుణ్యాలే లేవు!

మన కార్మికులందరికీ మంచి ఆదాయాలున్న ఉపాధిని అందించటం భారతదేశం ఎదుర్కొంటున్న పెనుసవాలు. దేశంలో పనిచేసేవారి సంఖ్య ఈవేళ 52.4కోట్లు. చైనా తర్వాతి స్థానం మనదే. చైనా జనాభా వయసు మీరుతోంది కాబట్టి, రాబోయే రోజుల్లో ప్రపంచంలో అతి ఎక్కువమంది కార్మికులు మన దేశంలోనే ఉంటారు. జనాభాలో పనిచేసేవారి వాటా ఎంత ఎక్కువ ఉంటే, దేశానికి ఆర్థికాభివృద్ధి సామర్థ్యం అంత ఎక్కువ ఉంటుంది. ఎంత ఎక్కువమంది పనిచేస్తుంటే దేశ ప్రజల అవసరాలకు, విదేశీ ఎగుమతులకు అంత ఎక్కువ సరుకుల్ని, సేవల్ని ఉత్పత్తి చేస్తారు. కార్మికులు డబ్బు సంపాదిస్తున్నకొద్దీ, వస్తువులు, సేవలకు మరింత డిమాండ్ సృష్టిస్తారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, ఉత్పత్తికి ప్రోత్సాహకమవుతారు. ఇదంతా ఓ వలయంలా నిరంతర సానుకూల అభివృద్ధికి దారితీస్తుంది. అందుకే పనిచేసే జనాభా ఎక్కువమంది ఉండటాన్ని 'డెమోగ్రాఫిక్ డివిడెండ్'గా ఆర్థికవేత్తలు పేర్కొంటారు.

జనాభాపరంగా అందివచ్చిన ఆర్థిక అవకాశం నుంచి లాభం పొందటానికి మూడు మౌలిక షరతుల్ని నెరవేర్చాలి. మొదటిది, కార్మికులకు ఉత్పాదకతను పెంచుకునే నైపుణ్యాలు ఉండాలి; రెండోది, సురక్షిత వాతావరణం కల్పించటానికి, వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం తన పని సవ్యంగా చేయాలి, చట్టబద్ధపాలన అందించాలి. ఆధునిక ఆర్థిక వ్యవస్థకు తగిన పటిష్ఠ మౌలిక వసతుల్ని నిర్మించాలి. ఉత్పాదకతను పెంచేందుకు ప్రజలందరికీ మంచి ప్రమాణాల ఆరోగ్యాన్ని, నైపుణ్యాల్ని మెరుగుపరచేందుకు నాణ్యమైన విద్యను అందించాలి. మూడోది, పెట్టుబడులు, ఉద్యోగాల సృష్టి, ఆర్థికాభివృద్ధికి సానుకూల వాతావరణాన్ని ఏర్పరచాలి. ఇందుకోసం ఆర్థిక స్వేచ్ఛను, అర్థవంతమైన, సులభంగా అమలు చేయగల నియంత్రణ, పన్నులు, ఇతర ప్రోత్సాహకాలు, వాణిజ్య విధానాలను అమలు చేయాలి.

దశాబ్దాల తరబడి ప్రభుత్వాల వైఫల్యం వల్ల, ప్రజలకు ఆదాయాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే ఉపాధి అవకాశాల్ని మనం సృష్టించలేకపోయాం. ఈవేళ కూడా 80శాతానికి పైగా కార్మికులు అసంఘటిత రంగంలో ఉన్నారు. వారికి నెలవారీ జీతాలుండవు, ఉత్పాదకత తక్కువ, జీవన భద్రత అంతంత మాత్రం. అభివృద్ధి, ఉపాధి కల్పన మన మంత్రాలు కావాలి. మన విద్య పెరుగుతున్న ఆధునిక ఆర్థిక వ్యవస్థకు సరిపోదు. మన పిల్లల్లో చాలామంది సైతరగతులకు వెళ్లకుండానే స్కూలు చదువులు ఆపేస్తుంటారు. పాఠశాల చదువు పూర్తి చేసి, ఆ తర్వాత కాలేజీకి వెళ్లిన పిల్లల్లో కూడా పనికొచ్చే నైపుణ్యాలు కొరవడుతున్నాయి. మనం ఒక విచిత్రమైన వైరుధ్యంలో ఉన్నాం. యువతలో చాలామంది మంచి ఆదాయం వచ్చే ఉపాధి దొరకాలని ఆరాటపడుతుండగా, పలు సంస్థలు తమకు సరైన నైపుణ్యమున్న యువత దొరకటం లేదని గగ్గోలు పెడుతున్నాయి. కోలెరిడ్జి పద్యం గుర్తొస్తోంది. Ancient Mariner లో ఆయన ఇలా ఆక్రోశించారు: 'నీళ్లు, నీళ్లు, ఎటుచూసినా నీళ్లు. తాగటానికి మాత్రం ఒక్క చుక్క లేదు'. మనం ఉపయోగించుకోలేని డెమోగ్రాఫిక్ డివిడెండ్‌కి

> అరకొర నైపుణ్యాలు, విద్య కారణంగా మన కార్మికుల సగటు ఉత్పత్తి తక్కువగా ఉంటోంది. ఈ తక్కువ ఉత్పాదకత మన అభివృద్ధికి అవరోధంగా మారుతోంది, ఆదాయాల్ని పరిమితం చేస్తోంది. తక్కువ వృద్ధి తక్కువ ఉద్యోగాలను మాత్రమే సృష్టించగలదు. తక్కువ ఆదాయాలు తక్కువ డిమాండ్‌కు మాత్రమే ఉద్దీపన కాగలవు. క్రమంగా మనం పేదరికాన్ని నిరంతరం కొనసాగించే విషవలయంలోకి జారిపోతాం.



ఈ వాక్యాలు అతికినట్టు వర్తిస్తాయి. అరకొర నైపుణ్యాలు, విద్య కారణంగా మన కార్మికుల సగటు ఉత్పత్తి తక్కువగా ఉంటోంది, ఈ తక్కువ ఉత్పాదకత మన అభివృద్ధికి అవరోధంగా మారుతోంది, ఆదాయాల్ని పరిమితం చేస్తోంది. తక్కువ వృద్ధి తక్కువ ఉద్యోగాలను మాత్రమే సృష్టించగలదు. తక్కువ ఆదాయాలు తక్కువ డిమాండ్‌కు మాత్రమే ఉద్దీపన కాగలవు. క్రమంగా మనం పేదరికాన్ని నిరంతరం కొనసాగించే విషవలయంలోకి జారిపోతాం.

భారత్‌లో ప్రభుత్వాలు తమ బాధ్యత సవ్యంగా నిర్వర్తించటం లేదు. అందువల్లే అభివృద్ధి కుంటుపడుతోంది. మంచి ఉద్యోగాల సృష్టి పెద్దసంఖ్యలో జరగటం లేదు. ఇటీవల కొన్నేళ్లుగా మౌలిక వసతులు మెరుగవుతున్నాయి. మూలధన వ్యయంలో యూనియన్ ప్రభుత్వం రికార్డు స్థాయి పెట్టుబడి పెడుతోంది. 2023–24లో జాతీయ స్థాయి మౌలిక వసతులకు బడ్జెట్ ద్వారా ప్రత్యక్షంగా 10 ట్రిలియన్ రూపాయలు కేటాయించారు. ఆస్తులు సృష్టికి రాష్ట్రాలకు రూ.3.70 ట్రిలియన్లు మూలధన రుణంగా మంజూరు చేశారు. కానీ చాలా రాష్ట్రాల్లో జీతాలు, పెన్షన్లు, వడ్డీల వంటి తప్పనిసరి ఖర్చులు, పోటాపోటీగా విస్తరిస్తున్న వ్యక్తిగత తాత్కాలిక సంక్షేమ పథకాలతో వ్యయం అదుపు తప్పుతోంది. దీంతో, మౌలిక వసతుల మీద పెట్టుబడికి అవసరమైన డబ్బు ఉండటం లేదు.

కొత్త పెట్టుబడులను ప్రోత్సహించటానికి యూనియన్ ప్రభుత్వం, కొన్ని క్రియాశీల రాష్ట్రాలు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. పరిపాలన చాలావరకు రాష్ట్రాల్లో ఉంటుంది. రాష్ట్రాలు మెరుగ్గా పనిచేసిన చోటల్లా పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి, ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి, వృద్ధిని వేగవంతం చేస్తున్నాయి. కానీ మితిమీరిన నియంత్రణ, అసంబద్ధ విధానాలు, విశృంఖల అవినీతి పెట్టుబడులను, అభివృద్ధిని కుంగదీస్తాయి. మన కార్మిక చట్టాలు, విధానాలు కార్మికులకు రక్షణ ముసుగులో ఉపాధి కల్పనను నీరుగార్చాయి. మన నియంత్రణల్లో చాలామేర సమాజాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించటానికి బదులు, లంచాలు గుంజటానికి, వ్యాపారులను వేధించటానికి వనరుగా మారాయి. కాలం చెల్లిన విధానాలు, ప్రభుత్వ నియంత్రణ, గుత్తాధిపత్యం రాజ్యమేలిన గతకాలపు వారసత్వంగా మోస్తున్న ఆలోచనా విధానం మనకు అవరోధాలవుతున్నాయి. నిజమైన పోటీని, వినియోగదారుల ఎంపిక స్వేచ్ఛని, అభివృద్ధిని అణగదొక్కుతున్నాయి.

యువతకు ప్రభుత్వం ఉద్యోగాలనిస్తుందనే భ్రమను రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వం చేయాల్సిన నిజమైన పని, వ్యక్తులు చేయలేని సమాజం ఉమ్మడి అవసరాలను తీర్చటం. ఉమ్మడి వస్తువులు, సేవలను అందించటానికి ప్రజల తీర్పు ద్వారా ప్రభుత్వాలు ఎన్నికవుతాయి. ఆ బాధ్యతను నెరవేర్చటం మేరకు ప్రభుత్వం ఉద్యోగులను నియమించుకోవటం అవసరం. అంతవరకు మాత్రమే. మన పన్ను–జీడీపీ నిష్పత్తి 18శాతానికి కాస్త ఎక్కువ కాగా, మన ప్రభుత్వాలు సుమారు 3.2శాతం ఉద్యోగులను నియమించుకుంటున్నాయి. ప్రభుత్వాలు మరింత మెరుగ్గా శిక్షణనివ్వాలి, ఎక్కువమందిని నియమించుకోవాలి, చట్టబద్ధపాలన, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలను మరింత సమర్థంగా ప్రజలకు అందించాలి. విద్యలో బడిఈడు పిల్లల సంఖ్య తగ్గుతోంది. అత్యధిక రాష్ట్రాల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుండగా ఇంకా ఎక్కువమంది ఉపాధ్యాయులను నియమించుకోవటం మూర్ఖత్వమవుతుంది. దానికి బదులు, విద్యార్థుల అవగాహన, నైపుణ్యాలు పెరగటం మీద మనం దృష్టి సారించాలి. మనకు ప్రభుత్వంలో చాలామంది గుమాస్తాలు, బంట్రోతులు, డ్రైవర్లు ఉన్నారు; వాళ్లలో అత్యధికులు పన్నుల డబ్బు నుంచి తీసుకుంటున్న జీతాలకు తగ్గ సేవలు అందించటం లేదు. వాళ్ల బాస్‌ల అవసరాలు, జీవనశైలి కోసం మాత్రమే ఉపయోగపడుతున్నారు. మనం ప్రభుత్వాన్ని పునర్నిర్మించాలి తప్ప గుడ్డిగా విస్తరించి దివాలా తీయించకూడదు.

ఒక దేశంగా మన శక్తిసామర్థ్యాలు మొత్తాన్నీ అభివృద్ధిని పెంచటం, నిజమైన ఉద్యోగాలను సృష్టించటం మీద కేంద్రీకరించాలి. విద్య, నైపుణ్యాలు, మౌలిక వసతులు, చట్టబద్ధపాలన, ఆరోగ్యం, ఆర్థిక ప్రగతి, ఉపాధిని సృష్టించటం మన లక్ష్యాలు కావాలి. అప్పుడు మాత్రమే పనిచేసే జనాభాపరంగా మనకున్న ఆర్థిక సానుకూలత పేదరికాన్ని అంతం చేయటానికి, అభివృద్ధిని పెంచటానికి తోడ్పడుతుంది. లేకుంటే, అక్కడక్కడా అభివృద్ధి వెలుగులు తప్ప, దేశం నిరంతర పేదరికం చీకట్లో చిక్కుకుపోయే ప్రమాదం ఉంది.

• డాక్టర్ జయప్రకాష్ నారాయణ్
లోక్‌సత్తా వ్యవస్థాపకులు


'మరో గ్రంథాలయ ఉద్యమం' సదస్సు

మరో గ్రంథాలయ ఉద్యమం రెండవ మహాసభ హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో నేడు ఉదయం 10 గంటల నుండి జరుగుతుంది. 'చరిత్రలోకి నడిచిన గ్రంథాలయాల వ్యవస్థ', 'డిజిటల్ కాలంలో గ్రంథాలయాల అభివృద్ధి– మన కర్తవ్యాలు', 'తెలంగాణలో నడుస్తున్న వివిధ గ్రంథాలయ ప్రయోగాలు', 'ఇళ్లలో ఊళ్లలో స్కూళ్లలో గ్రంథాలయాల అభివృద్ధి' అనే అంశాలమీద ఈ సదస్సులో చర్చలు జరుగుతాయి. కె.శివారెడ్డి, భూమన్, వేదకుమార్, వాడ్రేవు చినవీరభద్రుడు, గుడిపాటి, కవి యాకూబ్, పెద్దింటి అశోక్ కుమార్, సెట్టిబాబా, సంగిశెట్టి శ్రీనివాస్, వొమ్మిరమేష్, సజయ, వి.ఆర్. శర్మ, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, బుద్ధి యజ్ఞమూర్తి, బండారు విజయ, యంపీ రామిరెడ్డి, అన్నవరం దేవేందర్, దేశరాజు, జిఎస్ చలం, ఎస్ కాత్యాయని, బమ్మిడి జగదీశ్వరరావు, ఆశారాజు, నాగసూరి వేణుగోపాల్, చొక్కాపు వెంకటరమణ, కాసుల రవికుమార్, ఆస్కా శ్రీనివాస్, హరిత, గరిపెల్ల అశోక్, కె. శాంతారావు, కొసరాజు సురేష్, మంచికంటి, వెంకటకృష్ణ, దశరథ్, సంజీవ్ తదితరులు పాల్గొంటారు.

– నిర్వహణ కమిటీ

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా
ఎడిటోపేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు–70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500033.
మెయిల్: editpage@andhrajyothy.com

కొంచెం చేదు.. కొంచెం తీపి..



హనుమకొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్దగా నిధుల కేటాయింపులు జరగలేదు. ఉమ్మడి జిల్లా ప్రజలు ఆశించిన మేరకు నిధుల వరదలేవీ పారలేదు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో 2024-25 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మిశ్రమ స్పందన లభిస్తోంది. వరంగల్ గీసుగొండలో నిర్మాణంలో ఉన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ కాస్త ఊరటనిచ్చింది. రాష్ట్రంలో రెండు లెదర్ పార్క్‌లను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. ఇందులో ఒకటి జనగామ జిల్లాలో ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఐటీ పరిశ్రమలను ద్వితీయ, తృతీయ నగరాలకు విస్తరించనున్నట్టు పేర్కొన్న దృష్ట్యా ఉమ్మడి వరంగల్ జిల్లాకు కొంత మేలు జరగవచ్చు. రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నట్టు చేసిన ప్రకటనతో అన్నదాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించినట్టు రైతు బంధును రూ.15వేలకు పెంచనున్న ప్రకటనతో కూడా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రూ.500కు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్‌తో సహా ఆరు గ్యారెంటీల అమలుకు అనుకున్నట్టుగానే బడ్జెట్‌లో భారీగా నిధుల ప్రతిపాదన చేశారు. నీటిపారుదల రంగానికి పెద్దపీట వేసినా కాళేశ్వరం, దేవాదుల, ఎస్ఆర్ఎస్‌పీ ప్రాజెక్టులకు ఆశించిన మేరకు నిధుల ప్రస్తావన లేదు. మొత్తం మీద బడ్జెట్ పట్ల ప్రజల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది.

మెగా టెక్స్‌టైల్

వరంగల్ గీసుగొండలో నిర్మాణంలో ఉన్న కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్ మరింతగా అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్ర నిధులతో పాటు పీఎం మిత్ర నిధులను ఇందు కోసం పూర్తిస్థాయిలో వినియోగిస్తామన్నారు. దీంతో వరంగల్ జిల్లా ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. రానున్న రోజుల్లో పెద్ద మొత్తంలో నిధులు మంజూరై పార్క్ పనులు త్వరితగతిన పూర్తికాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆట్టహాసంగా మెగాటెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటుచేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. పార్క్‌లో యూనిట్ల స్థాపనకు అవసరమైన ప్రాతిపదిక సౌకర్యాల కల్పనకు నిధులను ఇవ్వలేదు. గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన రూ.160కోట్లు ఏమూలకు సరిపోలేదు.

రెండు లెదర్ పార్క్‌లు

మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌లో లెదర్ పార్క్‌ల ఏర్పాటును ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో త్వరలో రెండు లెదర్ పార్క్‌లను ఏర్పాటు చేయబోతున్నట్టు పేర్కొన్నారు. ఇందులో ఒకటి జనగామ జిల్లాలో ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఈ జిల్లాలో మెగా లెదర్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్టు గత ఐటీ పరిశ్రమల మంత్రి కేటీఆర్ 2016లో అసెంబ్లీలో స్వయంగా ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తోలు ఉత్పత్తులకు మంచి అవకాశం ఉంది. ముఖ్యంగా జనగామ జిల్లాలో చర్మకారులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ దృష్ట్యా ఇక్కడ లెదర్ పార్క్ ఏర్పాటుకు గతంలోనే సన్నాహాలు జరిగాయి. ఇప్పుడు పూర్తిస్థాయిలో సాకారం అయ్యే అవకాశం ఉంది. బడ్జెట్‌లో పరిశ్రమల శాఖకు రూ.2,543 కోట్లను ప్రతిపాదించారు.

- కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి హామీ
- లెదర్ పార్క్‌ల ఏర్పాటుతో జనగామ జిల్లాకు లబ్ధి
- రూ.2లక్షల రుణమాఫీతో రైతుల్లో ఆనందం
- రైతు బంధు రూ.15వేలకు పెంపుతో ఊరట
- ఐటీ పరిశ్రమలకు ఊతంతో ఐటీ పార్క్‌కు మహర్దశ

బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లాలో కొన్నింటికే నిధులు

తమ ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ ఇతర ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. వరంగల్ పాత సెంట్రల్ జైలు స్థలంలో రూ.11వేల కోట్లతో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనుల సత్వర పూర్తికి బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధుల ప్రస్తావన లేదు. సెంట్రల్ జైలు పునర్నిర్మాణ ప్రతిపాదన కూడా చేయలేదు. మామునూరు విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయనునట్టు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించినా ఆమేరకు నిధుల కేటాయింపు జరగలేదు. మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఊసేలేదు. కాళోజీ కళాక్షేత్రం, ఔటర్ రింగ్ రోడ్డు, కాకతీయ విశ్వవిద్యాలయం తదితర వాటికి నిధుల ప్రతిపాదనలు బడ్జెట్‌లో కానరాలేదు.

వీటి ఊసే లేదు..

ఐటీ పరిశ్రమలు

ఐటీ పరిశ్రమ హైదరాబాద్‌కు పరిమితం కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నరాలకు విస్తరించేందుకు ప్రణాళికలను రచిస్తున్నట్టు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అత్యంత అధునాతనమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా ఐటీ రంగంలో నైపుణ్యం మరింత వృద్ధి చెందేలా తమ ప్రభుత్వం నూతన విధానాన్ని రూపొందిస్తున్నట్టు మంత్రి భట్టి ప్రకటించారు. దీనివల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా ఐటీ పరిశ్రమల స్థాపనకు మార్గం సుగమం

మిగతా 8వ పేజీలో

విద్యారంగానికి అరకొర నిధులే..

వరంగల్ సిటీ, ఫిబ్రవరి 10: కొత్త ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి బాటలు వేస్తుందనే ఆశలు బడ్జెట్ కేటాయింపుతో ఆవిరైనట్లు విద్యారంగ నిపుణులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన కాంగ్రెస్ పార్టీ.. శుక్రవారం ప్రకటించిన బడ్జెట్‌లో 7.75శాతం అంటే కేటాయింపుల్లో సగానికే నిధుల కేటాయింపుతో పరిమితమైంది. రాష్ట్రంలోని 26వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్వహణకు ఎలాంటి నిధులు కేటాయించపోవడంపై ఉపాధ్యాయులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అయితే రాష్ట్రంలో రూ.500కోట్లతో కొత్తగా ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించడం ప్రభుత్వ విద్యారంగంలో కార్పొరేట్ స్థాయి బోధనకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం 2023-24 బడ్జెట్‌లో రూ.19,093కోట్లు (బడ్జెట్‌లో 6.5శాతం) కేటాయిస్తే, ప్రస్తుతం బడ్జెట్‌లో రూ.21,389కోట్లు (7.75 శాతం)నిధులను కేటాయించింది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం రూ.3వేల కోట్లు కోరగా, అందుకోసం రూ.500కోట్లు మాత్రమే నిధులు కేటాయించడంతో రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధి కుంటుపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పది రోజుల్లో పారిశుధ్య సేవలు మెరుగవ్వాలి

- ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా



సమావేశంలో బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), ఫిబ్రవరి 10: రానున్న పది రోజుల్లో నగరంలో పారిశుధ్య సేవలు మెరుగవ్వాలని జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా బల్దియా అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండలోని బల్దియా ప్రధాన కార్యాలయంలో అధికారులతో ఆమె సమీక్ష జరిపారు. పారిశుధ్య సేవలు, పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా తదితర అంశాలను సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. ప్రతి డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మేడారం జాతరకు వెళ్లే పారిశుధ్య కార్మికులు సమాచారాన్ని రూపొందించాలని, 50 ఏళ్లకు పైబడి, ఆరోగ్య సమస్యలతో ఉన్న కార్మికులను మినహాయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు అనిసూర్ రశీద్, రవీందర్ యాదవ్, సీఎంహెచ్‌వో డాక్టరు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ సమాచార నమోదు పక్కాగా జరగాలి

అభయహస్తం గృహలక్ష్మి గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల సమాచార నమోదు పక్కాగా జరగాలని జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండలోని జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో మెప్మా, అంగన్‌వాడీలతోపాటు బల్దియా శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. సమాచార నమోదు విషయంలో దిశా, నిర్దేశం చేశారు. గ్యాస్ సిలిండర్ సమాచార సేకరణలో గతంలో తప్పిదాలు జరిగాయన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఒకే రోజులో వీటి సవరణ పూర్తి చేయాలని ఆదేశించిన మేరకు శనివారం చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తం నగరంలోని 66 డివిజన్లలో క్షేత్రస్థాయి పరిశీలనలు జరిపి నమోదు ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కాగా, వరంగల్‌లోని సీఆర్‌సీ భవన్‌లో గ్యాస్ సమాచార నమోదు తీరును ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మరికొన్ని కేంద్రాలను ఆమె సందర్శించి సమాచార నమోదుపై సిబ్బందికి సూచనలు చేశారు.

తాటికొండ దారెటు..?



- కాంగ్రెస్‌లో చేరేందుకు రాజయ్య తీవ్రంగా ప్రయత్నాలు
- అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ ఢిల్లీ నేతలు
- పార్టీలో చేర్చుకోవద్దంటూ స్థానికంగా నిరసనలు
- రాజీనామా విషయంలో తొందరపడ్డారా..? అని జోరుగా చర్చ

సీఐలు, ఎస్ఐల బదిలీలు

- 9మంది ఇన్‌స్పెక్టర్లు, 10 మంది ఎస్ఐలకు స్థానచలనం
- ఉత్తర్వులు జారీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

మేడిగడ్డకు సీఎం రేవంత్‌రెడ్డి

- 13వ తేదీన ఎమ్మెల్యేలతో కలిసి బ్యారేజీ పరిశీలన
- అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి
- అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాళేశ్వరం అవినీతిపై దృష్టి
- ప్రజల్లోకి బీఆర్ఎస్ అవినీతిని తీసుకెళ్లేలా కాంగ్రెస్ వ్యూహం



వరంగల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 13న మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తున్నట్లుగా ప్రకటించారు. ఈ మేరకు సీఎం అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వెళుతున్నట్లు ప్రకటించారు. దీంతో సీఎం, ఎమ్మెల్యేల పర్యటనల నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా మేడిగడ్డ పర్యటనకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అయితే బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా మేడిగడ్డకు రావాలని సీఎం ఆహ్వానించారు.

బాధ్యులపై సర్కారు కొరడా

గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అక్రమాలపై కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ 20వ పిల్లర్ కుంగిపోయింది. నాణ్యత లోపంతోనే బ్యారేజీ కుంగిందని, తాము అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. స్వయంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సైతం గత ఏడాది నవంబరు 2వ తేదీన బ్యారేజీ పరిశీలించారు. డిసెంబరు 7న కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టిపెట్టారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోని లోపాలతో పాటు బాధ్యులను గుర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారుల బృందం నెల రోజులు వివిధ ప్రాంతాల్లో తనిఖీలు, ఫైల్స్ స్వాధీనం, ఇంజనీర్ల విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో భారీ అక్రమాలు జరిగినట్లుగా, నాణ్యత లోపంతో పాటు డిజైన్ లోపం ఉన్నట్లుగా గుర్తించారు. దీంతో సాగునీటి శాఖ ఈఎన్‌సీ (జనరల్) మురళీధర్‌ను రాజీనామా చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రామగుండం ఈఎన్‌సీ, కాళేశ్వరం ఇన్‌చార్జి నల్లా వెంకటేశ్వర్లను పదవిని తొలిగించింది.

బీఆర్ఎస్ అవినీతిని ఎండగట్టేలా..

మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోడంపై అప్పటి కేసీఆర్ ప్రభుత్వంలో బాధ్యులు ఎవరనేదానిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. మేడిగడ్డ బ్యారేజీలోని లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డిసెంబరు 11వ తేదీన భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టు మొత్తం తమకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆతరువాత డిసెంబరు 16వ తేదీన శాసన మండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని ప్రకటించారు. డిసెంబరు 17వ తేదీన నీటిపారుదలశాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపైన, మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి గల కారణాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డిసెంబరు 18వ తేదీన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్లు మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, బి.నాగేంద్రతో పాటు ఎల్అండ్‌టీ కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ దేశాయ్ తదితరులతో మేడిగడ్డపై సమీక్ష నిర్వహించారు. కుంగిన మేడిగడ్డ బ్యారేజీని ఎల్అండ్‌టీ కంపెనీ పునరుద్ధరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒత్తిడి తెచ్చారు. ఆ తరువాత డిసెంబరు 29వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిల బృందం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించింది. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగస్వామ్యమైన ఈఎన్‌సీలు మురళీధర్, నల్ల వెంకటేశ్వర్లుతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇప్పించారు. మీడియాతో పాటు మంత్రుల బృందం పర్యటనతో ప్రజల్లో మేడిగడ్డ బ్యారేజీ కుంగటంపై ఆసక్తి కలిగింది. అయితే తాజాగా స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 13వ తేదీన ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ బ్యారేజీని పరిశీలిస్తామని, అసెంబ్లీ నుంచే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. కాగా, మొత్తానికి మేడిగడ్డ బ్యారేజీలో జరిగిన అవినీతి ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం, ఎమ్మెల్యేల పర్యటన నేపథ్యంలో మేడిగడ్డ వద్ద భారీ భద్రత ఏర్పాట్లకు డీజీపీ నుంచి పోలీసులకు ఆదేశాలు అందాయి.

ఇక ఏసీపీల వంతు..

- డివిజన్ పోలీసు అధికారుల బదిలీకి రంగం సిద్ధం
- ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వచ్చే అవకాశం?
- పోస్టింగ్‌ల కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు
- సీఐల బదిలీల్లో నేతల చేతివాటంపై విమర్శలు
- ఏసీపీల బదిలీల్లో పారదర్శకత ఉండేనా..?



హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 10: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)ల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఇటీవల పెద్ద ఎత్తున ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరిగాక ఏసీపీల బదిలీలపై ఉన్నతాధికారులు దృష్టిసారించారు. ఒకటి, రోజుల్లో బదిలీలు, పోస్టింగ్‌ల జాబితా బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు నెల రోజులుగా కమిషనరేట్ పరిధిలోని 9 పోలీసు డివిజన్‌లతో పాటు 9 వివిధ పోలీసు విభాగాలకు ఏసీపీ స్థాయి పోలీసు అధికారులను నియమించేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ క్రమంలో కొందరు ఏసీపీలు తమ గాడ్‌ఫాదర్ల చుట్టూ పదక్షిణలు చేస్తుండగా, మరి కొందరు ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నారు. కొందరు అధికారులు ఎమ్మెల్యేల నుంచి సిఫారసు లెటర్లు తీసుకుని డీజీపీ కార్యాలయానికి పంపించి ఒక అడుగు ముందుగానే ఉన్నట్టు తెలుస్తోంది. ఎవరికి వారు ఎత్తుకు పైఎత్తులతో పోస్టింగ్‌లు పొందేందుకు చాపకింద నీరులా పావులు కదుపుతున్నారు. కమిషనరేట్ నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లకుండా ఇక్కడే పోస్టింగ్ పొంది తిష్టవేసుకుని ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంకా కొందరు ఇక్కడ గతంలో చేసిన అనుభవంతో ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ ఖర్చీఫ్ వేసి ఏసీపీ పోస్టింగ్ కొట్టేందుకు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.

ఏసీపీ కార్యాలయాలు

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల పరిధిలో 18 ఏసీపీ కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో లా అండ్ ఆర్డర్‌తో పాటు వివిధ విభాగాలు సీపీ పరిధిలో పని చేస్తాయి. హనుమకొండ, వరంగల్, కాజీపేట, నర్సంపేట, పరకాల, మామునూరు, వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, వరంగల్ ట్రాఫిక్ పోలీసు డివిజన్‌లతో పాటు ఎస్‌బీ -1, ఎస్‌బీ - 2, టాస్క్‌ఫోర్స్, సీసీఎస్, సీసీఆర్‌బీ, సైబర్‌క్రైం, వర్టికల్స్, నార్కోటిక్స్ విభాగాలు ఉన్నాయి. ఒక్కో విభాగానికి ఒక ఏసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణలో అక్కడి సిబ్బంది విధులు నిర్వర్తిస్తారు. కానీ వివిధ విభాగాలు, పొరుగు జిల్లాలలో పని చేస్తున్న ఏసీపీ స్థాయి అధికారులు ఇక్కడి పోస్టింగ్‌లపై కన్నేశారు.

పారదర్శకత ఉండేనా..

ఏసీపీల బదిలీలు పారదర్శకంగా జరిగేనా? అనే అనుమానాలు పోలీసు వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల జరిగిన సీఐల పోస్టింగ్‌లలో కొందరు ఎమ్మెల్యేలు తమకు అనుకూలంగా ఉండే అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చుకున్నట్టు సమాచారం. మరికొందరు ఎమ్మెల్యేలు ఏమి ఆశించకుండా పోస్టింగ్‌లు ఇప్పించగా, వారి అనుచరులు మాత్ర అనుచరగణం చేతివాటం చూపినట్టు తెలుస్తోంది. కాగా ఇన్‌స్పెక్టర్లు, ఏసీపీ పోస్టింగ్‌లలో ఓ ఆర్ఐ (రిజర్వ్ ఇన్‌స్పెక్టర్), ఓ ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ చక్రం తిప్పుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

పోటాపోటీ

కమిషనరేట్ పరిధిలోని కొన్ని పోలీసు డివిజన్ పోస్టులకు భలే గిరాకీ నెలకొంది. అక్కడ పనిచేస్తే దండిగా డబ్బులు దండుకోవచ్చని, పాత పరిచయాలతో నాలుగు రాళ్ల వెనకేసుకోవచ్చని నేతల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. కొందరు డబ్బులు చెల్లించి పోస్టింగ్‌లు భర్తీ చేసుకోగా, మరి కొందరు మీ కోసమే పని చేస్తామనే హామీతో సిఫారసు లెటర్లు పొందినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా హనుమకొండ, వరంగల్, నర్సంపేట, పరకాల, కాజీపేట ఏసీపీ పోస్టులకు తీవ్ర పోటీ నెలకొంది. వెస్ట్ జోన్‌లో పని చేస్తున్న ఓ అధికారి హనుమకొండకు, ఈస్ట్‌జోన్‌లో పని చేస్తున్న ఓ అధికారి వరంగల్‌కు, సెంట్రల్‌జోన్‌లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు నర్సంపేట, పరకాలకు తీవ్ర పోటీ పడుతున్నట్టు సమాచారం. ఇంకా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు ఒకరు సెంట్రల్‌జోన్‌లోని కాజీపేటకు, హైదరాబాద్‌లో ఉన్న అధికారి ట్రాఫిక్ విభాగానికి వచ్చేందుకు పావులు కదుపుతున్నారు. కాగా, ఒక్క ఏసీపీ పోస్టుకు రూ. 10 నుంచి 20లక్షల వరకు పలుకుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆరుగురు అధికారులు ప్రజాప్రతినిధుల నుంచి సిఫారసు లెటర్లు పొంది సీపీ కార్యాలయం నుంచి డీజీపీ కార్యాలయానికి పంపించినట్టు తెలుస్తోంది.

A VI ANAND FANTASY
From the Director of

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ముక్త 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్సెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
బికాస్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎస్2 సోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

వరంగల్		
రాధిక ఎ/సి - వరంగల్	మురళి డీలక్స్ - జమ్మికుంట	మల్లీశ్వరి - తిరుమలగిరి
ఎస్2 - వరంగల్	శ్రీరాజరాజేశ్వర - వేములవాడ	వెంకటేశ్వర - నకిరేకల్
అమృత 70 - హన్మకొండ	**నిజామాబాద్**	సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ	విజయ్ - నిజామాబాద్	మనోజ్ 70 - దేవరకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్	గీతా - నిజామాబాద్	అచ్చిరెడ్డి - హాలియా
దేవి - జనగాం	వేణుమాల్ - నిజామాబాద్	సుజన70 - చిట్యాల
జయశ్రీ - నర్సంపేట్	సినిమాస్ - ఆర్మూరు	**ఆదిలాబాద్**
ఊర్వశి - భూపాలపల్లి	వి. శాంతి - కామారెడ్డి	మహేశ్వరి - ఆదిలాబాద్
జయా డీలక్స్ - పరకాల	వెంకటేశ్వర - బోధన్	జెమిని - మంచిర్యాల
MRR అశ్విని - తొర్రూరు	మహేశ్వరి - బాన్సువాడ	తిరుమల - నిర్మల్
లక్ష్మీ ఎ/సి - మరిపెడ	**మహబూబ్‌నగర్**	బాలాజీ - బెల్లంపల్లి
ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	**మెదక్**
శ్రీ తిరుమల - ఖమ్మం	వెంకటేశ్వర- మహబూబ్‌నగర్	సినీమ్యాక్స్ - మెదక్
పూర్ణ - కొత్తగూడెం	రామకృష్ణ - షాద్‌నగర్	వెంకటేశ్వర - సిద్దిపేట
సాయి బాలాజీ - సత్తుపల్లి	శ్రీరామ70- వనపర్తి	నటరాజ్ - సంగారెడ్డి
సత్యభాస్కర్- మణుగూరు	మల్టిప్లెక్స్- గద్వాల్	జ్యోతి - సదాశివపేట్
కళాంజలి - ఇల్లందు	మనోహర్70 - నారాయణపేట్	మోహన్ - జహీరాబాద్
శాంతి ఎ/సి - మధిర	శ్రీ సాయిరాం - అచ్చంపేట్	సంతోష్ ఎ/సి - గజ్వేల్
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట	రవి 70 - నాగర్‌కర్నూలు	**రంగారెడ్డి**
కరీంనగర్	పరమేశ్వరి - కొత్తకోట	సినీమ్యాక్స్ - వికారాబాద్
సాయికృష్ణ - కరీంనగర్	అశోక 70 - కల్వకుర్తి	శ్రీ తిరుమల- తాండూరు
ప్రతిమ - కరీంనగర్	శివసాయి ఎ/సి - ఐజా	శ్రీభవాని ఎ/సి - పరిగి
శ్రీనివాస - కరీంనగర్	వెంకటేశ్వర - ఆమనగల్	వెంకటేశ్వర - చేవెళ్ళ
శ్రీనివాస - గోదావరిఖని	దేవి70ఎంఎం- జడ్చర్ల	**రాయచూర్**
బాలాజీ - జగిత్యాల	**నల్గొండ**	పూర్ణిమ - రాయచూర్
విమల్ ఎ/సి - సిరిసిల్ల	నటరాజ్ - నల్గొండ	మురళీ - రాయచూర్
సంగీత ఎ/సి - పెద్దపల్లి	వెంకటేశ్వర - మిర్యాలగూడ	కనకదుర్గ - గంగావతి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్	విట్రోప్ సినీప్లెక్స్- మిర్యాలగూడ	కొరవి సంగమేశ్వర - సింధనూర్
SR శ్రీనివాస - మంథని	నవ్య ఎ/సి - సూర్యపేట	అపర్ణ 70ఎంఎం- మాన్వి
లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి	తిరుమల - సూర్యపేట	మరియు మీ అభిమాన థియేటర్లలో
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల	GHR కాంప్లెక్స్ - కోదాడ	
అన్నపూర్ణ - హుజూరాబాద్	విష్ణురామ్ సినిమాస్ - కోదాడ	
	వసుంధర - భువనగిరి	

BLASTING BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర : 150/- 100/-) 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర : 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ (టికెట్ ధర : 200/-) 8.00,9.00,11.00,12.00,2.00,5.00,5.20,8.00,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.00,12.50,4.10,6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి (టికెట్ ధర : 295/- 350/-) 9.30,12.45,3.55,7.05,10.15	నెక్సెస్ సత్య - కవాడిగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.00,3.40,4.20,7.40,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.40,4.10,4.40,7.30,10.50	సినిమాస్ - చందానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి (టికెట్ ధర : 200/- 250/-) 9.50,12.05,1.00,2.50,4.20,7.00,7.40,10.20,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి (టికెట్ ధర : 200/- 250/-) 9.45,1.05,4.25,7.45,11.05	లక్ష్మీనరసింహ - మియాపూర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.10,4.30,7.50,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.10,4.30,7.50,11.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.20,4.00,4.40,7.20,10.40	మంత్రామాల్- అత్తాపూర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.10,4.25,7.45,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి (టికెట్ ధర : 200/- 250/-) 10.15,1.20,4.30,7.35,10.45
గలేరియా - పంజాగుట్ట (టికెట్ ధర : 200/- 250/-) 10.05,12.05,1.25,4.10,7.00,7.40,11.00	సుధా - శాలిబండ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.05	మూవీటైమ్ - అమీర్‌పేట (టికెట్ ధర : 200/- 250/-) 10.10,1.00,4.00,7.00,10.30
బికాస్ - హైటెక్‌సిటీ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.10,4.30,7.50,11.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.10,4.30,7.50,11.10	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి (టికెట్ ధర : 200/- 250/-) 11.00,2.00,5.00,8.00,11.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.20,3.50,7.10,7.40,10.30,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట (టికెట్ ధర : 250/- 300/-) 10.15,1.20,4.30,7.35,10.40	ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.10,1.00,4.00,7.00,10.30
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.20,3.50,4.40,7.10,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం (టికెట్ ధర : 200/- 250/-) 10.20,1.25,4.30,7.40,10.45	టివోలి - సికింద్రాబాద్ (టికెట్ ధర : 200/-) 10.20,1.25,4.30,7.40,10.50
ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి (టికెట్ ధర : 200/- 250/-) 10.05,12.25,4.05,7.40,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి (టికెట్ ధర : 200/- 250/-) 10.20,1.25,4.30,7.35,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ (టికెట్ ధర : 200/- 295/-) 10.10,1.10,4.20,7.35,10.45
అట్రియమ్ - గచ్చిబౌలి (టికెట్ ధర : 200/- 250/-) 10.05,12.25,4.10,7.40,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ (టికెట్ ధర : 175/- 110/-) 10.10,1.15,4.20,7.25,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 11.00,2.15,6.00,9.15
ఎస్2 సోమ - మల్లాపూర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.05,1.25,4.05,7.40,11.00	ఏషియన్ రాధిక - కాప్రా (టికెట్ ధర : 200/- 250/-) 10.20,1.25,4.30,7.35,10.40	షా షహెన్‌షా - చింతల్ (టికెట్ ధర : 175/- 110/-) 11.15,2.30,6.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ (టికెట్ ధర : 200/- 250/-) 10.10,1.20,3.00,4.10,7.30,10.00,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.25,1.30,4.30,7.35,10.45	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 11.15,2.40,6.15,9.40
ఎం.పి మాల్ - కాచిగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.40,4.00,7.20,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి (టికెట్ ధర : 200/- 250/-) 10.15,1.20,4.25,7.30,10.40	మూవీమ్యాక్స్ - మౌలాలి (టికెట్ ధర : 200/- 250/-) 9.00,12.15,3.30,6.45,10.00,
		జె.పి.సినిమాస్ - చందానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.10,1.15,4.20,7.25,10.30

భ్రమరాంబ - కూకట్‌పల్లి 2.30,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	విమల్ 70 - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70 ఎ/సి - [illegible] (టికెట్ ధర : 110/- 80/- 50/-) 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - తూప్రాన్ (టికెట్ ధర : 110/- 80/- 50/-) 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.30,6.15,9.15	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	ముకుంద్ 70 - మేడ్చల్ (టికెట్ ధర : 110/- 80/- 50/-) 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.15,6.15,9.15	BR హైటెక్ 70 - మాదాపూర్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 ఎంఎం - మహేశ్వరం (టికెట్ ధర : 110/- 80/- 50/-) 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.15,6.15,9.15	స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ (టికెట్ ధర : 150/- 100/- 50/-) 11.00,2.15,6.00,9.15	శివరంజని 70 - ఇస్నాపూర్ (టికెట్ ధర : 110/- 80/- 50/-) 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి 70 ఎంఎం - ఇసిఐఎల్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00
ముక్త 70 ఎ/సి - వనస్థలిపురం (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.15,6.15,9.15	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ (టికెట్ ధర : 110/- 80/- 50/-) 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచంపల్లి 11.30,2.30,6.30,9.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	SV సినీస్క్వేర్ 70 ఎంఎం - [illegible] (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVC సంగీత 70 - ఆర్.సి.పురం (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	అలంకార్ (ప్రశాంత్) - లంగర్‌హౌస్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.15,9.15	వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00
		విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00	శిల్పిసినిమాస్ - [illegible] 11.00,2.00,6.00,9.00
			యాకుత్‌పుర - యాకుత్‌మహల్ 11.00,2.00,6.00,9.00

వరంగల్			
రాధిక ఎ/సి - వరంగల్	లక్ష్మీ ఎ/సి - కల్లూరు	సత్యలక్ష్మి 70 - అచ్చంపేట్	శ్రీనివాస 70 - మంచిర్యాల
జెమిని 70 - వరంగల్	నరసింహ 70 - ఎన్కూర్	శ్రీరమణ - నాగర్‌కర్నూలు	నారాయణ - నిర్మల్
ఎస్2 - వరంగల్	**కరీంనగర్**	భవాని 70 - కొత్తకోట	రామకృష్ణ - బెల్లంపల్లి
అశోక్ 70 - హన్మకొండ	శివ - కరీంనగర్	పార్థసారథి - కల్వకుర్తి	వెంకటేశ్వర - కాగజ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ	శ్రీనివాస - కరీంనగర్	శ్రీయాదవ్ ఎ/సి - ఐజా	వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
ముకుంద్ - మహబూబాబాద్	ప్రతిమ - కరీంనగర్	వెంకటరమణ - మక్తల్	శ్రీనివాస - చెన్నూర్
స్వర్ణ క.మం. - జనగాం	ఊర్వశి - గోదావరిఖని	లక్ష్మీ ఎ/సి - కోస్గి	తిరుమల - [illegible]
భవాని 70 - కాజీపేట్	శ్రీరామ 70 - జగిత్యాల	వెంకటేశ్వర - పెబ్బేరు	మహానంది - లక్సెట్టిపేట్
జయశ్రీ - నర్సంపేట్	శ్రీనివాస - జగిత్యాల	[illegible]	రాఘవేంద్ర - జన్నారం
ఊర్వశి - భూపాలపల్లి	శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి	శ్రీనివాస - జడ్చర్ల	**మెదక్**
కాకతీయ 70- పరకాల	సాయికృష్ణ - మెట్‌పల్లి	వెంకటేశ్వర - కొల్లాపూర్	సాయిదత్త 70 - మెదక్
రామకృష్ణ - తొర్రూర్	లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల	రాఘవేంద్ర - దేవరకద్ర	బాలాజీ - సిద్దిపేట
లక్ష్మీ ఎ/సి - మరిపెడ	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	వెంకటేశ్వర - ఆమనగల్	సితార - సంగారెడ్డి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘనపూర్	శివరామకృష్ణ - వేములవాడ	శ్రీనివాస - కడ్తాల్	మహేశ్వరి - సదాశివపేట్
బాలాజీ ఎ/సి - ములుగు	నటరాజ్ - హుజూరాబాద్	**నల్గొండ**	మహేశ్వరి - జహీరాబాద్
వివికె మూవీమ్యాక్స్ - చేర్యాల	VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్	తిరుమల - నల్గొండ	యాదగిరి ఎ/సి - గజ్వేల్
శ్రీలక్ష్మి ఎ/సి - డోర్నకల్	శ్రీనివాస - చొప్పదండి	శ్రీనివాస - మిర్యాలగూడ	సాయి డీలక్స్ - నర్సాపూర్
మహార్‌రంగ - పసర	రామకృష్ణ - ఎల్లారెడ్డిపేట	విట్రోప్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	వెంకటేశ్వర - నారాయణఖేడ్
సూర్య క.మం. - నెక్కొండ	శ్రీరామ 70 - సుల్తానాబాద్	ఈశ్వర్ ఎ/సి - సూర్యపేట	శ్రీనివాస - దుబ్బాక
మోహన్ - కె.సముద్రం	ఎస్ఆర్ సినిమాస్ - మంథని	తిరుమల - సూర్యపేట	లక్ష్మీ - శంకరంపేట
సన్‌సినిమా - [illegible]	శ్రీనివాస - రాజారాంపల్లి	శ్రీనివాస ఎ/సి - కోదాడ	**రంగారెడ్డి**
నారాయణ - హసన్‌పర్తి	విటి సినీస్క్వేర్ - కోహెడ	విష్ణురామ్ ఎ/సి - కోదాడ	శైలజ - వికారాబాద్
భారత్ - వర్ధన్నపేట్	రాజశ్రీ 70 - రాయికల్	జిహెచ్ఆర్ ఎ/సి - కోదాడ	శాంతామహల్ - తాండూరు
తిరుమల 70 - పాలకుర్తి	సారథి 70 - కమలాపూర్	వసుంధర - భువనగిరి	శారద ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - ఏటూరునాగారం	**నిజామాబాద్**	రామకృష్ణ - నకిరేకల్	మణికంఠ - చేవెళ్ళ
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘనపూర్	లలిత మహల్ - నిజామాబాద్	సాయిబాబా - హుజూర్‌నగర్	సాయిబాబా - శంకర్‌పల్లి
ఖమ్మం	వేణు - నిజామాబాద్	మనోజ్ - దేవరకొండ	శ్రీకృష్ణ ఎ/సి - మర్పల్లి
శ్రీనివాస - ఖమ్మం	గీతా - నిజామాబాద్	శ్రీనివాస - చౌటుప్పల్	**రాయచూర్**
మహేశ్వరి - కొత్తగూడెం	ప్రియాడీలక్స్ - కామారెడ్డి	అచ్చిరెడ్డి - హాలియా	పూర్ణిమ - రాయచూర్
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	వెంకటేశ్వర - బోధన్	వీరభద్ర - తిరుమలగిరి	మురళీ 70 - రాయచూర్
బాలాజీ - సత్తుపల్లి	మహేశ్వరి - బాన్సువాడ	లక్ష్మీ ఎ/సి - [illegible]	కనకదుర్గ 70 - గంగావతి
వెంకటేశ్వర - పాల్వంచ	జెఆర్‌మాల్ - ఆర్మూర్	పద్మావతి - దామరచర్ల	కొరవి సంగమేశ్వర - సింధనూర్
సీతారామ - మణుగూరు	బృందావన్ - ఆర్మూర్	వెంకటరమ - నేరేడుచర్ల	మల్లికార్జున 70 - మస్కి
కళాంజలి - ఇల్లందు	పరమేశ్వర - బిచుకుంద	సత్యనారాయణ - చండూర్	శివ 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మీశ్రీనివాస - మధిర	సుదర్శన్ - భీంగల్	విజయలక్ష్మి - నాంపల్లి	[illegible]
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట	వెంకటేశ్వర - పిట్లం	సుజన 70 - చిట్యాల	లక్ష్మీ 70 - దేశాయిక్యాంప్
రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	వెంకటేశ్వర - ధర్పల్లి	వంశీచక్ర - రాజాపేట్	భరత్ 70 - దేవదుర్గ
వాసవి ఎ/సి - వైరా	రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట	వెంకటేశ్వర - వలిగొండ	లక్ష్మీ 70ఎంఎం - కర్టగి
బాలాజీ - దమ్మపేట్	**మహబూబ్‌నగర్**	లక్ష్మీ 70 - యాదగిరిగుట్ట	మారుతి 70 - కుష్టగి
శ్రీదుర్గ - బోనకల్	తిరుమల - మహబూబ్‌నగర్	తారా 70 - మోత్కూర్	రాధిక ఎ/సి - [illegible]
సాయిబాలాజీ - నేలకొండపల్లి	శ్రీనివాస - మహబూబ్‌నగర్	**ఆదిలాబాద్**	ఎస్‌వి టాకీస్ - [illegible]
వెంకటరామ - తల్లాడ	సాయిబాబా - షాద్‌నగర్	నటరాజ్ - ఆదిలాబాద్	ఎవరెస్ట్ 70 - లింగసుగూర్
రుచిత - కారేపల్లి	శ్రీనివాస - వనపర్తి	జెమిని - మంచిర్యాల	శివమూర్తి 70 - సిరివార్
జగదాంబ - వెంకటాపురం	మల్టీప్లెక్స్ - గద్వాల్	పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్	శరణబసవేశ్వర - మస్కి
	మనోహర్ - నారాయణపేట్		

GLOBAL CINEMAS LLP

TRUE LOVE TRUE HIT నేడే చూడండి



(టికెట్ ధర : 110/- 80/- 50/-

సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.50,4.50	ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 1.15,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45,5.45,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 1.10,7.45	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,4.20	ఎస్2 సోమ - మల్లాపూర్ 1.15,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10,10.40	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,4.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 3.50,10.30	సినిమాస్ - బాలానగర్ 2.00,4.20	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.30
నెక్సెస్ సత్య - కవాడిగూడ 1.25,7.25	సినిమాస్ - చందానగర్ 2.00,4.20	ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.35
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.20,10.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 7.30pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,7.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30,7.35	మూవీటైమ్ - అమీర్‌పేట 4.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,4.35,7.20
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.00pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,10.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.50,10.50	ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,6.20
గలేరియా - పంజాగుట్ట 10.00,7.15	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.35,11.10	ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 10.30,4.30
బికాస్ - హైటెక్‌సిటీ 12.40,10.40	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,4.50	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 1.30,7.50	షా షహెన్‌షా - చింతల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.55,7.35	సుధా - శాలిబండ 10.05,7.25	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.00,10.15
		మూవీమ్యాక్స్ - మౌలాలి 4.45,11.15

జెమిని ఎ/సి - వరంగల్	తిరుమల 70ఎంఎం - ఖమ్మం	జెమిని ఎ/సి - మంచిర్యాల
సినిటర్ ఎస్2 ఎ/సి - వరంగల్	గీతా 70 - నిజామాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	వేణు 70 - నిజామాబాద్	తిరుమల 70 - సూర్యాపేట
శ్రీనివాస్ ఎ/సి - కరీంనగర్	సినిమాస్ 70 - ఆర్మూర్	విట్రో సినీప్లెక్స్ ఎ/సి - మిర్యాలగూడ
తిరుమల - మహబూబ్‌నగర్	విష్ణురాం 70ఎంఎం - కోదాడ	మురళీ సినిమాస్ - రాయచూర్
వెంకటేశ్వర 70 - గద్వాల్	జిహెచ్ఆర్ 70ఎంఎం - కోదాడ	

GEETHA FILM DISTRIBUTERS



MUKTA A2 CINEMAS — RAMAKRISHNA GLITTERATI

AMB CINEMAS GACHHIBOWLI	PRASADS MULTIPLEX NTR GARDENS

PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |


Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

MIRAJ CINEMAS: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI

ASIAN CINEMAS: CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR |	AAA CINEMAS AMEERPET
MOVIE TIME PLATINUM CINEMAS: GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR	TIVOLI SECUNDERABAD
INDRA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA	MOVIE MAX AMR MALL - MOULALI

PRIYA THEATRE MALLAPALLI	METRO THEATRE BAHADURPURA	SAI RAJA MUSHEERABAD


వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.55,7.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్		
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25,7.30	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.30,7.35	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.20,2.45,6.20,9.35
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,4.40,7.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.25
సినీ ప్లానెట్ - కొంపల్లి		
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటెదాన్ 11.15,6.00	లక్ష్మీ 70ఎంఎం - కర్మన్‌ఘాట్
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	తారకరామ ఎ/సి - కాచిగూడ 8.00,11.15	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్		మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,6.15
BRహైటెక్ 70 - మాదాపూర్		

జెమిని ఎ/సి - వరంగల్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | గీతా 70 - నిజామాబాద్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్సెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్- అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
బికాస్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	టివోలి - సికింద్రాబాద్
ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎస్2 సోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
		మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్సెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
బికాస్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్2 సోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ		మరియు మీ అభిమాన థియేటర్లలో

BHAVANI FILMS 9848028739

మేడారం జాతరలో నష్టపోయిన వ్యాపారులకు న్యాయం చేస్తాం..

ఎస్పీ హామీ ఇచ్చారు : పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు

మేడారం, ఫిబ్రవరి 10: వనదేవతల గద్దెల ముఖద్వారం వద్ద ఏర్పాటైన దుకాణాలను అధికారులు తొలగించిన ఘటనలో నష్టపోయిన వ్యాపారులకు న్యాయం చేస్తామని ఎస్పీ శబరీశ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు తెలిపారు. ఈ సంఘటన జరిగిన అనంతరం ఎస్పీ తనతో నేరుగా మాట్లాడారని చెప్పారు. గద్దెల ముఖద్వారం వద్ద పలువురు వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేయగా భక్తుల రద్దీ నేపథ్యంలో ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో అదనపు కలెక్టర్ శ్రీజ శుక్రవారం రాత్రి వాటిని ఎక్స్‌కవేటర్ ద్వారా తొలగింపజేసిన విషయం విదితమే. దీనిపై వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపు అక్కడ నిరసనకు దిగారు. అధికారులు దుకాణాలను ధ్వంసం చేశారని, దీంతో నష్టపోయామని మండిపడ్డారు.

ఈ క్రమంలో ఎస్పీ శబరీశ్ తనతో నేరుగా మాట్లాడారని జగ్గారావు తెలిపారు. జరిగిన నష్టాన్ని వెంటనే భర్తీ చేస్తామని చెప్పారని పేర్కొన్నారు. వ్యాపారులు ఈ ఘటనను మరిచిపోయి జాతర విజయవంతానికి కృషి చేయాలని ఎస్పీ కోరారని తెలిపారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ద్వారా నష్ట అంచనాను వేశారని అన్నారు. జాతర సమీపిస్తుండటంతో భక్తుల సౌకర్యాల దృష్ట్యా షాపులను తొలగించినట్టు స్పష్టం చేశారని జగ్గారావు తెలిపారు. అందరి సహకారంతోనే మహాజాతర విజయవంతమవుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారని చెప్పారు.

తాటికొండ దారెటు..?

కాంగ్రెస్‌లో చేరేందుకు రాజయ్య తీవ్రంగా ప్రయత్నాలు ● అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ ఢిల్లీ నేతలు



వరంగల్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కాంగ్రెస్‌లో చేరికకు బ్రేకులు పడుతున్నాయి. రాజయ్యను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దని ఒకవైపు సొంత నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు చేస్తుంటే.. మరోవైపు ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు సైతం రాజయ్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా దాటవేస్తున్నారు. దీంతో రాజయ్య బీఆర్‌ఎస్‌ను వీడే విషయంలో తొందరపడ్డారా? అనే చర్చ జరుగుతోంది.

3న బీఆర్‌ఎస్‌కు రాజీనామా

స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఈనెల 3వ తేదీన బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా ప్రకటించారు. తనకు పార్టీలో గౌరవం లేదని, కొన్నాళ్లుగా పార్టీలో క్షోభ అనుభవించానని ప్రకటించారు. త్వరలోనే ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తానని తెలిపారు. అయితే ఈనెల 10వ తేదీన కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు మీడియాకు లీకులు ఇచ్చారు. దీంతో రాజయ్య శనివారం కాంగ్రెస్‌లో చేరుతారని ఆయన అభిమానులు ఎదురుచూస్తు ఉండిపోయారు. అయితే రాజయ్య కాంగ్రెస్‌లోకి రావడాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎట్టి పరిస్థితుల్లో రాజయ్యను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ పార్టీ శ్రేణులు, ముఖ్యంగా మహిళ కార్యకర్తలు గాంధీభవన్ వద్ద ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేశారు. అయితే ఇవేమీ పట్టించుకోకుండా రాజయ్య శనివారం ఉదయమే ఢిల్లీకి వెళ్లారు. తెలంగాణ ఉద్యమంలో తాను పోషించిన పాత్రతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్‌లో తనకు ఉన్న బలం, బలగంతో కూడిన 30పేజీల నివేదికను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకు పంపించారు. అయితే అక్కడి నుంచి పార్టీలో చేరేందుకు ఎలాంటి పిలుపు రాకపోవటంతో తెలంగాణ భవన్‌లో రాత్రి వరకు ఎదురుచూసినట్లు సమాచారం. ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ.వేణుగోపాల్ అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదని సమాచారం. టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా మాత్రమే పార్టీలోకి రావాలని, సీఎంను కాదని తాము పార్టీలో చేర్చుకోలేమని కాంగ్రెస్ పెద్దలు తమ పీఏల ద్వారా తేల్చి చెప్పినట్టుగా ప్రచారం జరుగుతోంది.

కాగా, రాజయ్య చేరికకు ఓ మంత్రి సీఎం రేవంత్‌రెడ్డిని తొలుత ఒప్పించినట్లుగా సమాచారం. అయితే రాజయ్య రాజీనామాతో నియోజకవర్గంలో వ్యక్తమవుతున్న ఆందోళనలతో సీఎం సైతం వెనక్కి తగ్గినట్లుగా తెలిసింది. దీంతో రాజయ్య కాంగ్రెస్‌లో చేరికకు బ్రేకులు పడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆదివారం మరోసారి ప్రయత్నాలు చేయాలని రాజయ్య నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. పార్టీలో చేర్చుకునేందుకు హామీ ఇచ్చిన మంత్రి సైతం ఫోన్ స్విచ్ఛాఫ్ చేయటంతో రాజకీయంగా రాజయ్య ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే కాంగ్రెస్ నుంచి సరైన హామీ లేకుండా బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి రాజయ్య తొందరపడ్డారనే టాక్ వినబడుతోంది.

సీఐలు, ఎస్‌ఐల బదిలీలు

9మంది ఇన్‌స్పెక్టర్లు, 10 మంది ఎస్‌ఐలకు స్థానచలనం

ఉత్తర్వులు జారీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝూ

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 10: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 9 మంది ఇన్‌స్పెక్టర్లు, 10 మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల తర్వాత తొలి విడతగా మూడు రోజుల కిందట 29 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ కాగా, తాజాగా మరో 9 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ జరిగింది. అయితే కొందరు ఒకే చోట ఎక్కువ కాలం పని చేయడంతో బదిలీ చేయగా, మరికొందరికి బదిలీ అయిన వారి స్థానాల్లో పోస్టింగ్ ఇచ్చారు. పోస్టింగ్ పొందిన వారు ఒకటి, రెండు రోజుల్లో విధుల్లో చేరాలని సీపీ అంబర్ కిశోర్ ఝూ ఆదేశాలు జారీ చేశారు.

సీఐల విభాగంలో..

పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రదేశం
ఎస్.వాసుదేవరావు	కమిషనరేట్	సుబేదారి
ఎం.ఏ షుకూర్	సుబేదారి	సీసీఆర్‌బీ
బి.రాజగోపాల్	కమిషనరేట్	పర్వతగిరి
సీహెచ్.శ్రీధర్	కమిషనరేట్	కేయూసీ
పి.రంజిత్‌రావు	కమిషనరేట్	శాయంపేట
డి.మల్లేశ్	శాయంపేట	మల్టీజోన్ ఐజీ అటాచ్
జి.మహేందర్‌రెడ్డి	వీఆర్	పాలకుర్తి
పి.దయాకర్	కమిషనరేట్	టాస్క్‌ఫోర్స్
ఎ.రాంబాబు	టాస్క్‌ఫోర్స్	మల్టీజోన్ ఐజీ అటాచ్

ఎస్‌ఐల విభాగంలో..

పేరు	ప్రస్తుతం	బదిలీ ప్రదేశం
ఎన్.చెన్నకేశవులు	హనుమకొండ	దేవరుప్పుల
కె.శ్రవన్‌కుమార్	దేవరుప్పుల	వీఆర్
ఎం.సాయిప్రసన్నకుమార్	ఇంతేజార్‌గంజ్	పాలకుర్తి
టి.శ్రీకాంత్	పాలకుర్తి	వీఆర్
వి.సందీప్	హనుమకొండ	రాయపర్తి
డి.విజయ్‌కుమార్	రాయపర్తి	వీఆర్
అయ్యల శ్వేత	గీసుగొండ	తరిగొప్పుల
డి.నరేశ్	తరిగొప్పుల	వీఆర్
బి.హరికృష్ణ	స్టేషన్ ఘన్‌పూర్	పీటీసీ వరంగల్
బి.రవీందర్	పరకాల	వీఆర్

అన్నీ మంచి శకునములే..

నేటి నుంచి శుభముహూర్తాలు

సుబేదారి, ఫిబ్రవరి 10: పెళ్లి మంగళవాయిద్యాలకు మంచిరోజులొచ్చాయి. నెల రోజుల విరామం తర్వాత శుభముహూర్తాలు వచ్చాయి. పుష్యమాసం (శూన్యమాసం) కావడంతో శుభ కార్యక్రమాలు ఇన్ని రోజులు జరగలేదు. శనివారం నుంచి మాఘమాసం ప్రారంభమైంది. దీంతో నేటి (ఆదివారం) నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు అన్ని మంచి రోజులు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేల సంఖ్యలో వివాహాలు జరగనున్నాయి. ఈ నెల 14వ తేదీన వసంత పంచమి ఉండటంతో పెద్ద సంఖ్యలో శుభ కార్యాలకు ముహూర్తాలు ఉన్నాయి.

ఏప్రిల్ 9న ఉగాది తర్వాత ఏప్రిల్ 10 నుంచి 24 వరకు మాత్రమే మంచి రోజులు ఉన్నాయి. ఏప్రిల్ 30 నుంచి జూలై 10వ తేదీ వరకు గురు మూఢమి, శుక్రమూఢమి ఉన్నందున ఈ సారి మే, జూన్ మాసాల్లో మంచి రోజులు లేవని పురోహితులు అంటున్నారు. ఫిబ్రవరి నెలలో 13, 14, 17, 18, 24, 28, 29, మార్చి నెలలో 2, 3, 15, 17, 20, 22, 24, 25, 27, 28, 30, ఏప్రిల్ నెలలో 3, 4, 9, 18, 19, 20, 21, 22, 24 తేదీలలో మంచి రోజులు ఉన్నాయి.

మేడారం జాతరకు బస్ టికెట్ చార్జీల ఖరారు

సుబేదారి, ఫిబ్రవరి 10: వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు సమ్మక్క, సారలమ్మల జాతర జోరుగా సాగనుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు మేడారం వెళ్లడానికి బస్సుల చార్జీలను ఖరారు చేశారు. హనుమకొండ బస్‌స్టేషన్, కాజీపేట, వరంగల్, పరకాల, చిట్యాల నుంచి మేడారంకు పెద్దలకు రూ.250కాగా, పిల్లలకు (5ఏళ్ల నుంచి 12 ఏళ్లలోపు) రూ.140చార్జీ చేయనున్నారు. అలాగే జనగామ నుంచి పెద్దలకు రూ.370, పిల్లలకు రూ.210, హైదరాబాద్ నుంచి పెద్దలకు రూ.550, పిల్లలకు రూ.310, హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి పెద్దలకు రూ.600, పిల్లలకు రూ.320, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.180, నర్సంపేట నుంచి పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.150, కొత్తగూడ నుంచి పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.170 ఖరారు చేశారు.

మహబూబాబాద్ నుంచి పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.190, గూడూరు నుంచి పెద్దలకు రూ.280, పిల్లలకు రూ.160, తొర్రూర్ నుంచి పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.190. వర్ధన్నపేట నుంచి పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.160 ఖరారు చేశారు. ఆత్మకూరు నుంచి పెద్దలకు రూ.210, పిల్లలకు రూ.120, మల్లంపల్లి నుంచి పెద్దలకు రూ.180, పిల్లలకు రూ. 110, ములుగు నుంచి పెద్దలకు రూ.150, పిల్లలకు రూ.90, భూపాలపల్లి నుంచి పెద్దలకు రూ.220, పిల్లలకు రూ.130, ములుగు గణపురం నుంచి పెద్దలకు రూ.200, పిల్లలకు రూ.110, జంగాలపల్లి నుంచి పెద్దలకు రూ.150, పిల్లలకు రూ.90, పస్రా నుంచి పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50, గోవిందరావుపేట నుంచి పెద్దలకు రూ.100, పిల్లలకు రూ.60, తాడ్వాయి నుంచి పెద్దలకు రూ.60, పిల్లలకు రూ.40గా టికెట్ చార్జీలు కేటాయించారు.

ఆలిండియా బ్యాడ్మింటన్ పోటీల్లో శ్రీచేతన్‌శౌర్య ప్రతిభ



హనుమకొండ స్పోర్ట్స్, ఫిబ్రవరి 10 : ఆలిండియా బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ బాయ్స్ సింగిల్స్ విభాగంలో 7వ ర్యాంక్ సాధించిన శ్రీచేతన్‌శౌర్యను హనుమకొండలోని ఎస్ఎస్ కాన్సెప్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జి.రమేష్ శనివారం అభినందించారు. అండర్ -13 ఆలిండియా బ్యాడ్మింటన్ ర్యాంకింగ్‌లో శ్రీచేతన్‌శౌర్య అత్యుత్తమ ప్రతిభతో రాణించి, తమ పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారని రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచేతన్‌శౌర్యను జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియం బ్యాడ్మింటన్ కోచ్ శ్రీధర్, ఎస్ఎస్ కాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

డీజీపీని కలిసిన విశ్రాంత పోలీసులు


రాష్ట్ర డీజీపీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా నాయకులు

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 10: ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సమస్యలు, పెండింగ్‌బిల్లుల సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీసు అధికారుల సంఘం నాయకులు రాష్ట్ర డీజీపీ రవిగుప్తాను హైదరాబాద్‌లో కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీజీపీకి శుభాకాంక్షలు తెలిపారు. డీజీపీని కలిసిన వారిలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు పులి వీరారెడ్డి, గౌరవ అధ్యక్షుడు రాధారపు సంజీవరెడ్డి, గౌరవ సలహాదారుడు పెరికారి శాంసుందర్‌రావు ఉన్నారు.

12న హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఇంటర్వ్యూలు

హనుమకొండ రూరల్, ఫిబ్రవరి 10 : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ఉపాధి శిక్షణ కింద జపాన్‌లో పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.మల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్‌లో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 20 నుంచి 27 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ అర్హత కలిగి ఉన్నవారే అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 8125251408 నంబరులో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

ప్లాస్టిక్ విక్రయ దుకాణాల సీజ్

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), ఫిబ్రవరి 10 : వరంగల్ ప్రాంతంలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్న దుకాణాలపై జీడబ్ల్యూఎంసీ అధికారులు శనివారం దాడులు జరిపారు. దాడుల్లో 8 దుకాణాలు ప్లాస్టిక్ విక్రయాల బాగోతం బయట పడింది. దుకాణాల నుంచి ప్లాస్టిక్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యజమానులకు జరిమానా విధించారు. మొత్తంగా రూ.1.03 లక్షలను అధికారులు వసూలు చేశారు. ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేధించినా కొందరు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని సీఎంహెచ్‌వో డాక్టరు రాజేశ్ పేర్కొన్నారు. తీరు మార్చుకోకుంటే జరిమానాతో పాటు దుకాణాలను సీజ్ చేయడం, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్లు సాంబయ్య, నరేందర్ పాల్గొన్నారు.

21 లోగా ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

హనుమకొండ రూరల్, ఫిబ్రవరి 10 : ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులు ఈ నెల 21వ తేదీలోగా వార్షిక పరీక్ష ఫీజు చెల్లించాలని ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్‌కు ప్రతీ సబ్జెక్టుకు రూ. 100, ఇంటర్‌లో ప్రతి సబ్జెక్టు రూ.150, ప్రాక్టికల్ పరీక్ష ఫీజు రూ.150 చెల్లించాలని పేర్కొన్నారు. మీసేవా, టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాలలో విద్యార్థులే స్వయంగా పరీక్ష ఫీజు చెల్లించాలని ఆయన సూచించారు.

సర్టిఫికెట్లను ఫార్మసిస్టులు అద్దెకు ఇవ్వొద్దు

▸▸ కేయూ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య

కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 10 : ఫార్మసీ విద్యార్థులు తమ అమూల్యమైన సర్టిఫికెట్లను కిరాయిలకు ఇవ్వద్దని కేయూ ఫార్మసీ విభాగం డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య సూచించారు. శనివారం రాంపూర్‌లోని చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య మాట్లాడారు. ఆరోగ్యరంగంలో ఫార్మసిస్టుల పాత్ర గొప్పదని, కీలకమని చెప్పారు. ఫార్మసిస్టుల చేతుల్లోనే ప్రజల ఆరోగ్యానికి భద్రత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం భద్రంగా ఉండాలంటే ఫార్మసిస్టులు వారి సర్టిఫికెట్లను కిరాయిలకు ఇవ్వద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకాంత్, డైరెక్టర్ డాక్టర్ యుగేందర్, డిపార్టుమెంట్ హెడ్ వెంకన్న, అధ్యాపక, అధ్యాపకేతల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

▸▸ టీఎన్‌జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్


సమావేశంలో మాట్లాడుతున్న ఆకుల రాజేందర్

హనుమకొండ రూరల్, ఫిబ్రవరి 10 : ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్‌జీవోస్ యూనియన్ కృషి చేస్తుందని టీఎన్‌జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని టీఎన్‌జీవోస్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ భీమదేవరపల్లి యూనిట్ నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమదేవరపల్లి నూతన అధ్యక్షుడిగా వి.సుధాకర్‌రెడ్డి, కార్యదర్శిగా బి.వెంకటేశం, కోశాధికారిగా ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రామ్‌నరేశ్, నరేందర్, జాఫర్, అనిత, పూర్ణచందర్, జాయింట్ సెక్రటరీలుగా దుర్గయ్య, అనిల్, వినీల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నరేశ్‌రెడ్డి, రాజు నాయక్, రమేశ్, సంపన్న, సంజీవ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ నేతలు బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, రాజేష్, శ్యాంసుందర్, రామునాయక్, సలీం, రాజమౌళి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలి

హనుమకొండ రూరల్, ఫిబ్రవరి 10 : విద్యార్థులే పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి విద్యార్థులకు సూచించారు. హనుమకొండ హంటర్‌రోడ్‌లోని ప్రాంతీయ సైన్స్ కేంద్రంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, పునర్వినియోగం, రీసైక్లింగ్ విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సుస్థిర అభివృద్ధి కోసం విజ్ఞానశాస్త్రం అనే అంశంపై పోటీలు నిర్వహించగా 44 పాఠశాలల నుంచి సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సైన్స్ సెంటర్ అధికారి డాక్టర్ ఈర్ల రాజేష్, డాక్టర్ అనిల్ నటేషన్, వివేక్, డాక్టర్ వాసు, డాక్టర్ రవీందర్, డాక్టర్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుభాని



హనుమకొండ స్పోర్ట్స్, ఫిబ్రవరి 10 : తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రధాన కార్యదర్శిగా ఎమ్డీ.సుభాని నియమితులైనట్లు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఎమ్డీ.సుభాని మాట్లాడుతూ రాష్ట్రంలోజరిగే అన్యాయాలు, అక్రమాలను ఎండగడుతూ సామాన్యులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు బాలినె శ్రీనివాసరావుతోపాటు రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల సంబరాలు

సుబేదారి, ఫిబ్రవరి 10 : సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి(ఫిబ్రవరి15న)ని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినందుకు గాను గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శనివారం బాలసముద్రం ఏకశిలాపార్కు దగ్గర ఉన్న ఠానూ నాయక్ విగ్రహం దగ్గర సంబరాలు జరుపుకున్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతిరోజును సెలవుదినంగా ప్రకటించే ందుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోరిక ఈశ్వర్‌నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ నవీన్ నాయక్, జైసింగ్ రాథోడ్, లావుడ్య రాజేష్ నాయక్, సమ్మయ్య రాథోడ్, సునీల్ నాయక్, వెంకట్ నాయక్, తిరుపతి, దేవేందర్, పరమేష్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ నివారణలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం ఉండాలి

హనుమకొండ రూరల్, ఫిబ్రవరి 10 : హెచ్ఐవీ నివారణలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి ఆరు టీములు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని సెంటర్లను సందర్శించి వాటి అమలరు తీరును కార్యక్రమాలను సమీక్షిస్తున్నట్లు తెలిపారు. హెచ్ఐవీ నిర్మూలనలో ప్రతి విభాగం పని తీరును పరిశీలిస్తామన్నారు. కౌన్సిలర్స్ పనితనం, ఏఆర్‌టీ సెంటర్ ద్వారా అమలు అవుతున్న మందుల పంపిణీని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారంతో హెచ్ఐవీ వ్యాప్తిని సమూలంగా నిర్మూలించడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డాక్టర్ ప్రసాద్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివంరావు, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ మదన్ మోహన్‌రావు, స్వప్నమాధురి, డాక్టర్ ఊర్వశి, డాక్టర్ హిమబింధు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి

చిన్నపిల్లలను అపహరించే ముఠాలు లేవు

▸▸ వదంతులు నమ్మొద్దు : ఏసీపీ కిరణ్‌కుమార్

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 10 : చిన్నపిల్లలను అపహరించే ముఠాలు నగరంలో సంచరిస్తున్నాయని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదని, ప్రజలు వదంతులు నమొద్దని హనుమకొండ ఏసీపీ కిరణ్‌కుమార్ ప్రజలకు సూచించారు. హనుమకొండ ఏసీపీ కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్నపిల్లలను అపహరించే ముఠాలు నగరంలో ఎక్కడా లేవన్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని పేర్కొన్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ యంత్రాంగం పటిష్టమైన నిఘాతో ఉందని తెలిపారు. అయినా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100 డయల్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఏసీపీ వెల్లడించారు. మరిన్ని వివరాలకు 8712685070 కంట్రోల్ రూంకు ఫోన్ చేయాలని తెలిపారు.

పిల్లల కిడ్నాప్ వదంతులు నమ్మొద్దు : ఏసీపీ

మడికొండ : ఈ మధ్య కాలంలో చిన్నపిల్లలను కిడ్నాప్ గ్యాంగ్ సంచరిస్తున్నారని వైరల్ అవుతున్న వార్తలు నమ్మొద్దని కాజీపేట ఏసీపీ పి.డేవిడ్‌రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి సంఘటనను ఎవరో కావాలనే పుకార్లు చేస్తున్నారని అలాంటి నమ్మకూడదన్నారు. ఎవరైనా అపరిచితులను గురిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

అండర్ రైల్వే ప్రాంతంలో నీటి సరఫరాకు అంతరాయం

జీడబ్ల్యూఎంసీ (హనుమకొండ సిటీ), ఫిబ్రవరి 10 : కరీంనగర్ లోయర్ మానేర్ డ్యామ్ రా వాటర్ పైప్‌లైన్ పనుల వల్ల ఆదివారం నీటి పరఫరాకు అంతరాయం ఉంటుందని ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో ఉదయం జరగాల్సిన నీటి సరఫరాకు బదులుగా ఆదివారం మధ్యాహ్నం సరఫరా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

▸▸ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌కుమార్

ధర్మసాగర్, ఫిబ్రవరి 10: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన విద్య బోధిస్తారని జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌కుమార్ అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం సాఫ్టబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9వ జూనియర్ బాలుర విభాగం పోటీలను బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ధర్మప్రకాష్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా చైర్మన్, అతిథిగా డీసీపీ బారీ విచ్చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయిని మెరుగుపరిచేందుకు శక్తివంచనా లేకుండా కృషి చేయాలన్నారు. డీసీపీ బారీ మాట్లాడతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. యువత డ్రగ్స్‌గంజాయి, మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని, వాటికి బానిస కావొద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ కన్వీనర్ సుమలత, వేలేరు జడ్పీటీసీ సరిత, ఎంపీటీసీ శోభ, మాజీ సర్పంచ్ అరుణహిమామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీఎస్ విద్యాసంస్థలో స్ప్రింగ్ ఫైర్ 2024 సదస్సు

భీమారం, ఫిబ్రవరి 10 : భీమారంలో ఎస్‌వీఎస్ విద్యాసంస్థలో విద్యార్థుల స్ప్రింగ్ ఫైర్ -24 సదస్సు శనివారం ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో ఎస్‌వీఎస్ విద్యార్థులు 24 విభాగాల్లో 48 ప్రాజెక్టులు రూపొందించారు. ఈ సందర్భంగా ఎస్‌వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ తిరుమల్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథి వినోద్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు సృజనాత్మకతను పెంపొందించుకోవాలన్నారు. త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందన్నారు.

అనంతరం తిరుమల్‌రావు మాట్లాడుతూ.. ఎస్‌వీఎస్ విద్యాసంస్థలకు న్యాక్ ఏ గ్రేడ్ రావడంతోపాటు స్వయం ప్రతిపత్తి సాధించినందుకు సంతోషంగా ఉందని, దీంతో విద్యార్థుల పట్ల శ్రద్ధ, బాధ్యత మరింత పెరిగాయన్నారు. విద్యార్థులకు విలువలతో, సాంకేతిక జ్ఞానంతో కూడిన విద్యను అందించడంలో ఎస్‌వీఎస్ విద్యాసంస్థలు ముందుంటాయని తెలిపారు. చివరగా విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సువర్ణ, సెక్రటరీ ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ హర్షిణి, ఎస్‌వీఎస్ కళాశాల ప్రిన్సిపాళ్లు, డైరెక్టర్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వినోద్‌కుమార్, తిరుమల్‌రావు

నేత్రానందంగా మాక్ డ్రిల్

కాజీపేట జంక్షన్, ఫిబ్రవరి 10: హనుమకొండ భీమారంలోని జీఎంఆర్ గార్డెన్‌లో ఫైన్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన మాక్‌డ్రిల్ చూపరులకు నేత్రానందాన్ని కలిగించింది. పాఠశాల విద్యార్థులు కరాటే, కూచిపూడి, వెస్టర్న్ డ్యాన్స్, కర్ణాటక సంగీతం లాంటివే కాకుండా మాక్‌డ్రిల్ ప్రదర్శించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫైన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్ మూగల కుమార్ యాదవ్, ప్రైమరీ కరస్పాండెంట్ రమా, డైరెక్టర్ రాజేందర్, రమేష్, వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొని పిల్లల ప్రతిభను చూసి అబ్బురపడ్డారు. వివిధ కళల ప్రదర్శనలలో మార్గదర్శకులుగా ఉన్న బాలసముద్రం ఫైన్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.ప్రగతిరెడ్డిని తల్లిదండ్రులు అభినందించారు. తమ పిల్లల విన్యాసాలను వీక్షించిన తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

గవర్నర్‌ను కలిసిన తిరుపతిరెడ్డి


గవర్నర్‌కు నివేదిక ఇస్తున్న ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి

హసన్‌పర్తి, ఫిబ్రవరి 10 : రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్‌ను, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్రమోహన్‌లను శనివారం రాజ్‌భవన్‌లో ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా నేటి విద్యా విధానం-సమూల మార్పులు అనే అంశంపై ఆయన తయారు చేసిన నివేదికను గవర్నర్‌కు సమర్పించారు. ప్రస్తుతం భారతదేశంలో చదువులకు, ఉద్యోగ నైపుణ్యాలకు మధ్య సంబంధం ఉండడంలేదని, ప్రతీ పది మందిలో ఒకరికి ఉద్యోగ నైపుణ్యాలు ఉంటున్నాయని అందులో పేర్కొన్నట్లు తెలిపారు. కాలం చెల్లిన నాటి ఉద్యోగాలకు తగ్గట్లు విద్యాబోధన ఉండడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలు పుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను అందించాలని నివేదికలో పేర్కొన్నామన్నారు. కాలం చెల్లిన విద్యా విధానా లను వదిలేసి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అధునాతన కోర్సులను పాఠశాల స్థాయి నుంచి విద్యా విధానంలో జోడించా లన్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఆర్ పబ్లిషర్స్ అధినేత కేఎస్ఆర్ శ్రీనివాస్, విద్యా సంస్థల అధినేతలు సాంబయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు పథకాలను వర్తింపచేయాలి

వడ్డెపల్లి, ఫిబ్రవరి 10 : దేశ రక్షణలో ప్రధాన భూమిక పోషించిన మాజీ సైనికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని వెటరన్స్ వెల్ఫేర్ సొసైటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆర్.నారాయణరెడ్డి అన్నారు.హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో శనివారం వెటరన్స్ వెల్ఫేర్ సొసైటీ ఉమ్మడి జిల్లా సమావేశం కోశాధికారి తేరాల రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. అమరుల స్థూపం నిర్మాణం కోసం వరంగల్ నగరంలో 500 చదరపు గజాల స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. మాజీ సైనికులు సంక్షేమ కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి హనుమకొండ జిల్లా కేంద్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లు లేని సైనికులకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. అనంతరం ఇండియన్ ఆర్మీలో హవల్దార్‌గా పనిచేసిన సందర్భంగా ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు విషేశ్ సేవా మెడల్ అందుకున్న మహ్మద్ అఫ్జలొద్దీన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెటరన్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ప్రతినిధులు కేఎస్. రాజు, మేజర్ సామల ప్రభాకర్, సార్జంటు కటకం యాదగిరి, సుబేదార్లు మల్లేశం, రాజేశ్వర్‌రావు, తొటం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


మహ్మద్ అఫ్జలొద్దీన్‌ను సత్కరిస్తున్న వెటరన్స్ వెల్ఫేర్ సొసైటీ

వ్యక్తి ఆత్మహత్య

వేలేరు(ధర్మసాగర్), ఫిబ్రవరి 10: వేలేరు మండల కేంద్రానికి చెందిన రాజు(42) అనే డ్రైవర్ శనివారం ఆత్మహత్యకు పాల్పడాడు. వేలేరు ఎస్సై హరిత తెలిపిన ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంట్లో ఎవరూ లేని క్రమంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాఠశాలకు వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చి తలుపులు తెరిచి చూడగా రాజు ఉరివేసుకుని కనిపించాడు. చుట్టు పక్కల వాళ్లు వచ్చి చూడగా అప్పటికే రాజు చనిపోయాడు. రాజు మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

18న జిల్లా స్థాయి చెస్ పోటీలు

హనుమకొండ స్పోర్ట్స్, ఫిబ్రవరి 10 : తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నె ల 18న హనమకొండ పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న టీటీడీ దేవస్థానం ప్రాంగణంలో ఉమ్మడిజిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీలను నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శి కన్నా తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించనున్న చెస్ పోటీల్లో బాల బాలికలకు వేర్వేరుగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9059522986లో సంప్రదించాలని కన్నా కోరారు.

నేడు పద్మశాలి రాష్ట్ర స్థాయి వధూవరుల పరిచయ వేదిక

హనుమకొండ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 11వ తేదీన మధ్యాహ్నం 1.30 గంటలకు వరంగల్ పోచమ్మమైదాన్ టెంపుల్ లేన్‌లోని కెమిస్ట్ డ్రగ్గిస్టు అసోసియేషన్ ఫంక్షన్‌హాల్‌లో 8వ రాష్ట్రస్థాయి పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోడం రవి ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి మార్గం ధర్మదేవ్ తెలిపారు. వివాహ పరిచయ వేదికకు వచ్చేవారు అబ్బాయిల, అమ్మాయిల పోస్టుకార్డు సైజ్ ఫొటోలతో పాటు బయోడేటా తీసుకురావాలని కోరారు. వివరాలకు 9704360703 నెంబర్‌ను సంప్రదించవచ్చునని అన్నారు.

తలసేమియా రోగుల కోసం రక్తదానం


కాజీపేట జంక్షన్, ఫిబ్రవరి 10: తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, టాటా ఇన్సూరెన్స్ కంపెనీ సంయుక్తాధ్వర్యంలో శనివారం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరం రక్తదానం చేసిన దాతలకు సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాసరావు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఐటీబీ మేనేజర్ పి.కల్యాణ సుందరం, టాటాఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ మధుసూదన్, రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్లు మధన్‌మోహన్‌రావు, మహ్మద్ తహెర్ మసూద్, బ్యాంకు ఉద్యోగులు, ఇన్సూరెన్స్ , రెడ్‌క్రాస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన కొత్త ఇన్‌స్పెక్టర్లు


సీపీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న విశ్వేశ్వర్, రఘు

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 10 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇటీవల పెద్ద ఎత్తున ఇన్‌స్పెక్టర్లు బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు ధర్మసాగర్, జనగామ పోలీసు స్టేషన్‌లలో బాధ్యతలు చేపట్టిన అధికారులు శనివారం వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. సీపీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా అంబర్ కిశోర్ ఝా వారితో మాట్లాడి పలు సూచనలు చేశారు. సీపీని కలిసిన వారిలో జనగామ, ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్లు రఘు, విశ్వేశ్వర్ ఉన్నారు.

హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ సురేష్ బాధ్యతల స్వీకరణ



హసన్‌పర్తి, ఫిబ్రవరి 10 : హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా జవ్వాజి సురేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సురేష్ వరంగల్ వీఆర్ నుంచి బదిలీపై హసన్‌పర్తికి వచ్చారు. గతంలో ఆదిలాబాద్ జిల్లాలో పనిచేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు శాంతి, భద్రతలకు సహకరించాలని, భంగం కలిగించవద్దని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తూరుజెండాలో వ్యక్తి అనుమానాస్పద మృతి

▸▸ కేసు నమోదు చేసిన పోలీసులు

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 10 : హనుమకొండ పోలీసుస్టేషన్ పరిధిలోని కొత్తూరుజెండాలో ఒకరు అనుమానాస్పద మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. హనుమకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరుజెండాలో రంగు భాస్కర్ (50) ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. అతడి భార్య, కుమారుడు హైదరాబాద్‌లో ఉంటూ ప్రైవేటు కంపెనీలో పని చేస్తుంటారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం వరకు భాస్కర్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల ఉంటున్న వారు భాస్కర్‌ను పిలిచినా పలకకపోవడంతో అనుమానం వచ్చి కుటుంబసభ్యులకు ఫోన్ చేశారు. వారు అదేరాత్రి వచ్చి చూడగా భాస్కర్‌లో ఎలాంటి కదలికలు లేవు. ఒంటిపై అక్కడక్కడ గాయాలు కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. హనుమకొండ పోలీసులు చేరుకుని శవపంచనామా నిర్వహించి 174 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించారు. మృతుడి కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

కొంచెం చేదు.. కొంచెం తీపి..

(5వ పేజీ తరువాయి)

అవుతుంది. రాంపూర్‌లో ఉన్న ఐటీ పార్క్‌లో యూనిట్ల స్థాపనకు మరిన్ని ఐటీ కంపెనీలు ముందుకు వచ్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వం తగిన చొరవ తీసుకోకపోవడం వల్ల ఈ ఐటీ పార్క్‌లో నాలుగు కంపెనీలు మాత్రమే తమ ఐటీ యూనిట్లను ఏర్పాటు చేసాయి.

పంచాయతీలకు నిధులు

పంచాయతీరాజ్ శాఖకు బడ్జెట్‌లో పెద్దపీటవేశారు. ఆరు గ్యారంటీల తర్వాత ఎక్కువ మొత్తంలో ఈశాఖకే నిధులు కేటాయించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి బడ్జెట్‌లో రూ.40,080 కోట్లను ప్రతిపాదించారు. ఉమ్మడి జిల్లాలో 1,680 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల పంచాయతీలు నిధులులేక నీరసించాయి. పల్లెల అభివృద్ధికి పలు కార్యక్రమాలను చేపట్టినా అమేరకు నిధులు ఇవ్వకపోవడంతో అధికారులు, ముఖ్యంగా సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సు ప్రకారం పంచాయతీలకు నిధులు విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు గత ప్రభుత్వ హయాంలోకన్నా ఎక్కువ నిధులు అందే అవకాశం ఉంది.

నగరాభివృద్ధి

రాష్ట్రంలోని అన్ని పురప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి భట్టి వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు పట్టణ ప్రాంత అభివృద్ధికి నిధులను విడుదల చేస్తామని ప్రకటించారు. బడ్జెట్‌లో పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వ బడ్జెట్‌లో కన్నా రూ.400కోట్లు ఎక్కువ. బడ్జెట్‌లో వరంగల్ నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు పనుల పూర్తికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపు ప్రతిపాదనలేమీ కనిపించలేదు.

రూ.2 లక్షల రుణమాఫీ

రూ.2లక్షల రుణ మాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని, అందుకు విధి విధానాలను రూపొందిస్తున్నామని ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇది అమలులోకి వస్తే ఉమ్మడి జిల్లాలో లక్షా 50వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది. గత ప్రభుత్వం రూ.లక్ష వరకే రుణమాఫీ చేసింది. ఇది కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. రూ.2లక్షల వరుకు రుణాల ప్రకటనతో రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది.

రైతుబంధు

రైతు బంధు నిబంధనలను పునఃసమీక్షించి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్న ప్రకటనతో కూడా అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో 7..40 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతారు. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద రెండు విడతలుగా ఎకరానికి రూ.10వేలు అందచేసింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకివస్తే రైతుబంధు కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని వాగ్దానం చేసింది తెలిసిందే. అన్నట్లే బడ్జెట్‌లో ఈ మేరకు ప్రతిపాదన చేసింది. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ. 19,746 కోట్లను ప్రతిపాదించింది.

కాకతీయ కళాతోరణాన్ని మారిస్తే ఊరుకునేది లేదు

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 10 : కాకతీయ కళాతోరణాన్ని మారిస్తే ఊరుకునేది లేదని గ్రేటర్ 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు అన్నారు. రాష్ట్ర చిహ్నాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మారుస్తామనడం సమంజసం కాదని, దీనిని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గొంతు విప్పి ఈ విషయంపై ప్రశ్నించాలన్నారు.

ఐస్‌క్రీమ్ తయారీ సంస్థపై టాస్క్‌ఫోర్స్ దాడులు

▸▸ రూ.30వేల విలువైన ఐస్‌క్రీములు స్వాధీనం

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 10 : ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడంతోపాటు అపరిశుభ్ర వాతావరణంలో ఐస్‌క్రీమ్ నిలువ, తయారు చేస్తున్న కంపెనీపై శనివారం వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి సంయుక్తంగా దాడులు చేశారు. ఈ దాడులలో సుమారు రూ.30వేల విలువ గల ఐస్‌క్రీమ్‌లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ ఏనుమాముల సమీపంలోని బాలాజీనగర్‌లో గంధం వరప్రసాద్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా మ్యాంగో, చాకోబార్, కోన్, గ్రేప్, స్ట్రాబెర్రీ, కుల్ఫీకప్ ఐస్ క్రీములు తయారు చేస్తున్నాడు. దీనిపై పలువులు ఫిర్యాదు చేయడంతో పక్కా సమాచారంతో ఐస్‌క్రీమ్ కంపెనీపై దాడులు చేశారు. రూ.30వేల విలువైన ఐస్‌క్రీములను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు సివిల్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

దిక్సూచి DIKSUCHI

టీఎస్‌పీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ జాగ్రఫీ

నీటి పారుదల

పంటలకు కృత్రిమంగా నీటి వసతిని కల్పించడాన్నే నీటి పారుదల అంటారు. 1950-1951లో నీటి పారుదల వసతులు 22.6 మిలియన్ హెక్టార్లకు కల్పించగా... ప్రస్తుతం 139.89 మిలియన్ హెక్టార్లకు నీటి సౌకర్యం ఉంది.

భారతదేశంలో నీటి పారుదల ప్రధానంగా మూడు మార్గాలపై ఆధారపడి ఉంది. అవి.. బావులు, కాలువలు, చెరువులు.

బావులు: భారతదేశంలో అత్యధికంగా(62 శాతం) నీటి పారుదల బావుల ద్వారానే కల్పిస్తున్నారు. విస్తీర్ణపరంగా ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, శాతం పరంగా గుజరాత్‌లో అధికంగా నీటి పారుదల వసతులున్నాయి. బావులు రెండు రకాలు... గొట్టపు బావులు, సాధారణ బావులు. ఉత్తరప్రదేశ్‌లో బావులు అత్యధికంగా ఉన్నాయి.

కాలువలు: భారతదేశంలో 24 శాతం నీటి పారుదల కాలువల ద్వారా సమకూరుతోంది. విస్తీర్ణపరంగా ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్; శాతంపరంగా పంజాబ్‌లో అధికంగా కాలువల ద్వారా నీటి పారుదల కల్పిస్తున్నారు.

చెరువులు: దేశంలో 3 శాతం నీటి పారుదలను చెరువుల ద్వారా కల్పిస్తున్నారు. విస్తీర్ణపరంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ; శాతం పరంగా తమిళనాడులో అధికంగా చెరువుల ద్వారా నీటి పారుదల సౌకర్యం ఉంది. చెరువులు ప్రధానంగా దక్షిణ భారత దేశంలోనే ఉన్నాయి. అత్యధిక నీటి పారుదల సాంద్రత పంజాబ్‌లో ఉంది. అత్యల్ప నీటి పారుదల సాంద్రత మిజోరంలో కలదు. ఇక భారతదేశంలో ఇతర నీటిపారుదల వసతులు 11.07 శాతం ఉన్నాయి.

ఆనకట్ట రకాలు

1. భూభాగ నిర్మాణం ఆధారంగా

చెక్ డ్యామ్స్: చిన్న చిన్న నీటి ప్రవాహాలకు అడ్డంగా నిర్మించేవి

డ్రై డ్యామ్స్: వర్షాభావ ప్రాంతాల్లో నేలల సంరక్షణ కోసం ప్రవాహ దిశను మళ్లిస్తూ నిర్మించేవి.

సాడిల్ డ్యామ్స్: ప్రధాన ఆనకట్ట కారణంగా లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా నిర్మించే ఆనకట్టలు

డైక్ డ్యామ్స్: సాడిల్ ఆనకట్ట లక్షణాలతో ప్రధాన ఆనకట్టను పోలివుండే వాటిని డైక్ డ్యామ్స్ అంటారు.

కాఫర్ డ్యామ్స్: నీటిలో మునిగి ఉన్న ప్రాంతంలో నిర్మాణాలు చేయడానికి ఆ నీటిని తొలగించడం కోసం నిర్మించే డ్యామ్స్

ఓవర్ ఫ్లో డ్యామ్స్: నది నుంచి లేదా ఆనకట్ట నుంచి ప్రవహిస్తున్న నీటిని శాస్త్రీయంగా లెక్కించడానికి నిర్మించే ఆనకట్టలు

2. డిజైనింగ్, ఇంజనీరింగ్ ఆధారంగా

గ్రావిటీ డ్యామ్స్: భారీ కాంక్రీట్ డ్యామ్‌లను గ్రావిటీ డ్యామ్‌లు అంటారు. లోతైన పునాదులతో నిర్మిస్తారు.

ఆర్చ్ డ్యామ్స్: వి ఆకారంలో ఉండే నదీలోయలకు అడ్డంగా నిర్మిస్తారు.

ఉదా: ఇడుక్కీ-కేరళ(ఎత్తు 169 మీ.)

ఎమ్ బ్యాంక్ మెంట్ డ్యామ్స్: రాళ్ల మధ్య ఖాళీలను మట్టి లేదా కాంక్రీట్‌తో పూడ్చుతారు. వీటిలో ఎర్త్ ఫిల్ డ్యామ్, రాక్ ఫిల్ డ్యామ్, రబ్బర్ డ్యామ్, ఆస్ఫెట్ డ్యామ్ ఉన్నాయి.

3. నీటి నిల్వ సామర్థ్యం ఆధారంగా/ఆయకట్టుకు నీటిని అందించే సామర్థ్యం ఆధారంగా

భారత ప్రణాళికా సంఘం మన దేశంలోని నీటి పారుదల ప్రాజెక్టులను ఆయకట్టు ప్రాంతం ఆధారంగా మూడు విధాలుగా వర్గీకరించింది.

భారీ తరహా ప్రాజెక్ట్: 10,000 హెక్టార్ల కన్నా ఎక్కువ సాగు భూమికి నీటి పారుదల వసతిని కల్పించే ప్రాజెక్టు.

మధ్య తరహా ప్రాజెక్ట్: 2,000- 10,000 హెక్టార్ల మధ్య సాగు భూమికి నీటి పారుదల వసతిని కల్పించే ప్రాజెక్టు.

చిన్న తరహా ప్రాజెక్ట్: 2,000 హెక్టార్ల కంటే తక్కువ సాగు భూమికి నీటి పారుదల వసతిని కల్పించే ప్రాజెక్టు.



ప్రధాన ప్రాజెక్టులు

దామోదర్ వ్యాలీ

- దామోదర్, దాని ఉప నదులపై నిర్మించిన నాలుగు ప్రాజెక్టులను కలిపి దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు అని పిలుస్తారు.
- 1948లో దేశంలో మొట్టమొదటి వరద నియంత్రణ కార్యక్రమంగా దామోదర్ వ్యాలీ ప్రాజెక్టును ప్రారంభించారు.
- ఈ ప్రాజెక్టు అమలు కోసం 'దామోదర్ వ్యాలీ కార్పొరేషన్'(డీవీసీ) అనే సంస్థను ఏర్పాటు చేశారు.
- డీవీసీకి సహాయపడిన సంస్థ టెన్నిస్ వ్యాలీ అథారిటీ
- డీవీసీలో భాగంగా ఊర్థిన్ ప్రతిపాదించిన డ్యామ్‌ల సంఖ్య: 7
- ఇప్పటి వరకు నాలుగు డ్యాములను నిర్మించారు. అవి.. కోనార్(కోనార్ నదిపై), పాంచెట్(దామోదర్ నదిపై), తిలయ(బారకార్ నదిపై), మైదాన్(బారకార్ నదిపై).
- ఊర్థిన్ అమెరికాలోని టెన్నిస్ వ్యాలీ అథారిటీ ఛైర్మన్
- దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు అమెరికాలోని టెన్నిస్ వ్యాలీ నమూనాను పోలి ఉంటుంది.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్

- **నిర్మాణం ప్రారంభం అయిన సంవత్సరం:** 1955 డిసెంబరు 10
- **నిర్మాణం పూర్తి:** 1967 ఆగస్టు 4. ఇందిరాగాంధీ ప్రారంభించారు.
- ఈ ప్రాజెక్టును కృష్ణా నదిపై నందికొండ గ్రామం(నల్లగొండ) వద్ద నిర్మించారు.
- **దీని నిర్మాణ ఇంజనీర్:** కానూరి లక్ష్మణ రావు
- డ్యామ్ నిర్మాణానికి కేంద్రం ఖోస్లా కమిటీని ఏర్పాటు చేసింది.
- ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అని ఈ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా నెహ్రూ వ్యాఖ్యానించారు.
- నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాతి ఆనకట్ట. **ఎత్తు:** 124.7 మీటర్లు, **పొడవు:** 1550 మీ. నీటి నిల్వ **సామర్థ్యం:** 408 టీఎంసీలు. స్థాపిత విద్యుత్ **సామర్థ్యం:** 826 మెగా వాట్లు.
- ఈ ప్రాజెక్టుకు రెండు కాలువలు ఉన్నాయి. ఒకటి జవహర్ లాల్ నెహ్రూ కాలువ(కుడి కాలువ)- దీని పొడవు 203 కి.మీ. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు సాగునీటి వసతులను కల్పిస్తుంది. రెండోది లాల్ బహదూర్ శాస్త్రి కాలువ(ఎడమ కాలువ)- దీని పొడవు 296 కి.మీ. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, ఏలూరు, జిల్లాలకు; తెలంగాణలోని నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాకు సాగునీటి వసతులను కల్పిస్తుంది.

ఇందిరా గాంధీ కాలువ

- దీనిని రాజస్థాన్ కాలువ అని కూడా పిలుస్తారు. దీనిలో సట్లెజ్, రావి, బియాస్ మూడు నదుల నీరు ప్రవహిస్తుంది. దీని ప్రధాన కాలువ హరికే బ్యారేజ్ నుంచి ప్రారంభమవుతుంది. ఉప కాలువలు బియాస్, రావి నదుల నుంచి ప్రారంభమవుతాయి. దీని ప్రధాన కాలువ పొడవు: 650 కి.మీ. ఇది మూడు రాష్ట్రాలకు నీటి వసతులను కల్పిస్తుంది. పంజాబ్‌లో 167 కి.మీ., హర్యానాలో 38. కి.మీ., రాజస్థాన్‌లో 445 కి.మీ. ప్రవహిస్తుంది. రాజస్థాన్‌లోని థార్ ఎడారిలోని గంగానగర్, బికనీర్, జైసల్మేర్, జోథ్‌పూర్ వరకు నీటి వసతులను కల్పిస్తుంది. ఇది దేశంలోనే అతి పొడవైన వ్యవసాయ కాలువ.

నోట్: ప్రపంచంలో అత్యంత పొడవైన వ్యవసాయ కాలువ: ద గ్రాండ్ కెనాల్ - చైనా - 1776 కి.మీ. (బీజింగ్ నుంచి హాంగ్ జంగ్ నగరం వరకు కలదు).



వి.వెంకటరెడ్డి, సీనియర్ ఫ్యాకల్టీ

బయోటెక్నాలజీలో ప్రవేశానికి జీఏటీ-బీ/బీఈటీ

బయోటెక్నాలజీ విభాగాల్లో పీజీ ప్రవేశాలకు ఉద్దేశించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్-బయోటెక్నాలజీ (జీఏటీ-బీ) 2024, అలాగే జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌ల కోసం నిర్దేశించిన బయోటెక్నాలజీ ఎలిజిబిలిటీ టెస్ట్(బీఈటీ) 2024లకు నోటిఫికేషన్ వెలువడింది. వీటిని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తోంది. ఈ పరీక్షల సిలబస్, పార్టిసిపేటింగ్ యూనివర్సిటీలు, సీట్ల వివరాలకోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

జీఏటీ-బీ

ఈ ఎగ్జామ్ ద్వారా పార్టిసిపేటింగ్ ఇన్‌స్టిట్యూషన్స్/యూనివర్సిటీల్లో అడ్మిషన్స్ పొందే అవకాశం లభిస్తుంది. ఎమ్మెస్సీ(బయోటెక్నాలజీ/అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ/సంబంధిత విభాగాలు), ఎంటెక్(బయోటెక్నాలజీ/ సంబంధిత విభాగాలు), ఎంవీఎస్సీ(యానిమల్ బయోటెక్నాలజీ) కోర్సులు అందుబాటులో ఉన్నాయి. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎమ్మెస్సీ(బయోటెక్నాలజీ) 30 సీట్లు, ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ(మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనెటిక్స్) 10 సీట్లు ఉన్నాయి.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 55 శాతం మార్కులతో బీఎస్సీ(ఫిజికల్ సైన్సెస్/బయలాజికల్ సైన్సెస్/అగ్రికల్చర్/వెటర్నరీ/ఫిషరీస్/ఫార్మసీ/ఇంజనీరింగ్/లైఫ్ సైన్సెస్/బయోటెక్నాలజీ/జెనెటిక్స్/మైక్రోబయాలజీ/బయోఇన్ఫర్మాటిక్స్/ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్)/ఎంబీబీఎస్/బీడీఎస్/బీవీఎస్సీ/బీఏఎంఎస్/బీహెచ్ఎంఎస్/బీపీటీ/బీఈ/బీటెక్ (బయోటెక్నాలజీ/కెమికల్ ఇంజనీరింగ్/ఫుడ్ ఇంజనీరింగ్/ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ/డెయిరీ టెక్నాలజీ/జెనెటిక్ ఇంజనీరింగ్)/బీఎఫ్ఎస్సీ/అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్(సైన్స్/అప్లయిడ్ సైన్స్)ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.


గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(జీఏటీ-బీ) వివరాలు: దీనిని సీబీటీ విధానంలో నిర్వహిస్తారు. అన్నీ మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలే అడుగుతారు. ఇందులో రెండు సెక్షన్‌లు ఉంటాయి. మొదటి సెక్షన్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథమెటిక్స్, బయాలజీ సబ్జెక్టుల నుంచి ఇంటర్ స్థాయిలో 60 ప్రశ్నలు ఇస్తారు. అన్నింటికీ సమాధానాలు గుర్తించాలి. ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే అర మార్కు కోత విధిస్తారు రెండో సెక్షన్‌లో బేసిక్ బయాలజీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, సంబంధిత విభాగాలనుంచి డిగ్రీ స్థాయిలో 100 ప్రశ్నలు అడుగుతారు. వీటిలో 60 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. ప్రశ్నకు మూడు మార్కులు ఉంటాయి. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. మొత్తం మార్కులు 240. పరీక్ష సమయం మూడు గంటలు.

బీఈటీ

ఈ ఎగ్జామ్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా రెండు కేటగిరీల్లో మెరిట్ లిస్టలను రూపొందిస్తారు. మొదటి కేటగిరీ అభ్యర్థులకు డీబీటీ జేఆర్ఎఫ్ లభిస్తుంది. వీరు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్సిటీల్లో పీహెచ్‌డీకి రిజిస్టర్ చేసుకోవచ్చు. ఫెలోషిప్ లెటర్ అందుకొన్న రెండేళ్లలోపు వీరు పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో చేరాల్సి ఉంటుంది.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ప్రథమ శ్రేణి మార్కులతో బీఈ/బీటెక్/ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు బయోటెక్నాలజీ/లైఫ్ సైన్సెస్/బయోమెడికల్/బయో ఇన్ఫర్మాటిక్స్/బయోకెమిస్ట్రీ/బయోఫిజిక్స్/బోటనీ/కెమిస్ట్రీ/కంప్యూటేషనల్ బయాలజీ/జెనెటిక్స్/మైక్రో బయాలజీ/ జువాలజీ స్పెషలైజేషన్‌లతో ఎమ్మెస్సీ/ఎంటెక్/ఎంవీఎస్సీ/ఎం.ఫార్మసీ/ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ పూర్తిచేసి ఉండాలి.

బయోటెక్నాలజీ ఎలిజిబిలిటీ టెస్ట్(బీఈటీ) వివరాలు: ఇందులో కూడా రెండు సెక్షన్‌లు ఉంటాయి. అన్నీ మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలే ఇస్తారు. మొదటి సెక్షన్‌లో జనరల్ సైన్స్, మేథమెటిక్స్, కెమిస్ట్రీ, జనరల్ ఆప్టిట్యూడ్, అనలిటికల్ క్వాంటిటేటివ్ ఎబిలిటీ, జనరల్ బయోటెక్నాలజీ అంశాల నుంచి 50 ప్రశ్నలు అడుగుతారు. అన్నింటికీ సమాధానాలు గుర్తించాలి. రెండో సెక్షన్‌లో బయోటెక్నాలజీ అంశాల నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వీటిలో 50 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. రెండు సెక్షన్లలో ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు నిర్దేశించారు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. మొత్తం మార్కులు 300. పరీక్ష సమయం మూడు గంటలు.



- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1200; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 6
- **వెబ్‌సైట్:** www.nta.ac.in

మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి నీట్ యూజీ

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)- అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి ఉద్దేశించిన నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్(నీట్) యూజీ 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ/బయోటెక్నాలజీ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండో తరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 50 శాతం మార్కులు తప్పనిసరి.

నీట్ యూజీ వివరాలు: ఈ పరీక్షని ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ సహా వేరువేరు భాషల్లో నిర్వహిస్తారు. వీటిలో ఒకదాన్ని అభ్యర్థులు ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ ఎగ్జామ్‌లో మొత్తం 200 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టుల నుంచి ఒక్కోదానిలో 50 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి సబ్జెక్టులో రెండు సెక్షన్‌లు ఉంటాయి. మొదటి సెక్షన్‌లో 35 ప్రశ్నలు ఇస్తారు. వీటన్నింటికి సమాధానాలు గుర్తించాలి. రెండో సెక్షన్‌లో 15 ప్రశ్నలు ఇస్తారు. వీటిలో ఏవైనా పదింటికి సమాధానాలు గుర్తించాలి. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు నిర్దేశించారు. మొత్తం మార్కులు 720. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం మూడు గంటల ఇరవై నిమిషాలు.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1700; ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1600; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1000 • **చివరి తేదీ:** మార్చి 9
- **నీట్ యూజీ 2024 తేదీ:** మే 5
- **వెబ్‌సైట్:** exams.nta.ac.in/NEET

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/ObwOwooలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

మిథున్ చక్రవర్తికి గుండెపోటు



ప్రముఖ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. శనివారం ఉదయం ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే కోల్‌కత్తాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యులు ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఆయనకు రెండేళ్ల క్రితం కిడ్నీల్లో సమస్య తలెత్తడంతో ఆపరేషన్ చేశారు. మిథున్ త్వరగా కోలుకోవాలని అభిమానులు ప్రార్థిస్తున్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం మిథున్ చక్రవర్తికి పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది. పలు బాలీవుడ్, బెంగాలీ చిత్రాల్లో నటించి హీరోగా స్టార్‌డమ్ అందుకున్నారు. వివాదాస్పద చిత్రం 'కశ్మీర్‌ఫైల్స్'లో మిథున్ చక్రవర్తి తనదైన శైలిలో నటించి మెప్పించారు.

ప్రేక్షకులకు గుర్తుండిపోయే చౌర్యపాఠం



రవితేజ కథానాయకుడిగా నటించిన 'ధమాకా' చిత్రంతో దర్శకుడిగా నక్కిన త్రినాథరావు పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆయన నిర్మాతగా మారి 'చౌర్య పాఠం' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇంద్ర రామ్ కథానాయకుడు. పాయల్ రాధాకృష్ణ హీరోయిన్. నిఖిల్ గొల్లమారి దర్శకుడు. దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఈ చిత్రానికి కథ అందించారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్, టీజర్‌ని లాంచ్ చేసి ప్రచార కార్యక్రమాలు ప్రారంభించారు. గ్రామంలో దోపిడీకి హీరో తన ముఠాను సమాయత్తం చేయడంతో మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా త్రినాథరావు మాట్లాడుతూ 'నక్కిన నెరేటివ్ బేనర్స్ ఈ రోజు ప్రారంభమైంది. దీనికి ప్రేక్షకులు ఊపిరి, భవిష్యత్‌ను ఇవ్వాలి. 'చౌర్య పాఠం'లో పాత్రలు ప్రేక్షకులకు గుర్తిండిపోతాయి' అన్నారు. ఈ సినిమా కోసం నాగేంద్ర 14 సెట్స్ వేశారని ఇంద్రరామ్ తెలిపారు. త్రినాథరావు ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించారని దర్శకుడు చెప్పారు.

క్రమశిక్షణ, నిజాయితీ ఆయన్ని ఉన్నత శిఖరాలకు చేర్చాయి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



'మురళీమోహన్‌లో నాకు నచ్చింది క్రమశిక్షణ, నిజాయితీ. జయాపజయాలను ఒక్కటిగా తీసుకోవడం ఆయన్ను ఉన్నత శిఖరాలకు చేర్చింది. యువత ఆయన్నుంచి ఇవన్నీ నేర్చుకోవాలి. వారు మంచి సందేశం ఉన్న సినిమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని కోరుకుంటున్నాను' అన్నారు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. 'సకుటుంబ, సపరివార సమేతంగా చూసేలా సినిమాలు రాయండి, తీయండి. కుటుంబాలను, సంస్కృతి, సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని సినిమాలు నిర్మించండి' అని ఆయన కోరారు. 'పీవీ నరసింహారావు గారి ముందు చూపు వల్లనే నేడు దేశం ఇంత ముందుకు సాగింది. ఆయనకు భారతరత్న రావడం చాలా ఆనందకరమైన విషయం. చంద్రబాబు సంస్కరణల వల్లనే నేడు హైదరాబాద్ టెక్నాలజీ, ఫైనాన్షియల్, ఇండ్రస్ట్రీ హబ్‌గా మారింది' అని పేర్కొన్నారు వెంకయ్యనాయుడు. నటుడు, నిర్మాత మురళీమోహన్ 50ఏళ్ల సినీ జీవితం పూర్తిచేసుకున్న సందర్భంగా శనివారం శిల్పకళా వేదికలో గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథి చంద్రబాబు మాట్లాడుతూ 'ఏ పనైనా మనసుపెట్టి చేసే వ్యక్తి మురళీమోహన్. సినిమాల నిర్మాణంలో, రియల్‌ఎస్టేట్ రంగంలో ఆయన అద్భుతంగా రాణించారు. ఎంతో మందిని సొంత ఖర్చులతో చదివించి డాక్టర్లు, ఇంజనీర్లుగా తీర్చి దిద్దారు. ఇక వెంకయ్యనాయుడు గారి విషయానికి వస్తే ఆయన రాజకీయాల్లో సిన్సియారిటీకి మారుపేరుగా నిలిచారు. ఆయనకు పద్మ విభూషణ్, పీవీ నరసింహారావు గారికి భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలు రావడం మనందరికీ గర్వకారణం' అన్నారు.

ఎన్టీఆర్‌లోని అనేక మంచి లక్షణాలను ఆదర్శంగా తీసుకుని మురళీమోహన్ ఎంతో ఎత్తుకు ఎదిగారని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు . చివరిగా మురళీమోహన్ మాట్లాడుతూ.. 'నేను ఇవాళ ఈ స్థాయిలో మీ ముందు ఉన్నానంటే అట్లూరి పూర్ణచంద్రరావు గారు పెట్టిన భిక్షే. 1973లో ఆయన నాకు హీరోగా అవకాశం ఇస్తే, ఇండస్ట్రీలో నన్ను నిలబెట్టారు దాసరి గారు. వీరిద్దరినీ నా జీవితంలో మర్చిపోలేను' అన్నారు. 50 ఏళ్ల క్రితం తనకు తొలి అవకాశం ఇచ్చిన అట్లూరి పూర్ణచంద్రరావుకు ఈ సందర్భంగా మురళీమోహన్ ఒక కారును బహుమతిగా అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాటి హీరోయిన్లు ప్రభ, జయచిత్ర, కవిత, సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు, దర్శకుడు రాజమౌళి, నిర్మాతలు అశ్వినీదత్, సురేశ్‌బాబు, సంగీత దర్శకుడు కీరవాణి, నటుడు కృష్ణంరాజు సతీమణి శ్యామల, పార్లమెంట్ సభ్యులు రఘురామ కృష్ణంరాజు, సుజనా చౌదరీ, నటుడు ప్రదీప్, కొల్లి రాము తదితరులు పాల్గొన్నారు.


నవ్య 'దృశ్యం' పేజీలోని మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/fR1qtvv లో చదవండి.





సకల జనుల సంక్షేమం!

ప్రభుత్వం సకల జనుల సంక్షేమానికి పెద్దపీట వేసింది. బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లను కేటాయించగా.. గతేడాదితో పోలిస్తే.. ఈ సారి రూ.2,303.45 కోట్లు ఎక్కువ. ఎస్సీలకు రూ.21,873 కోట్లు, ఎస్టీలకు రూ.13,313 కోట్లు, మైనారిటీలకు రూ.2,262 కోట్లను కేటాయించారు. మహిళా, శిశు సంక్షేమానికి 541 కోట్ల మేర పెంచుతూ.. 2,672 కోట్లు ప్రకటించారు.



ప్రజా సంక్షేమమే లక్ష్యం

అందుకోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

» శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకువస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఇందుకోసం ఎన్ని త్యాగాలు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గత పాలకులు ప్రణాళిక, హేతు బద్ధత లేకుండా చేసిన అప్పులు.. ప్రస్తుతం పెద్ద సవాళ్లుగా మారాయని, సహేతుక కార్యాచరణతో ఈ సవాళ్లను అధిగమిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి తొలి బడ్జెట్‌ను ఓటాన్ అకౌంట్ రూపంలో శనివారం శాసనసభలో ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క దీనిని ప్రవేశపెట్టి బడ్జెట్ ప్రసంగం చేశారు. 123 అంశాలతో ప్రముఖ తత్వవేత్తలు, రాజనీతి శాస్త్రజ్ఞులు, విద్యావేత్తల సూచనలు కలగలిపి బడ్జెట్‌ను ప్రసంగం సాగింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను అయిష్టంగానే ప్రవేశపెడుతున్నామని, కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టిన తర్వాత రాష్ట్రానికి ఎంత మేరకు కేటాయింపులు ఉంటాయనేది పరిగణనలోకి తీసుకొని పూర్తి బడ్జెట్ పెడతామని అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉంటుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు ప్రధాన అంశాలను దృష్టిలో పెట్టుకొని.. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుబారా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తామని, కాళేశ్వరం లాంటి నిరర్థక ప్రాజెక్టులను పెంచుకుంటూ పోమని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ వ్యయం రూ.2,75,891 కోట్లుగా ఉంటుందని, రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లుగా, మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా ప్రతిపాదించారు. ప్రసంగపాఠం ఆయన మాటల్లోనే..

నిస్సహాయులకు సాయం చేయడమే లక్ష్యం..

'అందరి కోసం మనమందరం' అనే స్ఫూర్తితో చిరకాల ప్రజల ఆకాంక్షలు తీర్చుకోవడానికి సరైన వేదిక ఇప్పుడు దొరికిందనే భావన ప్రజల్లో కలుగుతోంది. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావాలనేది మా కృతనిశ్చయం. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఎంతటి సాహసమైనా చేస్తాం. ఎంతటి కష్టాన్నైనా భరిస్తాం. ప్రజలకు నిజమైన ప్రతినిధులుగా ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని మాటిచ్చాం. నిర్బంధాలు, నియంతృత్వ ధోరణులు ఉండవని చెప్పాం. ప్రజా సంక్షేమ కోసం ఆరు గ్యారంటీలు ప్రకటించాం.



ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలకు చట్టబద్ధత కల్పించే ఫైలుపై సీఎం తొలి సంతకం చేశారు. ఇదే మా సంకల్పానికి, చిత్తశుద్ధికి నిదర్శనం. రాష్ట్ర క్లిష్ట పరిస్థితులను ఇదివరకే శ్వేతపత్రం ద్వారా సవివరంగా వెల్లడించాం. గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం కాస్తా పూట గడవడం కూడా కష్టమనేంత కనిష్ఠ స్థాయికి చేరింది. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వకుండా, ప్రజలకు ఏ మాత్రం మేలు చేయని ఆర్భాటాలకు డబ్బు ఖర్చు చేశారు. దీంతో ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. దళితబంధుకు రూ.17,700కోట్లు కేటాయించినా.. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి మేం దుబారా ఖర్చులు తగ్గించాం. గతానికి భిన్నంగా, వాస్తవానికి చేరువగా రాబడులు అంచనా వేసి, కేటాయింపులు చేశాం.

ఆరు హామీల కోసం రూ.53196 కోట్లు..

ఆరు హామీలను అమలు చేయడానికి ఈ బడ్జెట్‌లో రూ.53,196కోట్లు ప్రతిపాదించాం. హామీల అమలు విధివిధానాలు ఖరారయ్యాక పూర్తి నిధులు కేటాయిస్తాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి నెలకు రూ.300కోట్లను ఆర్టీసీకి కేటాయించనున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్యం పొందే సీలింగ్‌ను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. చెల్లింపులు నిరంతరం చేస్తాం. గృహజ్యోతి కింద రూ.500కు సిలిండర్‌తోపాటు 200యూనిట్ల దాకా వినియోగానికి ఉచితంగా విద్యుత్తు అందిస్తాం. ఈ విద్యుత్తు కోసం రూ.2,418 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. రైతాంగానికి 24 గంటలపాటు ఉచితంగా విద్యుత్తు అందిస్తాం. ఇందుకోసం డిస్కమ్‌లకు రూ.16,825 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. రాష్ట్ర నిధులతో పాటు కేంద్ర నిధులను కూడా వినియోగించుకొని కాకతీయ టెక్స్‌టైల్ పార్కును మరింత అభివృద్ధి దిశగా తీసుకెళతాం. రెండు లెదర్ పార్కులను కూడా అభివృద్ధి చేస్తాం. రాష్ట్రం నలుమూలలా ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తాం. డ్రైపోర్టులను అభివృద్ధి చేస్తాం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి వీలుగా కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను ఉపయోగించుకుంటాం. రాష్ట్ర వ్యాప్తంగా ఐటీ పరిశ్రమల విస్తరణ కోసం అమెరికాలోని ఐటీ సర్వ్ అనే సంస్థతో సంప్రదింపులు చేస్తున్నాం. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో రూ.35,752 కోట్లు వెచ్చించినా.. గ్రామాలకు పూర్తిస్థాయిలో సురక్షిత మంచినీరు అందలేదు. స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోకుండా సుదూర ప్రాంతాల నుంచి పైప్‌లైన్ల ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడంతో ఖర్చు ఎన్నో రెట్లు పెరిగి.. సమస్యలు తలెత్తాయి. దీని వల్ల కాంట్రాక్టర్లే లాభపడ్డారు. రానున్న రోజుల్లో మిషన్ భగీరథను ప్రక్షాళన చేస్తాం. వైద్యరంగానికి ఈ బడ్జెట్‌లో రూ.11,500 కోట్లను ప్రతిపాదిస్తున్నాం. ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవన నిర్మాణం చేపడతాం. నిమ్స్ విస్తరణ, సూపర్ స్పెషాలిటీతోపాటు ఇతర ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు చేస్తాం.

మూడు జోన్లుగా రాష్ట్రం

హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా మారుస్తాం. హైదరాబాద్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం. మూసీ ప్రక్షాళనతో పాటు మూసీ పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మార్చే కార్యాచరణ మొదలుపెట్టాం. హైదరాబాద్ మెడలో అందమైన హారంలాగా మూసీనదిని తీర్చిదిద్దుతాం. దీనికోసం రూ.1000 కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదిస్తున్నాం. రైతు బంధు పథకంతో పెట్టుబడిదారులు, అనర్హులే ఎక్కువ లాభం పొందారు. సాగుచేయని, సాగుకు పనికిరాని కొండలు, గుట్టలు, చివరికి రోడ్లు ఉన్న స్థలానికీ రైతు బంధు సాయం అందించారు. ఇకపై సాగుచేసే భూములకే రైతుభరోసా కింద సాయం చేస్తాం. ఎకరానికి రూ.15వేల చొప్పున అందిస్తాం. కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తాం. రైతులకు రూ.2 లక్షల దాకా రుణమాఫీ కోసం త్వరలోనే కార్యాచరణ చేపడతాం. ప్రతి పంటకూ మద్దతు ధర కల్పిస్తాం. బెంగాల్‌లో అమలవుతున్న పంటల బీమాను అధ్యయనం చేసి అమలు చేస్తాం. కౌలు రైతులకు కూడా బీమా అందిస్తాం. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాం. ధరణిపై కమిటీ వేశాం. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ లేన్ రహదారి సౌకర్యం ఏర్పాటు చేస్తాం. రీజినల్ రింగురోడ్డుకు భూసేకరణకు నిధులు కేటాయించి, పనులు చేస్తాం.

మెగా డీఎస్సీ.. జాబ్ క్యాలెండర్

జాబ్ క్యాలెండర్ తయారు చేసే ప్రక్రియను ప్రారంభిస్తాం. మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. 15 వేల మంది కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ త్వరలోనే పూర్తిచేస్తాం. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇస్తాం. స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల సాయం అందిస్తాం. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేస్తాం. దీనికోసం రూ.7740 కోట్లను కేటాయిస్తాం. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు నిర్మించే విధానం తెలంగాణకు శాపంగా మారింది. రూ.లక్షల కోట్ల ఖర్చులో అవినీతి ఎంతో తేల్చాల్సిన బాధ్యత మాపై పడింది. దీనిపై విచారణ జరిపిస్తాం. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటాపై ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రాణహిత-చేవెళ్లతోపాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు అందించే ప్రాజెక్టులను సత్వరం చేపట్టాలని నిర్ణయించాం. నీటిపారుదల శాఖకు రూ.28,024 కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదిస్తున్నాం. నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తాం.

తత్వవేత్తల సూక్తులతో 82 నిమిషాల ప్రసంగం

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగం 82 నిమిషాలపాటు సాగింది. నిర్దేశిత షెడ్యూల్‌కు ఆరు నిమిషాల ముందే ఉదయం 11:54 గంటలకే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూట్‌కేసుతో సభలోకి వచ్చారు. అయితే సభ్యులు నిర్ణీత సమయంలోగా రాకపోవడంతో రెండు నిమిషాలు ఆలస్యంగా బడ్జెట్ ప్రసంగం ప్రారంభమైంది. భారత రాజ్యాంగ పీఠికను గుర్తు చేసుకుంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం.. పలువురు తత్వవేత్తలు, రాజనీతి శాస్త్రజ్ఞుల సూక్తులతో కొనసాగించారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే డిప్యూటీ సీఎంను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. సభను సోమవారం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. కాగా, మండలిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. తొలుత.. సభలోకి ప్రవేశించగానే బీఆర్ఎస్ సభ్యుల సీట్ల వద్దకు వెళ్లి సంప్రదాయంగా కలిశారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ మూడో రోజు కూడా బడ్జెట్ సమావేశాలకు హాజరు కాలేదు. శనివారం శాసనసభకు కేసీఆర్ వస్తారన్న ప్రచారం జరిగినా.. ఆయన రాలేదు.



మండలానికో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'

» బడ్జెట్‌లో రూ.500 కోట్ల కేటాయింపులు

» విద్యారంగానికి రూ.21,389 కోట్లు

» వర్సిటీల్లో మౌలిక సదుపాయాలకు రూ.500 కోట్లు

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): అధునాతన సౌకర్యాలతో ప్రతీ మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరిట ఓ పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించింది. మొత్తంగా విద్యా రంగానికి రూ.21,389 కోట్లను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా ఎస్సీ గురుకుల భవనాల నిర్మాణానికి రూ.1000 కోట్లు, ఎస్టీ గురుకుల భవనాలకు రూ.250కోట్లు, బీసీ గురుకుల భవనాలకు రూ.1546కోట్లు కేటాయించారు. గురుకుల పాఠశాలల సొసైటీ ద్వారా కొత్తగా రెండు ఎంబీఏ కాలేజీల ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలను ప్రైవేటు భాగస్వామ్యంతో ఆధునీకరించనున్నారు. విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.500 కోట్లు కేటాయించారు. కాగా, విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచడం పట్ల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇక, బడ్జెట్‌లో విద్యారంగానికి నామమాత్రపు కేటాయింపులే దక్కాయని టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ అభిప్రాయపడ్డారు.



ఇంటింటికీ ఇంటర్‌నెట్!

» టి-ఫైబర్, ఏఐ ప్రాజెక్టులకు ప్రాధాన్యం

» ఐటీ శాఖకు రూ. 774 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలకు వేగవంతమైన ఇంటర్‌నెట్ ఇవ్వాలన్న లక్ష్యంతో తొమ్మిదేళ్ల క్రితం అట్టహాసంగా ప్రారంభమై.. మూలనపడిన టి-ఫైబర్ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోక్షం లభించనుంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. 33 జిల్లాల్లోని 589 మండలాలు, 12,751 గ్రామ పంచాయతీలు, 10,128 రెవెన్యూ గ్రామాల పరిధిలో 83.58 లక్షల మందికి ఇంటర్‌నెట్‌ను అందించాలన్న లక్ష్యంతో టి-ఫైబర్ ప్రాజెక్టును గత ప్రభుత్వం 2015లో ప్రకటించింది. తొమ్మిదేళ్లు కావస్తున్నా ప్రాజెక్టు సగం కూడా పూర్తవలేదు. ప్రస్తుతం నిధుల్లేక చాలాచోట్ల పనులు నిలిచిపోయాయి. సామాన్యులకూ ఐటీ ఫలాలు అందాలన్న లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్న సర్కార్ ఈ శాఖకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ముఖ్యంగా టి-ఫైబర్ ప్రాజెక్టును పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలనుకుంటోంది. కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీని ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో వినియోగించేలా ఐటీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐటీ శాఖకు రాష్ట్రప్రభుత్వం రూ.774 కోట్లు కేటాయించింది. గతేడాది బడ్జెట్‌లో ఐటీ శాఖకు రూ.362 కోట్లు కేటాయించారు.

మైనార్టీల సంక్షేమానికి 2262 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌లో ఈసారి మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులు పెరిగాయి. మైనార్టీ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం రూ.2262 కోట్లు కేటాయించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఏడాదితో చేసిన కేటాయింపులతో పోలిస్తే ఇది రూ.62కోట్లు అదనం. గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు రూ.2200 కోట్లు కేటాయించింది. కానీ, గత డిసెంబరులో అధికారం కోల్పోయేనాటికి వాటిలో మూడో వంతు నిధులను కూడా కేటాయించలేదు. కాగా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు ఇస్తున్న రూ.లక్ష నగదుకు అదనంగా తులం బంగారం ఇస్తామని ఎన్నికల వేళ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ పథకం అమలుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులను ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపుల నేపథ్యంలో 10 గ్రాముల బంగారం పథకం త్వరలో అమలులోకి రానుంది. అలాగే, ఎన్నికల సమయంలో మైనార్టీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పలు హామీలు ఇచ్చింది. పీహెచ్‌డీ పూర్తి చేసిన మైనార్టీలకు రూ.5లక్షల నగదు ఇందులో ఒకటి. ఈ హామీని ప్రభుత్వం ఇదే ఏడాదిలో అమలు చేసే అవకాశం ఉంది.

మేడారం జాతరకు రూ.110 కోట్లు

మేడారం జాతరకు రూ.110 కోట్లు కేటాయించనున్నాం. భక్తులు సులభంగా బంగారం మొక్కులు తీర్చుకోవడానికి వీలుగా ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభించాం. వేములవాడ, భద్రాచలం, బాసర, జమాలాపురం, ధర్మపురిని మరింత అభివృద్ధి చేస్తాం. టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం. నంది అవార్డులను ఇకనుంచి 'గద్దర్' పేరుతో సినీ, టీవీ కళాకారులకు అందిస్తాం. 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర గీతంగా ప్రకటించాం. రాచరిక ఆనవాళ్లతో ఉన్న రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. తెలంగాణ తల్లుల ప్రతిరూపం ఉట్టిపడేటట్టు తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించాలని నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హుక్కా బార్లను నిషేధించాలని నిర్ణయించాం. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నాం.



అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగాన్ని వినిపిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి. చిత్రంలో సీఎం రేవంత్

బడ్జెట్ సమగ్ర స్వరూపం (రూ. కోట్లలో)

	2022-23 (వాస్తవ)	2023-24 (వాస్తవ)	2023-24 (సవరించిన అంచనా)	2024-25 (బడ్జెట్ అంచనా)
రెవెన్యూ వసూళ్లు	1,59,350	2,16,566	1,78,173	2,05,601
మూలధన వసూళ్లు	45,143	73,106	47,175	68,585
మొత్తం వసూళ్లు	2,04,493	2,89,672	2,25,348	2,74,186
రెవెన్యూ వ్యయం	1,53,406	2,11,685	1,69,141	2,01,177
మూలధన వ్యయం	17,881	37,525	24,178	29,669
రుణాలు, అడ్వాన్సులు	21,248	28,479	18,699	28,043
రుణాల చెల్లింపు	11,987	12,607	12,606	17,002
మొత్తం వ్యయం	2,04,522	2,90,296	2,24,624	2,75,891
రెవెన్యూ మిగులు	5,943	4,881	9,031	4,424
ద్రవ్య లోటు	32,856	38,234	33,785	53,227

పశ్చిమబెంగాల్ తరహాలో పంటల బీమా!

» 'పీఎం-ఎఫ్‌బీవై' ఆధారంగా ప్రత్యేక పథకం

» వచ్చే వానాకాలం సీజన్ నుంచే అమలు

» కౌలు రైతులకూ రైతు బీమా వర్తింపు

» రుణ మాఫీ కోసం ప్రత్యేక కార్పొరేషన్



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వచ్చే వానాకాలం సీజన్ నుంచే పకడ్బందీగా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పీఎం-ఎఫ్‌బీవై)ను ఆధారంగా చేసుకొని 'పశ్చిమ బెంగాల్ తరహాలో కొత్త పథకాన్ని అమలు చేయనుంది. దేశంలోని చాలా రాష్ట్రాల్లో పీఎం ఎఫ్‌బీవై అమలులో ఉంది. కొన్ని రాష్ట్రాలు సొంతంగా పంటల బీమా పథకాలను అమలు చేస్తున్నాయి. అయితే, బీమా కంపెనీలకు చెల్లించిన ప్రీమియం కంటే... నష్ట పరిహారం తక్కువగా వస్తుందనే కారణంతో 2020లోనే కేసీఆర్ ప్రభుత్వం పీఎం- ఎఫ్‌బీవై పథకాన్ని నిలిపివేసింది. దీంతో నాలుగేళ్లుగా ఎలాంటి ప్రకృతి విపత్తులు వచ్చినా రైతులు పంటలు నష్టపోతున్నారు. అయితే, ఎన్నికల హామీలో భాగంగా 'పంటల బీమా పథకం' అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే సరాసరిన పీఎం- ఎఫ్‌బీవైలో చేరితే రైతులకు తక్కువ ప్రయోజనాలు ఉంటాయనే ఆలోచనతో.. కొత్త పథకానికి రూపకల్పన చేస్తోంది. ఈ మేరకు పశ్చిమ బెంగాల్ తరహా పంటల బీమా పథకాన్ని పరిశీలిస్తోంది. అక్కడ బెంగాల్ సస్య బీమా యోజన(బీఎస్‌బీవై) పేరుతో పథకాన్ని అమలు చేస్తున్నారు. ఆహార ధాన్యాలు, నూనె గింజల పంటలకు రైతుల తరఫున పూర్తి ప్రీమియంను బెంగాల్ ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఆలుగడ్డ, చెరకు పంటలకు మాత్రమే ప్రీమియం సొమ్మును రైతుల నుంచి వసూలు చేస్తోంది. గడిచిన నాలుగేళ్లలో బీఎస్‌బీవై పథకం ద్వారా 85లక్షల మంది రైతులు రూ.2,400 కోట్ల పరిహారం పొందారు. దీనిపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారుల బృందాన్ని త్వరలో పశ్చిమ బెంగాల్‌కు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త స్కీం మార్గదర్శకాలు తయారైతే.. వచ్చే వానాకాలం సీజన్ నుంచే పంటల బీమా పథకాన్ని అమలులోకి తేవాలని యోచిస్తోంది. రైతుల తరఫున రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం చెల్లించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఎలాంటి ప్రకృతి విపత్తులు వచ్చినా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కాగా, కౌలు రైతులకు కూడా రైతు బీమా పథకం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సుమారుగా 10 లక్షల మంది కౌలు రైతులకు ఈ పథకాన్ని వర్తింపజేసే అవకాశాలున్నాయి. ఈ పథకం కింద ఏ కారణంతో రైతు చనిపోయినా ఆ కుటుంబానికి రూ.5లక్షల సాయం 'ఎల్ఐసీ' ద్వారా చెల్లిస్తున్న విషయం విదితమే.

రుణమాఫీపై కార్యాచరణ

రుణమాఫీ పథకం విధివిధానాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుంచి నేరుగా ఈ పథకానికి నిధులు కేటాయించడం లేదు. బ్యాంకర్లతో చర్చలు జరిపి.. రుణమాఫీకి సంబంధించిన మొత్తాన్ని వాయిదాల పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని పేరుపై బ్యాంకుల నుంచి రుణం తీసుకొని... రైతులను ఏకకాలంలో రుణ విముక్తులను చేయాలని యోచిస్తోంది. ఆ సొమ్మును బ్యాంకులకు వాయిదా పద్ధతిలో చెల్లించనుంది. బ్యాంకర్లతో చర్చలు, కార్పొరేషన్ ఏర్పాటు తర్వాత రుణమాఫీ అంశం కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.



19 లక్షల ఎకరాలకు రైతుబంద్!

క్షేత్రస్థాయి సర్వే తర్వాత అనర్హుల ఏరివేత.. సాగు భూములకు మాత్రమే రైతు భరోసా

రెండు సీజన్లలో కలిపి ఎకరాకు రూ.15వేలు.. వచ్చే వానాకాలం సీజన్ నుంచే ప్రారంభం

సాగుకు యోగ్యం కాని 19లక్షల ఎకరాలకు సాయం నిలిపివేస్తే రూ.2,850 కోట్లు ఆదా

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రైతు బంధు పథకాన్ని ప్రక్షాళన చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నడుం బిగించింది. సాగుకు యోగ్యంగా లేనప్పటికీ వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న భూములకు పెట్టుబడి సాయాన్ని నిలిపివేయాలని భావిస్తోంది. ఈమేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం బడ్జెట్ ప్రసంగంలో స్పష్టత ఇచ్చారు. ప్రస్తుత యాసంగి సీజన్‌కు పాత పద్ధతిలోనే ఎకరాకు రూ.5 వేల చొప్పున పంపిణీ చేస్తున్నారు. వచ్చే వానాకాలం సీజన్ నుంచి ఎకరాకు రూ.7,500 చొప్పున పంపిణీ చేయనున్నారు. అంటే రెండు సీజన్లకు కలిపి ఏడాదికి రూ.15వేలు అందజేస్తారు. రైతు భరోసా' పేరుతో ఈ పథకం అమలులోకి రానుంది. 'ధరణి' పోర్టల్ ప్రకారం... రాష్ట్రంలో కోటిన్నర ఎకరాలు (151 లక్షల ఎకరాలు) వ్యవసాయ భూముల ఖాతాలో ఉన్నాయి. కానీ, వీటిలో 132లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉన్నాయి. సుమారుగా 19లక్షల ఎకరాలు సాగుకు యోగ్యంగా లేకున్నా వ్యవసాయ భూముల జాబితాల ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జిల్లాల్లో 'నాలా' కన్వర్షన్ కాకుండా ఉన్న భూములే ఎక్కువ. ఇవన్నీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సంస్థల చేతుల్లో ఉన్నాయి. ఇవి కాకుండా గుట్టలు, రాళ్లు, రప్పలు ఉన్న భూమి మరికొంత ఉంది. ప్రస్తుతం రైతు బంధు కింద ఎకరాకు రూ.10వేల చొప్పున... ఏడాదికి రూ. 1,900 కోట్లు ఆయా భూముల యజమానుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. అయితే, వ్యవసాయశాఖ అధికారులతోపాటు రెవెన్యూ శాఖ అధికారులను పురమాయించి.. క్షేత్రస్థాయిలో సర్వే చేయించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. వానాకాలం సీజన్‌లోపే సర్వే పూర్తి చేసి, అనర్హులను తొలగించాలని భావిస్తోంది. తద్వారా రూ.2,850 కోట్లు ఆదా కానున్నాయి. ప్రస్తుతం రైతు బంధు కోసం ఏటా రూ.15,000 కోట్లు ఖర్చు పెడుతున్నారు. దాని స్థానంలో రైతు భరోసా'కు శ్రీకారం చుట్టి... 19 లక్షల ఎకరాలను మినహాయిస్తే ఏడాదికి రూ. 19,800 కోట్లు సరిపోతాయన్న అంచనాలో ప్రభుత్వం ఉంది.

కౌలు రైతులకు సాయంపై మార్గదర్శకాల రూపకల్పన

కౌలు రైతులకు కూడా రైతు భరోసా చెల్లిస్తామని తాజాగా ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో సుమారుగా 21 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వీరిలో అర్హులెందరు? అనర్హులెందరు? ఎంపిక ఎలా చేస్తారు? కౌలుదారుడికి ఇస్తే యజమానికి రైతు భరోసా నిలిపివేస్తారా? లేకపోతే ఇద్దరికీ ఇస్తారా? అనే అంశాలపై స్పష్టత లేదు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందిస్తున్నామని ప్రభుత్వం వెల్లడించింది. కొన్ని రోజుల్లోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.



ప్రజలకు ఆరోగ్య భద్రత

- ఉస్మానియాకు కొత్త భవనం
- వైద్యశాఖలో జాబ్ క్యాలెండర్
- బడ్జెట్‌లో రూ.11,500 కోట్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య రంగానికి ప్రభుత్వం రూ.11,500 కోట్లు కేటాయించింది. మొత్తం బడ్జెట్‌లో వైద్యానికి దక్కిన వాటా 4.16 శాతం. తెలంగాణ ఏర్పాటుకు ముందు కాంగ్రెస్ సర్కారు బడ్జెట్‌లో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించగా.. పెరిగిన వైద్య ఖర్చులు, అవసరాలకు తగ్గట్లు తాజా బడ్జెట్‌లో ఆ పథకానికి రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా వెసులుబాటు కల్పించింది. అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, ఇతర దవాఖానాలు, వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేసి, వాటిని త్వరలో పూర్తిచేస్తామని.. నిమ్స్ విస్తరణకు నిధులను కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనాన్ని త్వరలో ప్రారంభిస్తామని, వైద్య ఆరోగ్య శాఖలో, కొత్త మెడికల్ కాలేజీల్లో సిబ్బంది నియామకాలను తగిన కాలపరిమితితో పూర్తిచేస్తామని వివరించింది. గత ఏడాది బీఆర్ఎస్ సర్కారు వైద్య ఆరోగ్య శాఖకు రూ.12,161 కోట్లు కేటాయించగా.. రేవంత్ సర్కారు అందులో రూ.661 కోట్లను తగ్గిస్తూ రూ.11,500 కోట్లను ప్రకటించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే.. వాస్తవికత ఆధారంగా నిధులను తగ్గించినట్లు వివరించింది. ఉదాహరణకు గత బడ్జెట్‌లో వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో పరికరాలకు 200 కోట్లు, రీయెజెంట్స్‌కు రూ.100 కోట్లను కేటాయించినా.. రూ.కోటి కూడా విడుదల చేయలేదు. అలాంటి కేటాయింపులను ఈ బడ్జెట్‌లో త్యజించినట్లు స్పష్టమవుతోంది.

కాంగ్రెస్ పాలన మాటల గారడి

- బీసీలకు 8 వేల కోట్లేనా?: కిషన్‌రెడ్డి



హైదరాబాద్/న్యూఢిల్లీ/జగిత్యాల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ పాలన అంకెల గారడీ అయితే, కాంగ్రెస్ పాలన అంకెలతోపాటు మాటల గారడీ కూడా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. గత ప్రభుత్వాన్ని తిట్టడానికే ఎక్కువ పేజీలు కేటాయించారు తప్ప, కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాల గురించి ఏమీ చెప్పలేదన్నారు. వ్యవసాయరంగానికి రూ.19,746 కోట్లు కేటాయించినట్లు ప్రకటించగా, ఇందులో రైతు భరోసా, రుణమాఫీ, పంటల బీమా, వడ్డీలేని పంట రుణాలు, విత్తనాభివృద్ధి పరిస్థితి ఏంటని శనివారం ప్రశ్నించారు. రైతు డిక్లరేషన్ చిత్తు కాగితమేనన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు (రూ.28 వేల కోట్లు) ఏమాత్రం సరిపోవని.. కేసీఆర్ సర్కారు చేసిన అప్పులకు చెల్లించాల్సిన వడ్డీకి కూడా సరిపోవని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుకు రూ.5 లక్షల కోట్లు అవసరమని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ ఉత్తుత్తి హామీనే అని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయలేమని దాదాపుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆరోపించారు.

ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవానికి పునాది

అభివృద్ధి వైపు నడిపించేలా బడ్జెట్: ఉత్తమ్



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి పునాది వేసిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించేలా ఉందని అభిప్రాయపడ్డారు. బడ్జెట్‌లో దూరదృష్టి, సమతుల్యత కనిపించాయని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ అనాలోచిత విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనమైందని, దాన్ని సరి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే విధానాన్ని తమ ప్రభుత్వం అనుసరించదని స్పష్టం చేశారు.

వాస్తవ బడ్జెట్:కూనంనేని

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు దగ్గరగా ఉందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా బడ్జెట్ కేటాయించారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలకు 53,981 కోట్లు కేటాయించడం కాంగ్రెస్ నిజాయితీకి నిదర్శన మన్నారు.

సంక్షేమ గ్యారంటీలు!

(మొదటిపేజీ తరువాయి)

ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాంతో, కేటాయింపుల్లో అస్పష్టత కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కే పరిమితమైంది.



గ్యారెంటీల అమలు దిశగా..

ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్‌లో సర్కారు పెద్దపీట వేసింది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం, గృహజ్యోతి పథకాల అమలుకు రూ.53,196 కోట్లను కేటాయించింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, పథకాల విధివిధానాలు రూపొందించిన తర్వాత పూర్తిస్థాయి నిధులను కేటాయిస్తామని తెలిపింది. ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ఒక్కో నియోజకవర్గంలో 3,500 మందికి మంజూరు చేస్తామని ప్రకటించడమే కాకుండా ఇందుకు రూ.7,740 కోట్లను కేటాయించింది. అర్హులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు అందించే గృహజ్యోతి పథకానికి రూ.2,418 కోట్లు ప్రతిపాదించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి నెలకు రూ.300 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. బెంగాల్ తరహాలో పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని వెల్లడించింది. రైతు భరోసా కింద ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇస్తూనే.. ఆ మేరకు నిధులనూ కేటాయించింది! కాకపోతే.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో ఆయా పథకాలకు నిర్దిష్టంగా కేటాయింపులు కాకుండా ఆయా శాఖల పేరిటే కేటాయింపులు జరిపింది! ఓటాన్ అకౌంట్ అయినా రెండు కొత్త పథకాలకూ శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా మండలానికో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. గురుకుల సొసైటీ ద్వారా రెండు ఎంబీఏ కాలేజీలను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. అంతేనా, గురుకుల పాఠశాలల శాశ్వత భవన నిర్మాణాలకు రూ.1,250 కోట్ల నిధులను కేటాయించింది. లండన్‌లోని థేమ్స్ తరహాలో మూసీ నదిని ప్రక్షాళన చేయాలని కంకణం కట్టుకున్న సర్కారు.. ఇందుకు బడ్జెట్లో వెయ్యి కోట్లను కేటాయించింది. పరీవాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మార్చే కార్యాచరణ మొదలు పెట్టామని, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కింద పాదచారుల జోన్లు, చిల్డ్రన్స్ థీమ్ పార్కులు, పీపుల్స్ ప్లాజాలు, హెరిటేజ్ జోన్లు, హాకర్ జోన్లు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లను అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించింది! ఓఆర్ఆర్ లోపల పట్టణ ప్రాంతం; ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య పెరీ అర్బన్; ఆర్ఆర్ఆర్ అవతల గ్రామీణ జోన్‌గా అభివృద్ధి ప్రణాళికలకు సంకల్పం చెప్పుకొంది! గత బడ్జెట్‌తో పోలిస్తే.. బీసీ సంక్షేమానికి నిధులు పెంచింది!

ఓటాన్ అకౌంట్‌లోనే సంస్కరణల పథం

సాధారణంగా గత బడ్జెట్‌తో పోలిస్తే పరిమాణాన్ని పెంచడానికే ప్రభుత్వాలు పెద్దపీట వేస్తాయి. కానీ, రేవంత్ సర్కారు ఓటాన్ అకౌంట్లోనే సాహసోపేత చర్యకు దిగింది. బడ్జెట్ పరిమాణాన్ని గణనీయంగా కుదించింది. "గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉంది. ప్రజలను మేం అలాంటి భ్రమల్లోకి నెట్టదల్చుకోలేదు. వాస్తవాలకు దగ్గరగా, రాబడులను పక్కాగా అంచనా వేసి బడ్జెట్‌ను రూపొందించాం" అని బడ్జెట్ ప్రారంభంలోనే ప్రకటించింది. అన్నట్లుగానే 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం రూ.29,669 కోట్లను ప్రతిపాదించింది. అలాగే, ఓటాన్ అకౌంట్ కనక తొలి నాలుగు నెలల కాలానికి రూ.78,911.23.79 కోట్లను ప్రతిపాదించింది. నిజానికి, గత (2023-24) ఆర్థిక సంవత్సరానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,90,396 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టింది. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రూ.2,24,624.87 కోట్లకు సవరించింది. అంటే, ఏకంగా రూ.65,772 కోట్లను తగ్గించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే.. ఓటాన్ అకౌంట్ పరిమాణాన్ని రూ.14,505 కోట్లు తగ్గించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత బడ్జెట్ పరిమాణాన్ని తగ్గించడం ఇది రెండోసారి. 2019లో కూడా ఓటాన్ అకౌంట్‌ను ముందుగా ప్రవేశపెట్టి, తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పట్లో ఓటాన్ అకౌంట్‌కు రూ.1,82,016 కోట్లు ప్రతిపాదించి.. పూర్తిస్థాయి బడ్జెట్లో ఏకంగా రూ.35 వేల కోట్లు కోత కోశారు. 2019-20 బడ్జెట్‌ను రూ.1,46,492 కోట్లకే ప్రతిపాదించారు. సాధారణంగా కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను ఎక్కువగా అంచనా వేస్తూ ఉంటారు. బడ్జెట్ లెక్కలు తప్పడానికి ఇది కూడా ఒక కారణం. కానీ, ఈసారి రేవంత్ సర్కారు కేంద్ర గ్రాంట్లనూ వాస్తవ ఆదాయాల ఆధారంగానే పెట్టింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పద్దు కింద రూ.41,259 కోట్లు వస్తాయని అంచనా వేసింది. కానీ.. డిసెంబరునాటికి రూ.4,978 కోట్లు (12.07%) మాత్రమే వచ్చాయి. 2022-23లో రూ.41,001 కోట్లను అంచనా వేయగా.. కేవలం రూ.13,179 కోట్లు (32.14%) మాత్రమే సమకూరాయి. ఇలా గ్రాంట్లను అధికంగా చూపి, అప్పట్లో భారీ బడ్జెట్లను రూపొందించిందన్న విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలోనే, రేవంత్ సర్కారు జాగ్రత్తలు తీసుకుంది. కేంద్ర గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్ల కింద రూ.21,075 కోట్లు వస్తాయని అంచనా వేసింది. అలాగే, కొత్త ఆర్థిక సంవత్సరంలో రూ.59,625 కోట్ల అప్పును తీసుకుంటామని బడ్జెట్లోనే ప్రకటించింది.

గత ప్రభుత్వ తీరుపై విమర్శలు

తాము వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నామని చెప్పిన భట్టి విక్రమార్క.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటాలు, అంకెల గారడీకి పాల్పడిందని బడ్జెట్‌లోనే విమర్శించారు. బడ్జెట్లో కేటాయింపులు జరిపారని, వాస్తవంగా ఖర్చు మాత్రం చేయలేదని గణాంకాలతో వివరించారు. "దళిత బంధు పథకం కింద రూ.17,700 కోట్ల నిధులను ప్రతిపాదించిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. 2021-22 బడ్జెట్‌లో ఎస్సీల అభివృద్ధికి రూ.4,874 కోట్లు, గిరిజనుల అభివృద్ధికి రూ.2,918 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.1,437 కోట్లను కేటాయించింది. అంత మొత్తం ఖర్చు చేయలేదు. రైతులకు వడ్డీ లేని రుణాల కోసం 2014-15 నుంచి 2023-24 వరకు రూ.1,067 కోట్లు ప్రతిపాదించి, కేవలం రూ.297 కోట్లను మాత్రమే ఖర్చు చేసింది. మహిళల కోసం 2014-15 నుంచి 2023-24 వరకు రూ.7,848 కోట్లను ప్రతిపాదించి, కేవలం రూ.2,685 కోట్లను మాత్రమే వ్యయం చేయగలిగింది. ఇలా సమాజంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళల కోసం గొప్పలు చెప్పుకోవడానికి బడ్జెట్‌లలో పథకాలు, నిధులు ప్రకటించిందే తప్ప.. వాటిని విడుదల చేయలేదు" అని ఆరోపించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.13,02,371 కోట్ల నుంచి రూ.14,49,708 కోట్లకు పెరిగిందని చెబుతూనే.. 2022-24 మధ్య కాలంలో ఆర్థిక వృద్ధి రేటు క్షీణించిందని గత ప్రభుత్వాన్ని తప్పుబట్టింది. ద్రవ్యోల్బణం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఐదో స్థానంలో ఉందని; 2023 డిసెంబరులో తెలంగాణలో 6.65 శాతంగా ఉన్న వినియోగదారుల ధరల సూచీ 5.69 శాతంగా ఉన్న దేశ సగటుతో పోలిస్తే చాలా ఎక్కువని వెల్లడించింది. వ్యవసాయ రంగంలో పంటల ద్వారా వచ్చే స్థూల విలువ మైనస్ 6.8 శాతం వృద్ధి రేటుగా నమోదైందని, పలు ఇతర రంగాలు కూడా వృద్ధి రేటులో తరుగుదలను నమోదు చేశాయని వెల్లడించారు. తలసరి ఆదాయం 2023-24లో రూ.3,43,297కు పెరిగినా.. వృద్ధి రేటు మాత్రం క్షీణించిందని తెలిపారు. వెరసి, "సరైన ప్రణాళికలతో అడ్డంకులను అధిగమిస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు. ఇది 'మా ప్రభుత్వం' అని ప్రజలు భావించేలా బాధ్యతతో వ్యవహరిస్తాం. మా ఈ నిర్ణయానికి గతంలో జరిగిన తప్పులు.. చేసిన అప్పులు.. ఏవీ అడ్డం కావు, కాలేవు" అని స్పష్టం చేశారు.

ఉపాధికి ఊతంగా మూసీ

బడ్జెట్‌లో రూ.1000 కోట్ల కేటాయింపు

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మురికికి పర్యాయపదంగా మారిపోయిన మూసీనదిని ఉపాధి కల్పన జోన్‌గా మారుస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మధ్యంతర బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించింది. మూసీ అంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దానిని సమూలంగా మార్చేస్తామని, మూసీని పునరుజ్జీవింపజేయటానికి వడివడిగా అడుగులు వేస్తున్నామని తెలిపింది. అందుకనుగుణంగానే మూసీకి తొలి బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చింది. తూర్పున ఔటర్ రింగ్ రోడ్డు గౌరెల్లి నుంచి పశ్చిమాన ఔటర్ రింగ్ రోడ్డు నార్సింగి వరకు 55 కి.మీ.ల మేర మూసీని అభివృద్ధి చేయడానికి ఎంఆర్‌డీసీఎల్ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మూడేళ్లలో మూసీ అభివృద్ధి పనులు పీపీపీ పద్ధతిలో పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. విదేశాల్లో పలు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను పరిశీలించిన అధికారుల బృందం మూసీ అభివృద్ధికి రూ.58,110 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేశారు. మూసీనది అభివృద్ధిలో భాగంగా పీపుల్స్ ప్లాజాలు, సైకిల్ ట్రాక్‌లు, గ్రీన్‌స్పేస్‌లు, హాకర్‌జోన్‌లు, వంతెనలు, వినోద, పర్యాటక ప్రాంతాలు, క్రీడా సౌకర్యాలు, పార్కింగ్ ప్రాంతాలు, వాణిజ్య, రిటైల్ స్థలాలు, ఆతిథ్య మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మూసీనదికి ఇరువైపులా అందుబాటులో ఉన్న భూమిని పూర్తిగా వినియోగంలోకి తీసుకొచ్చి మౌలిక సదుపాయల అభివృద్ధికి ఉపయోగించనున్నారు. మూసీలో స్వచ్ఛమైన నీరు ప్రవహించేవిధంగా చర్యలు చేపట్టడంతో పాటు మురుగును పూర్తిగా మళ్లించడం, ట్రీట్‌మెంట్ చేయడంపై దృష్టి పెట్టనుంది. మూసీ వెంట వివిధ ప్రైవేటు సంస్థల సహకారంతో రెస్టారెంట్‌లు, వాటర్ ఎమ్యూజ్‌మెంట్ల వంటి వాటి కల్పన కోసం మౌలిక సదుపాయాలను కల్పించనుంది. బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ వివరాలను వెల్లడించింది. హైదరాబాద్ మెడలో అందమైన హారంలా మూసీ నదిని మారుస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాగా, నగరంలో మెట్రోను విస్తరిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ.. బడ్జెట్‌లో కేటాయింపులు జరపలేదు. రెండో దశ విస్తరణ డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) చేతికి అందిన తర్వాత నిధులు కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోందని మెట్రోకు చెందిన ఓ అధికారి తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తెలంగాణకు పాలనా కేంద్రం మాత్రమే కాదని, యావత్ రాష్ట్రానికి గుండెకాయ వంటిదని ప్రభుత్వం పేర్కొంది. 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో పురపాలక శాఖకు రూ.11,692 కోట్ల నిధులు కేటాయించిన ప్రభుత్వం.. పట్టణ ప్రాంతాల అభివృద్ధి, మూసీ ప్రక్షాళన కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు బడ్జెట్‌లో పేర్కొంది. కాగా, గత ఏడాది బడ్జెట్‌లో పురపాలకశాఖకు రూ.11,372 కోట్లు కేటాయించారు. ఈసారి దానికి రూ.320 కోట్లు అదనం.




మూడు జోన్లుగా విభజన

తెలంగాణలో అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా చేస్తామని పునరుద్ఘాటించింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ పట్టణ ప్రాంతంగా, ఔటర్ రింగు రోడ్డు- రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ఉన్న ప్రాంతాన్ని పెరి అర్బన్ జోన్‌గా (పట్టణ శివారు ప్రాంతాలు), రీజినల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ప్రాంతాన్ని గ్రామీణ జోన్‌గా గుర్తించి.. అందుకు తగిన ప్రణాళికలు తయారు చేయనున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపింది.

ఏడేళ్లలో 1354.70 కోట్లు కేటాయించి 9.12 కోట్లు విడుదల చేశారు

గత ప్రభుత్వ హయాంలో మూసీ దుస్థితి

గత ప్రభుత్వం మూసీ సుందరీకరణకు ఏటా బడ్జెట్‌లో వందల కోట్లు కేటాయింపులు చేసినా నిధులు ఇవ్వలేదు. గత బడ్జెట్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.200 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించి నయా పైసా ఇవ్వలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.200 కోట్లను కేటాయించినా పైసా ఇవ్వలేదు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి రూ.200 కోట్లు కేటాయిస్తే.. రూ.6కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. ఇందులో సగం వరకు మూసీనది అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌ఎమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోయాయి. మిగతా నిధులతో సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ పనులను ఎంఆర్‌డీసీఎల్ ఆధ్వర్యంలో చేపట్టారు. 2017-18 రాష్ట్ర బడ్జెట్‌లో మూసీనదికి రూ.377.35 కోట్ల నిధులు కేటాయిస్తే కేవలం రూ.32లక్షలను మాత్రమే విడుదల చేశారు. 2018-19 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.377.35 కోట్లను కేటాయించగా, రూ.2.80 కోట్లు విడుదల చేశారు. 2019-20, 2020-21 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్ ప్రసంగాలలో మూసీ సుందరీకరణను ప్రస్తావించినా నిధుల కేటాయింపుపై స్పష్టతనివ్వలేదు. ఈ విధంగా గత ఏడేళ్లలో మూసీ సుందరీకణకు బడ్జెట్‌లో 1354.70 కోట్లను కేటాయిస్తే కేవలం 9.12 కోట్లను మాత్రమే విడుదల చేశారు.





గృహజ్యోతికి రూ. 2,418 కోట్లు

తొలి విడతలో 34.59 లక్షల మందికి రాయితీ

బడ్జెట్‌లో విద్యుత్ సబ్సిడీ రూ.16,825 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీల్లో కీలకమైన గృహజ్యోతి తొలి విడత అమలుకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద ప్రస్తుతం 34.59 లక్షల మందికి 200 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్తును అమలు చేయనున్నారు. ఫిబ్రవరి నుంచే గృహజ్యోతి అమల్లోకి వచ్చింది. పథకానికి అర్హులైనవారు మార్చిలో బిల్లులు కట్టాల్సిన అవసరం లేదు. కాగా, డిస్కమ్‌లకు ఏటా ఇచ్చే సబ్సిడీని ప్రభుత్వం పెంచింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.16,825 కోట్లను రాయితీగా ఇస్తామని బడ్జెట్‌లో పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇది రూ.11,500 కోట్లుగా ఉంది. మరోవైపు రూ.16 వేల కోట్లతో 27.48 లక్షల మంది రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు అందించనున్నారు.



గురుకులాలకు మహర్దశ

సొంత భవనాల కోసం రూ. 2,796 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని గురుకులాలకు మహర్దశ రాబోతోంది. ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలను నిర్మించేందుకు సర్కారు తాజా ఓట్-ఆన్-బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సాధారణ గురుకులాలు 1,022 ఉన్నాయి. వీటిలో 394 మాత్రమే సొంత భవనాల్లో.. 628 గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. సొంత భవనాల నిర్మాణానికి రూ.2,796 కోట్లను సర్కారు కేటాయించగా.. ఇందులో బీసీ గురుకులాలకు రూ.1,546 కోట్లు, ఎస్సీ గురుకులాలకు రూ.వెయ్యి కోట్లు, గిరిజన గురుకులాలకు రూ.250 కోట్లు దక్కనున్నాయి. దీంతోపాటు.. గురుకుల విద్యాసంస్థల పరిధిలో కొత్తగా రెండు మేనేజ్‌మెంట్(ఎంబీఏ) కాలేజీలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.



ఇందిరమ్మ ఇంటికి నిధులు

రూ. 7,740 కోట్లు కేటాయించిన సర్కారు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ.. ఇందిరమ్మ ఇల్లు పథకానికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కింది. ఈ హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.7,740 కోట్లను కేటాయించింది. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి... అలాగే స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్టు ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో ప్రకటించింది. కాగా గత ప్రభుత్వం 'గృహలక్ష్మి' పథకం కింద సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించినా... పూర్తిస్థాయిలో ఆ పథకం అమలుకు నోచుకోలేదు.



పంచాయతీరాజ్ శాఖకు రూ.8,654 కోట్లు అదనం

హైదరాబాద్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ముఖ్యమైన మహాలక్ష్మి, చేయూత పథకాల అమలుకు బడ్జెట్‌లో రూ.8,654 కోట్లు అదనంగా ప్రతిపాదించారు. గత బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు రూ.31,426 కోట్లు కేటాయించగా.. కొత్త సర్కారు రూ.40,080 కోట్లు ప్రతిపాదించింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రధానంగా ఈ నిధులను వెచ్చించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. గత ప్రభుత్వంలో పంచాయతీలు స్వతంత్రంగా నిధులు వాడుకునే అవకాశం లేకుండా ఆంక్షలు విధించడంతో అభివృద్ధి పనులు చేపట్టలేక సర్పంచ్‌లు అవస్థలు పడ్డారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా స్వతంత్రంగా నిధులు వాడుకునేలా వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదించిన కారణంగా పంచాయతీరాజ్ శాఖకు కేటాయించిన రూ.40,080 కోట్ల నిధుల్లో ఏ విభాగానికి ఎంత అనేది వర్గీకరించలేదు.



'ప్రాణహిత-చేవెళ్ల'కు జీవం

» ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాలోకి పథకం

» ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.28,024 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రీ డిజైన్ పేరుతో తెరమరుగైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి చేపట్టాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు అనుగుణంగా ముందడుగు వేసింది. 2024-25 బడ్జెట్‌లో నీటి పారుదల ప్రాజెక్టులకు రూ.28,024 కోట్లను సర్కారు ప్రతిపాదించింది. ఇందులో ప్రభుత్వం చేపట్టే ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి పథకాలను చేర్చింది. ఇక, కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పరిస్థితి ఆశాజనంగా లేకపోవడంతో ఆ ప్రాజెక్టుపై నిపుణుల కమిటీ నివేదిక వచ్చే దాకా పైసా ఖర్చు పెట్టే అవకాశాల్లేవని తెలుస్తోంది. కాళేశ్వరం, సీతారామ వంటి ప్రాజెక్టులను ముట్టుకుంటే భారీగా నిధులు ఖర్చయ్యే అవకాశం.. పనులు చేపడితే ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితులు లేకపోవడంతో.. తక్కువ వ్యయంతో, తక్కువ వ్యవధిలో ఎక్కువ ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ఓట్ ఆన్ అకౌంట్‌లో ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది.

7 లక్షల ఎకరాలకు కొత్తగా నీళ్లిస్తాం: ఉత్తమ్

2024-25 ఆర్థిక సంవత్సరంలో 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ ప్రకటించారు. గత ప్రభుత్వం తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టుకు నీళ్లిచ్చే ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో పాటు ఎస్ఎల్‌బీసీ టన్నెల్, కొడంగల్-నారాయణపేట వంటి ప్రాజెక్టులకు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. చిన్న కాళేశ్వరం, చనకా-కొరాటా, మొడికుంటవాగు వంటి ప్రాజెక్టులను పీఎం కృషి సించాయీ యోజన కింద కేంద్రం సహాయంతో చేపడతామని ఉత్తమ్ వెల్లడించారు.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన ప్రాధాన్య ప్రాజెక్టులు

ప్రాజెక్టు	ఇంకా ఖర్చు చేయాల్సింది	ఆయకట్టు
పాలమూరు-రంగారెడ్డి	రూ.2,050 కోట్లు(అంచనా)	2.8 లక్షల ఎకరాలు
ప్రాణహిత-చేవెళ్ల	రూ.9,000.59 కోట్లు	2 లక్షల ఎకరాలు
ఇందిరమ్మ వరద కాలువ	రూ.1,971 కోట్లు	2.02 లక్షల ఎకరాలు
దేవాదుల ఎత్తిపోతల	రూ.3,687.72 కోట్లు	1.91 లక్షల ఎకరాలు
కల్వకుర్తి ఎత్తిపోతల	రూ.357.47 కోట్లు	1.44 లక్షల ఎకరాలు
జవహర్ నెట్టెంపాడు	రూ.43.84 కోట్లు	98 వేల ఎకరాలు
ఎస్ఎల్‌బీసీ టన్నెల్	రూ.4,467 కోట్లు	1.27 లక్షల ఎకరాలు
రాజీవ్ భీమా	రూ.8 కోట్లు	45 వేల ఎకరాలు
కొమరం భీం	రూ.101.22 కోట్లు	22 వేల ఎకరాలు
కోయిల్‌సాగర్	రూ.64.82 కోట్లు	12 వేల ఎకరాలు
చిన్న కాళేశ్వరం	రూ.283.37 కోట్లు	45 వేల ఎకరాలు
చనకా కొరాటా	రూ.980.93 కోట్లు	50 వేల ఎకరాలు
నారాయణపేట-కొడంగల్	రూ.2,950.50 కోట్లు	లక్ష ఎకరాలు

సాగు భూమికే భరోసా!

(మొదటిపేజీ తరువాయి)



ఉందన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత అసెంబ్లీలోని తన చాంబర్లో శనివారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త సచివాలయం, అమర వీరుల స్థూపం, అంబేడ్కర్ విగ్రహం నిర్మాణాలకు సంబంధించి అంచనాలు, చెల్లింపులు, నాణ్యతా లోపాలపైనా విచారణకు ఆదేశిస్తామని ప్రకటించారు. పది పైసల పనికి పది రూపాయలు ఖర్చు పెట్టినప్పుడు అది అద్భుతమైన నిర్మాణం ఎలా అవుతుందని నిలదీశారు.

అక్కర్లేని ప్రాజెక్టుల టెండర్లు రద్దు చేస్తాం

సాగునీటికి సంబంధించి 70-80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని, 40-50 శాతం పూర్తయిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని కొనసాగిస్తామని, అక్కర్లేని.. కమీషన్ల కోసం పిలిచిన టెండర్లను రద్దు చేస్తామని సీఎం రేవంత్ పునరుద్ఘాటించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలే రూ.16 వేల కోట్ల వరకు కట్టాల్సి వస్తోందని, తిన్నా.. తినకపోయినా మిత్తి కట్టాల్సిందేనని తెలిపారు. తెచ్చిన అప్పునకు మిత్తి కట్టలేక అవమానంతో రైతు ఆత్మహత్య చేసుకున్నట్లుగానే ప్రస్తుతం ప్రభుత్వ పరిస్థితి ఉందన్నారు. "అబద్ధాల ప్రాతిపదికన బడ్జెట్‌ను పెట్టాలని మేం అనుకోలేదు. వాస్తవాల ఆధారంగానే పెట్టాం. అందుకే, గత ఏడాది కంటే బడ్జెట్ పరిమాణం తగ్గింది. మొదటి రోజు అబద్ధం చెబితే ఏడాదంతా చెబుతూ ఉండాల్సి వస్తుంది. వాస్తవాల ప్రాతిపదికన బడ్జెట్ పెట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను అభినందిస్తున్నాను" అని రేవంత్ అన్నారు. బడ్జెట్ అంటేనే అబద్ధాలకు పర్యాయ పదంగా కేసీఆర్ మార్చేశారని, వాస్తవ లైన్లోకి తీసుకురావడానికి భట్టి విక్రమార్క శ్రమించారని కితాబునిచ్చారు.

రుణమాఫీపై బ్యాంకర్లతో చర్చలు

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకం అమలుపై బ్యాంకర్లతో మాట్లాడుతున్నామని, వారి మొత్తం రుణాలను ప్రభుత్వం బదిలీ చేసుకుంటుందని, వాయిదాల పద్ధతిలో బ్యాంకర్లకు ప్రభుత్వం చెల్లిస్తుందని సీఎం రేవంత్ పునరుద్ఘాటించారు. "మేడిగడ్డకు ఎమ్మెల్యేలను తీసుకెళ్లే అంశాన్ని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. అన్ని పార్టీల శాసనసభాపక్ష నేతలను ఆహ్వానించాలంటూ ఆయనకు ఇప్పటికే సూచించాం. నేను కూడా వెళుతున్నాను" అని రేవంత్ వివరించారు. అయితే, కేఆర్ఎంబీపై నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ.. సభ పెట్టుకున్న రోజునే మేడిగడ్డ పర్యటన పెట్టడంపై స్పందిస్తూ.. ఆ తేదీకి ఒకరోజు వెనకో, ముందో జరపాలని బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ కోరితే ప్రభుత్వంలో మాట్లాడి వెసులుబాటు కల్పిస్తామని తెలిపారు. కేసీఆర్ సభకు వస్తే చూద్దామని అనుకుంటే ఆయన సీట్లో కనిపించట్లేదన్నారు. "మేడిగడ్డ పియర్‌ల కుంగుబాటుపై విజిలెన్స్ విచారణ చేశాం. న్యాయ విచారణకూ ఆదేశించాం. కళ్ల ముందు మేడిగడ్డ కూలినట్లు కనిపిస్తోంది. కానీ, సాంకేతిక నిపుణులు అధ్యయనం చేసి నివేదిక ఇవ్వకుండా బాధ్యతగల కుర్చీలో ఉండి ఏది మాట్లాడినా అర్ధ సత్యమే అవుతుంది. గత ప్రభుత్వం చెప్పింది నిజమా? నిర్మాణసంస్థ చెబుతున్నది నిజమా? తప్పుకు కారణం ఎవరు? తదితర వివరాలన్నీ తేల్చేందుకే న్యాయ విచారణకు ఆదేశించాం" అని వివరించారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధమైన హక్కు అని, వాటిని తీసుకోకుండా ఉండేంత మూర్ఖత్వం తమ ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను కచ్చితంగా తెచ్చుకుంటామని, మిగిలినవీ అడిగి తెచ్చుకుంటామని తెలిపారు.

ఆనాడు నన్ను బీఏసీకి అనుమతించారా?

అసెంబ్లీ పరిధిలో ఏది జరిగినా స్పీకర్ అనుమతితో జరుగుతుందని, ఐదేళ్లు శాసనసభా వ్యవహారాల మంత్రిగా పని చేసిన హరీశ్ రావుకు ఈ విషయం తెలియదా!? అని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఏసీలోకి హరీశ్‌ను అనుమతించకపోవడంపై ఈ మేరకు స్పందించారు. "2014లో టీఏసీ సభ్యులుగా నాది, ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్లను టీడీపీ అధ్యక్షుడు నామినేట్ చేశారు. మేం లోపలికి వెళ్లాక.. ఒకరినే అనుమతిస్తామని అన్నారు. రెండో వ్యక్తిని అనుమతించేది లేదని చెప్పారు. రెండో పేరుగా వేరొకరిని ఎంపిక చేస్తే అనుమతిస్తామనీ అన్నారు. ఆ సమావేశంలో హరీశ్ రావూ ఉన్నారు" అని గుర్తు చేశారు. సీఎం హోదాలో వాడుతున్న భాషపై విమర్శలు వస్తున్నాయన్న ప్రశ్నకు.. 'తెలంగాణ భాష ఇంతే కదా' అని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు.

జగ్గారెడ్డి దగ్గర జాబితా ఉంటే పార్టీ నిర్ణయిస్తుంది

కాంగ్రెస్ పార్టీలో చేరే ఎమ్మెల్యేల జాబితా జగ్గారెడ్డి దగ్గర ఉంటే.. దానిపై పార్టీ కూర్చుని నిర్ణయం తీసుకుంటుందని సీఎం రేవంత్ అన్నారు. జగ్గారెడ్డి చెబుతున్నట్లు.. 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావాలనుకుంటే.. వారిని తీసుకుంటారా అన్న ప్రశ్నకు ఆయన స్పందించారు. "జగ్గారెడ్డి అన్న మాటలు నా దృష్టికి రాలేదు. అన్నాడో లేదో కూడా తెలియదు. అని ఉంటే.. ఆ లిస్టు ఆయన దగ్గరుంటే.. అప్పుడు పార్టీ కూర్చుని నిర్ణయిస్తది" అని అన్నారు. ప్రజా పాలన నచ్చి.. కలిసి పని చేయాలనుకుంటున్న విపక్ష ఎమ్మెల్యేలకు ఏం చెబుతారన్న ప్రశ్నకు.. 'కలుపుకొనిపోతామ'న్నారు. తనను కలిసేందుకు రావచ్చునని ఎమ్మెల్యేలకు సభలోనే చెప్పానన్నారు.

అప్పులు, వడ్డీలకే 35,869 కోట్లు

» మొత్తం బడ్జెట్‌లో ఇవి 13 శాతం

» రూ.20,658 కోట్ల పన్నేతర రాబడి అంచనా

» కేంద్ర పన్నుల్లో వాటా 25,639 కోట్లు

» రాష్ట్ర ప్రభుత్వ ఖర్చు 2,75,891 కోట్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వానికి అప్పులు, వడ్డీ చెల్లింపులు భారంగా పరిణమించనున్నాయి. వీటి చెల్లింపులకే రూ.35,869 కోట్లు హరించుకుపోతాయని ప్రభుత్వం ప్రకటించింది. రూ.2,75,891 కోట్ల ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో అప్పుల అసలు చెల్లింపుల కింద రూ.13,117.60 కోట్లు, వడ్డీ చెల్లింపుల కింద రూ.22,751.82 కోట్లు ఉంటాయని అంచనా వేసింది. ఇవి రెండూ కలిపి రూ.35,869.42 కోట్లు. తాజా బడ్జెట్‌లో ఇవి 13 శాతం. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు రూ.6.71 లక్షల కోట్ల వరకు ఉన్నాయి. వీటికి ఏటేటా అసలు, వడ్డీల సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా మరో రూ.59 వేల కోట్ల అప్పు తీసుకుంటామని ప్రభుత్వం ప్రతిపాదించింది.

పన్ను రాబడి రూ.1.38 లక్షల కోట్లు

ఈసారి రాష్ట్ర సొంత పన్ను రాబడి రూ.1,38,228 కోట్లు ఉంటాయని సర్కారు అంచనా వేసింది. మొత్తం రెవెన్యూ రాబడులు రూ.2,05,601 కోట్లు ఉంటాయని, అందులో పన్నుల రూపంలో రూ.1.38 లక్షల కోట్లు ఉంటాయని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సొంత పన్నుల ద్వారా రూ.1,31,028 కోట్లను అంచనా వేయగా.. తాజా ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో ప్రభుత్వం దీనిని రూ.1,18,195 కోట్లకు సవరించింది. కాగా, పన్నేతర రాబడుల కింద ఈసారి రూ.20,658 కోట్లను అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పద్దు కింద రూ.22,808 కోట్లను అంచనా వేయగా.. ఈ డిసెంబరు నాటికి రూ.20,331 కోట్లు(89.14%) సమకూరాయి. ప్రధానంగా భూముల అమ్మకం, రింగురోడ్డు టోల్ వసూళ్ల కాంట్రాక్టుల వల్ల ఈ సొమ్ము సమకూరింది. ఇలాంటి ఆశాజనక రాబడులు ఉన్నందున.. ఈసారి కూడా పన్నుయేతర రాబడుల కింద రూ.20 వేల కోట్లకుపైగా అంచనా వేసింది. కేంద్ర పన్నుల్లో వాటా కింద రూ.25,639 కోట్లు, మూలధన రాబడులు రూ.68,585 కోట్లు ఉంటాయని అంచనా వేసింది. ఈ మూలధన రాబడుల్లోనే రూ.59,625 కోట్ల అప్పులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈసారి రెవెన్యూ వ్యయం రూ.2,01,177 కోట్లు, మూలధన వ్యయం రూ.29,669 కోట్లు ఉంటుందని, మొత్తం రాష్ట్ర ప్రభుత్వ వ్యయం రూ.2,75,891 కోట్లు ఉండబోతుందని ప్రకటించింది. కాగా.. ఈ ఆర్థిక సంవత్సరంలో అంతరాష్ట్ర సెటిల్‌మెంట్ కింద ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.17,828 కోట్లు వస్తాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంచనా వేసింది కానీ.. ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం దాని గురించి ప్రస్తావించలేదు.

వ్యవసాయానికి తగ్గిన కేటాయింపులు



» గతేడాదితో పోలిస్తే 5,206 కోట్లు తక్కువ

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): గతేడాదితో పోలిస్తే ఈ సారి బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు తగ్గాయి. 2023- 24 వార్షిక బడ్జెట్‌లో అప్పటి ప్రభుత్వం వ్యవసాయానికి రూ.24,952 కోట్లు కేటాయించింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ.19,746 కోట్లే కేటాయించింది. గతేడాదితో పోలిస్తే కేటాయింపులు రూ.5,206 కోట్లు తగ్గాయి. గత ప్రభుత్వం రైతు బంధు, రైతు బీమా, రుణ మాఫీ, పథకాలకు ప్రాధాన్యం ఇచ్చేది. వ్యవసాయ యాంత్రీకరణ, విత్తన సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ తదితర పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసినా నిధులు విడుదల చేయలేదు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం వాస్తవానికి దగ్గరగా రాబడులు అంచనా వేసి అందుకు అనుగుణంగా కేటాయింపులు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే రాష్ట్ర బడ్జెట్‌తోపాటు వ్యవసాయానికి కేటాయింపులు కూడా తగ్గాయి. అయితే ఏ పథకానికి కేటాయింపులు తగ్గించారనే అంశంపై స్పష్టత లేదు.

మీ కాపలా కుక్కకు.. మా మెట్టుసాయి.. బూటుతో సమాధానం చెబుతడు

» మీరు రేవంత్‌ను అంటే.. మేము కేసీఆర్‌ను అంటం

» కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ నేతలకు జగ్గారెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): "మీ కాపలా కుక్కకు మా కాంగ్రెస్ నేత మెట్టు సాయి కుమార్.. తన బూటుతో సమాధానం చెబుతడు" అంటూ కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ నేతలకు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి హెచ్చరిక చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపైన ఆయన స్పందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి పక్కనే ఉన్న పార్టీ నేత మెట్టుసాయి కుమార్.. తన బూటును చేతిలోకి తీసుకుని పైకెత్తి చూపారు. గాంధీభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ "సుమన్..! నీ వయసెంత?.. స్థాయెంత? నువ్వు సీఎం రేవంత్‌రెడ్డి రెడ్డిపైన మాట్లాడేటంతటివాడివి అయినవా?" అని అన్నారు. బీఆర్ఎస్ వాళ్లు రేవంత్‌ను అంటే.. తాము కేసీఆర్‌ను అంటామని హెచ్చరించారు. చెప్పుకు బూటుతో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. రేవంత్‌పైన మాట్లాడి.. కేసీఆర్ కుటుంబాన్ని కొట్టిస్తావా.. అంటూ బాల్క సుమన్‌ను ప్రశ్నించారు.



శాఖల వారీగా సంవత్సరానికి, నాలుగు నెలల వ్యయం కోసం బడ్జెట్ కేటాయింపులు (రూ.కోట్లలో)

శాఖ	సంవత్సరానికి	4 నెలలకు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు	1561.79	520.59
ఎక్సైజ్	412.92	137.64
వాణిజ్య పన్నులు	341.18	113.72
రవాణా	3954.27	1318.09
ఆర్థిక, ప్రణాళిక	18179.2	6059.73
హోం	10048.48	3349.49
రోడ్లు భవనాలు	14305	4768.33
పాఠశాల విద్య	21389	7126.04
క్రీడలు, యువజన సర్వీసులు	173.93	57.97
వైద్య ఆరోగ్యం	11500	3690.82
పురపాలక, పట్టణాభివృద్ధి	11692	3860.83
సమాచార పౌర సంబంధాలు	424.78	141.59
కార్మిక ఉపాధి కల్పన	581.89	193.96
సాంఘిక సంక్షేమం	21874	6036.72
గిరిజన సంక్షేమం	13013	3903.71
వెనుకబడిన తరగతులు	8000	2666.66
మైనారిటీ సంక్షేమం	2262.32	754.1
స్త్రీ శిశు సంక్షేమం	2672.61	890.87
దేవాదాయ, ధర్మాదాయ	237.07	79.02
వ్యవసాయం	19746	5200.99
పశు సంవర్ధక	1993.45	664.48
అడవులు, పర్యావరణం	1063.87	354.62
సహకార	146.54	48.84
పంచాయతీరాజ్	40080	10488.35
నీటి పారుదల	28024	9277.57
విద్యుత్తు	12991.34	4330.44
పరిశ్రమలు, వాణిజ్యం	2543	739.32
పర్యాటక, సాంస్కృతిక	205.33	68.44
పౌర సరఫరాలు	2497.71	832.57
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ	773.89	257.96

సోనియా, ప్రియాంకతో సుబ్బరామిరెడ్డి భేటీ



కేంద్ర మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ సభ్యుడు టి.సుబ్బరామిరెడ్డి కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలను ఢిల్లీలో కలిశారు. శనివారం వారితో భేటీ అయిన ఆయన.. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఎలా సాగుతుందో వివరించారు.

కానిస్టేబుళ్ల నియామకాల్లో జీవో 46ను రద్దు చేయండి

» సీఎంకు కాంగ్రెస్ ఎమ్మెల్యేల వినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుళ్ల నియామకాలకు సంబంధించి జీవో 46ను రద్దు చేయాలంటూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, రాజ్ ఠాకూర్, ఆది శ్రీనివాస్, పార్టీ ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్.. సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. అసెంబ్లీలో సీఎంను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.

బదిలీలు, పోస్టింగుల అధికారుల వివరాలివ్వండి

» అన్ని శాఖలకు సీఎస్ ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): త్వరలో లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా.. బదిలీ చేయాల్సిన, పోస్టింగ్ ఇవ్వాల్సిన అధికారులు, ఉద్యోగుల వివరాలను అందించాలని అన్ని శాఖలను మరోసారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఈమేరకు శనివారం అత్యవసర ఉత్తర్వులను జారీ చేశారు. ఈ వివరాలు అందజేయాలంటూ జనవరి 27న కూడా ఉత్తర్వులను జారీ చేశామని, కానీ ఇంకా కొన్ని వివరాలు అందలేదని తెలిపారు. వివరాలు ఇవ్వనివారు ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు సాధారణ పరిపాలనా శాఖకు పంపించాలని ఆదేశించారు.

ఉత్తర తెలంగాణపై వివక్ష సరికాదు

» మరో రాష్ట్ర డిమాండ్ రావొచ్చు : బీజేపీ ఎమ్మెల్యేలు

» అభివృద్ధి లేమి వల్లే గతంలో నక్సలైట్ల సమస్య: ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): "రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ ఇచ్చే పథకంపై స్పష్టతలేదు.. బడ్జెట్‌లో చెప్పుకోదగ్గ కొత్త అంశాలు లేవు. ఉత్తర తెలంగాణ జిల్లాలపై ప్రభుత్వం వివక్ష చూపుతోంది. ఈ విధానం సరికాదు. రాష్ట్రానికి ప్రతినిధ్యం వహించాల్సిన మంత్రులు కొన్ని జిల్లాలకే పరిమితం అయ్యారు" అని బీజేపీ ఎమ్మెల్యేలు పైడి రాకేశ్‌రెడ్డి, పాయల్ శంకర్, మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారికే 500 గ్యాస్ సిలిండర్ అంటున్నారు.. రాష్ట్రంలో ఎంతమందికి తెల్లరేషన్ కార్డులు ఉన్నాయో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసేలా బడ్జెట్ ఉందని వారు విమర్శించారు. కాగా, మంత్రులు ప్రాంతాల మధ్య వివక్ష చూపితే, దక్షిణ తెలంగాణకే నిధులన్నీ కేటాయిస్తూ వెళితే ఉత్తర తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న డిమాండ్ వచ్చే ప్రమాదం ఉందని ఆర్మూరు ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి సంచలన వ్యాఖ్య చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. కొంతమంది మంత్రులు తమ సొంత జిల్లాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. "ఆర్మూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు రూ.10 కోట్లు మంజూరు చేయని నీటిపారుదల శాఖ మంత్రి.. కొడంగల్ నియోజకవర్గానికి రూ. 2,900 కోట్లు ఎలా ఇచ్చారు? మంత్రి కోమటిరెడ్డి తన సొంత జిల్లాకు వందకోట్లు ఎలా ఇచ్చారు?" అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి జరక్కపోవడం వల్లే ఉత్తర తెలంగాణలో గతంలో నక్సలైట్ల సమస్య తలెత్తిందన్నారు. తమ ప్రాంతంలో మళ్లీ నక్సలైట్ల తుపాకులు మోగాలా? పోలీసుల ఇనుప బూట్ల చప్పుళ్లు వినాలనుకుంటున్నారా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఇంత స్మార్ట్‌గా ఉన్నవ్?: రాకేశ్‌రెడ్డితో మల్లారెడ్డి సరదా వ్యాఖ్య

రాకేశ్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేస్తున్న సమయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అక్కడకు వచ్చారు. తాను ఆర్మూరు ఎమ్మెల్యేనని, రాకేశ్‌రెడ్డి ఆయనకు పరిచయం చేసుకోగా.. నువ్వేనా..! ఇంత స్మార్ట్‌గా ఉన్నవ్.. అని మల్లారెడ్డి సరదాగా మాట్లాడారు.

యాత్ర నిర్మాతకు 20కోట్ల భూమి

» హార్సిలీహిల్స్‌లో ఇవ్వాలని ఏపీ సీఎం నిర్ణయం

» క్రీడా శిక్షణ కేంద్రం స్థలానికి టెండర్ పెట్టిన జగన్



అమరావతి/రాయచోటి, ఫిబ్రవరి 10: తన సొంత సినిమా యాత్ర-2 దర్శక-నిర్మాత మహీ వి.రాఘవకు అప్పనంగా ప్రభుత్వ భూమిని కట్టబెట్టేందుకు జగన్ సర్కారు వేగంగా పావులు కదిపింది. సుమారు రూ.20 కోట్ల విలువ చేసే రెండెకరాల స్థలాన్ని అప్పగించేందుకు రంగం సిద్ధమైంది. నిజానికి యాత్ర-2 ఆలోచన మొదలైనప్పుడే మహీ వి.రాఘవ దరఖాస్తు చేసుకోగా.. చిత్రం విడుదలవ్వగానే.. భూబదిలీకి రంగం సిద్ధమైంది. ఆ దరఖాస్తుపై చర్యలు తీసుకోవాలంటూ గత ఏడాది సీఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి పర్యాటక శాఖను ఆదేశించారు. గత నెల 29న ఆ ఫైలు సంగతి తేల్చాలంటూ రెవెన్యూ స్పెషల్ సీఎస్ నుంచి అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు లేఖ వెళ్లింది. ఈ నెల 9న కలెక్టర్ నుంచి బి.కొత్తకోట తహసీల్దార్‌కు లేఖ వెళ్లింది.శుక్రవారం 'యాత్ర-2' విడుదల కాగానే.. మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్, బి.కొత్తకోట మండల అధికారులు హార్సిలీ హిల్స్‌కు వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. తొలి విడతలో దాదాపు రెండెకరాల భూమిని మహీ వి.రాఘవకు కేటాయించేందుకు వీలుగా ప్రతిపాదను సిద్ధం చేసినట్లు తెలిసింది. నిజానికి హార్సిలీహిల్స్‌లో పర్యాటక శాఖకు 20 ఎకరాల స్థలం ఉంది. ఇక్కడ క్రీడా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గత టీడీపీ ప్రభుత్వం భావించింది. ఆ మేరకు 2018లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(శాప్)కు 3.74 ఎకరాలను కేటాయించింది. ఆ తర్వాత సర్కారు మారడంతో.. శిక్షణ కేంద్ర నిర్మాణం మరుగున పడింది. ఇప్పుడు అదే స్థలాన్ని మహీ వి.రాఘవకు కట్టబెడుతున్నారు.

అధికారిక చిహ్నంలో మార్పులొద్దు: దేశపతి

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ అస్థిత్వానికి ప్రతీకగా నిలిచిన ప్రభుత్వ అధికారిక చిహ్నంలో మార్పులు చేయొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ కోరారు. ఆయా ప్రభుత్వ అధికారిక చిహ్నాలు రాచరికపు ఆనవాళ్ల నుంచి సంప్రదాయంగా తీసుకున్నవే అని గుర్తు చేశారు. శాసన మండలి మీడియా పాయింట్‌లో శనివారం దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాకతీయుల కళాతోరణం, కుతుబ్‌షాహీల కాలం నాటి చార్మినార్, రాచరికపు చిహ్నాలని.. అవి తెలంగాణ అస్థిత్వానికి ప్రతీకలని వివరించారు. వెయ్యేళ్ల తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే సంప్రదాయాలకు విఘాతం కలిగించొద్దని కోరారు.



చిన్న కారు చిన్నబోయే..!

గత ఏడాదిలో 0.3 శాతానికి పడిపోయిన మార్కెట్ వాటా

న్యూఢిల్లీ: గడిచిన కొన్నేళ్లుగా మారుతి ఆల్టో వంటి చిన్న కార్లకు డిమాండ్ భారీగా తగ్గుతూ వస్తోంది. తాజా నివేదికల ప్రకారం.. రూ.5 లక్షల లోపు విలువైన కార్ల మార్కెట్ వాటా 2015లో 33.6 శాతంగా ఉండగా.. గత ఏడాదిలో ఏకంగా 0.3 శాతానికి పడిపోయింది. కొనుగోలుదారులు సన్ రూఫ్ వంటి హంగులతో పాటు ఆధునిక సాంకేతికత, భద్రత ఫీచర్లు కలిగిన హై ఎండ్ మోడళ్ల వైపే మొగ్గు చూపుతుండటంతో చిన్న కార్లు ఆదరణ కోల్పోయాయి. వాహన తయారీలో ఉపయోగించే కమోడిటీల ధరలు భారీగా పెరగడంతో పాటు ప్రభుత్వం భద్రత ప్రమాణాలను పెంచడం కూడా ఈ విభాగ కార్ల విక్రయాలకు పరోక్షంగా గండికొట్టాయి. స్మాల్ కార్ సెగ్మెంట్లో ప్రస్తుతం మారుతి సుజుకీ ఆల్టో, రెనో క్విడ్ మాత్రమే మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

65 శాతం పెరిగిన ధరలు

గడిచిన ఐదేళ్లలో రూ.5 లక్షల లోపు విలువైన కార్ల ధరలు ఏకంగా 65 శాతం పెరగగా.. సెడాన్‌లు, ఎస్‌యూవీలు, లగ్జరీ కార్ల రేట్లు మాత్రం 24 శాతం వరకు పెరిగాయి. చిన్న కార్ల ధరలు పెరిగినంత వేగంగా ఆ సెగ్మెంట్ కస్టమర్ల ఆదాయాలు పెరగకపోవడం కూడా విక్రయాలపై ప్రభావం చూపిందని మార్కెట్ పరిశోధక సంస్థ జాటో డైనమిక్స్ ప్రెసిడెంట్ రవి భాటియా అన్నారు. కార్ల ధరలతో పాటు వాటి నిర్వహణ ఖర్చులు సైతం గణనీయంగా పెరిగాయన్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లతో పాటు సర్వీస్, మరమ్మతు చార్జీలు, విడిభాగాలు, టైర్ల ధరలు కూడా అనూహ్యంగా పెరగడంతో మధ్యతరగతి వర్గంలో చాలామంది కారు కొనగలిగే స్థోమత ఉన్నప్పటికీ నిర్వహణ వ్యయాలకు భయపడి నిర్ణయాన్ని వాయిదా వేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.



ఆధునిక ఫీచర్లపై ఆసక్తి

కరోనా సంక్షోభం తర్వాత అల్పాదాయ వర్గాల రాబడి మరింత తగ్గడం చిన్న కార్ల డిమాండ్‌పై ప్రభావం చూపిందని మారుతి సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) శశాంక్ శ్రీవాస్తవ అన్నారు. ప్రస్తుత కారు కొనుగోలుదారుల్లో చాలా మంది బేస్ వేరియంట్ల కంటే కనెక్టివిటీ, పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, ఎస్‌యూవీ డిజైన్, 360 డిగ్రీస్ కెమెరా, సన్ రూఫ్ వంటి ఆధునిక ఫీచర్లున్న మోడళ్లనే ఇష్టపడుతున్నారని ఆయన అన్నారు. ఇందుకోసం అధిక మొత్తంలో చెల్లించేందుకూ వెనుకాడట్లేదన్నారు. దాంతో రూ.10 లక్షలకు పైగా విలువ చేసే కార్ల మార్కెట్ వాటా 2015లో కేవలం 12.5 శాతంగా ఉండగా.. 2023 చివరినాటికి దాదాపు నాలుగు రెట్లు పెరిగి 46 శాతానికి చేరుకుందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్నవి ఈ విభాగ కార్లేనని శ్రీవాస్తవ అన్నారు. అయితే, వాహన తయారీ ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో కార్ల కంపెనీలు కూడా అధిక లాభాల మార్జిన్లు పంచగలిగే హై ఎండ్ మోడళ్లపైనే ప్రధానంగా దృష్టిసారిస్తున్నాయని రవి భాటియా అన్నారు.

దివీస్ లాభం రూ.358 కోట్లు

హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికాని (క్యూ3)కి దివీస్ లేబొరేటరీస్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 17 శాతం వృద్ధితో రూ.358 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి లాభం రూ.306 కోట్లుగా నమోదైంది. ఈ కాలంలో కంపెనీ ఆదాయం 8.6 శాతం వృద్ధితో రూ.1,855 కోట్లకు చేరుకుంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే త్రైమాసికానికి రాబడి రూ.1,708 కోట్లుగా ఉంది. క్యూ3లో కంపెనీ వ్యయాలు సైతం 5 శాతం పెరిగి రూ.1,461 కోట్లకు చేరుకున్నాయి. కాగా, ఆర్థిక సంవత్సరంలో గడిచిన మూడు త్రైమాసికాలకు గాను దివీస్ ల్యాబ్స్ రూ.5,804 కోట్ల ఆదాయంపై రూ.1,062 కోట్ల లాభాన్ని గడించింది.

- గ్రో మ్యూచువల్ ఫండ్.. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ఇండెక్స్ ఫండ్‌ను విడుదల చేసింది. మదుపరులకు మంచి రిటర్నులు అందించే విధంగా ఈ ఫండ్‌ను తీర్చిదిద్దింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ఇండెక్స్-టీఆర్ఐ ఈ ఫండ్‌కు బెంచ్‌మార్క్‌గా ఉండనుంది. ఈ ఫండ్ ముగింపు తేదీ ఈ నెల 23. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.500. సిప్ రూపంలో నెలకు కనీసం రూ.100 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది.
- ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్.. ఎల్ఐసీ ఎంఎఫ్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈటీఎఫ్ ఫండ్‌ను తీసుకువచ్చింది. ఇది ఓపెన్ ఎండెడ్ పథకం. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 టోటల్ రిటర్న్ ఇండెక్స్ బెంచ్‌మార్క్ ఇండెక్స్‌గా ఉండనుంది. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.5,000. ఈ ఫండ్ ముగింపు తేదీ ఈ నెల 12.

తమిళనాడులో ప్లాంట్ ఏర్పాటు

భారత్‌లోకి టెస్లా ప్రత్యర్థి విన్‌ఫాస్ట్



న్యూఢిల్లీ: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన విద్యుత్ కార్ల కంపెనీ టెస్లా కంటే ముందే తన ప్రత్యర్థి సంస్థ విన్‌ఫాస్ట్ భారత మార్కెట్లోకి ప్రవేశించబోతోంది. తమిళనాడులోని తూత్తుకూడిలో 200 కోట్ల డాలర్ల (సుమారు రూ.16,600 కోట్లు) పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ వెహికిల్ (ఈవీ) యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ నెల 25న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. ఇక్కడ కంపెనీ కిట్ అసెంబ్లింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతోంది. దేశవ్యాప్తంగా డీలర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రీమియం ఈవీల సెగ్మెంట్లో టెస్లా మోడళ్ల కంటే చవకగా వాహనాలను అందుబాటులోకి తేనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ కంపెనీ కాంపాక్ట్ ఎస్‌యూవీ క్రాసోవర్ వీఎఫ్ ఈ-34తోపాటు పెద్ద ఎస్‌యూవీ మోడళ్లయిన వీఎఫ్ ఈ-36, వీఎఫ్ 7ను తొలుత మన మార్కెట్లోకి విడుదల చేసే అవకాశాలున్నాయి. వియత్నాం కార్పొరేట్ దిగ్గజం విన్‌గ్రూప్ 2017లో విన్‌ఫాస్ట్ ఆటో కంపెనీని ప్రారంభించింది. 2021లో ఈ కంపెనీ ఈవీల తయారీలోకి ప్రవేశించింది. విన్‌ఫాస్ట్ చాలా చిన్న కంపెనీ అయినప్పటికీ, అమెరికన్ మార్కెట్లో 50 శాతానికి పైగా వాటా కలిగిన టెస్లానే తన ప్రత్యర్థిగా ప్రకటించుకుంది. యూఎస్‌లోని నార్త్ కరోలినాలో ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేస్తోంది. 2021 నుంచి ఇప్పటివరకు విన్‌ఫాస్ట్ ప్రపంచవ్యాప్తంగా 42,291 యూనిట్ల ఈవీలను విక్రయించింది. అందులో 34,855 యూనిట్ల విక్రయాలు గత ఏడాదిలో జరిగాయి.

పెన్నార్ ఇండస్ట్రీస్ లాభంలో 20% వృద్ధి

హైదరాబాద్: డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో పెన్నార్ ఇండస్ట్రీస్ రూ.744.75 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.25.37 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే ఆదాయం 7.59 శాతం, లాభం 20.12 శాతం పెరిగింది.

- **ఎన్ఎస్ఈ ఆదాయం రూ.3,517 కోట్లు**

న్యూఢిల్లీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ).. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.1,975 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. ఈ కాలంలో సంస్థ ఆదాయం రూ.3,517 కోట్లుగా ఉంది. కాగా డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి గాను ఎన్ఎస్ఈ ప్రభుత్వానికి రూ.28,131 కోట్ల మొత్తాన్ని అందించింది. ఇందులో రూ.23,137 కోట్లు సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్ కాగా ఆదాయ పన్ను రూ.1,490 కోట్లు, స్టాంప్ డ్యూటీ రూ.1,456 కోట్లు, జీఎస్‌టీ రూ.1,257 కోట్లు, సెబీ చార్జీలు రూ.791 కోట్లుగా ఉన్నాయి. ట్రేడింగ్ వాల్యూమ్ ప్రకారం ఈ కాలంలో ఎన్ఎస్ఈ సగటున రోజుకు రూ.80,512 కోట్ల ట్రేడ్ వాల్యూమ్స్‌ను చేపట్టింది.

త్వరలో మరిన్ని జెనరిక్ ఔషధాలు

- ఇప్పటికే 450కి పైగా ఔషధాల విక్రయం
- స్టోర్ జెనరిక్స్ కాన్సెప్ట్‌ను ప్రారంభించిన మెడ్‌ప్లస్



మెడ్‌ప్లస్ ఎండీ మధుకర్ రెడ్డి

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న రిటైల్ ఫార్మసీ చెయిన్ మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ జెనరిక్ ఔషధాలకు మరింతగా ప్రాచుర్యం కల్పించేందుకు స్టోర్ జెనరిక్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా సుమారు 600కు పైగా పేటెంట్ థెరాప్యుటిక్, కీలకమైన ఔషధాలను కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ భాగస్వాముల ద్వారా తీసుకోనుంది. మెడ్‌ప్లస్ బ్రాండ్ పేరుతో ఈ ఔషధాలను తన రిటైల్ ఫార్మసీల ద్వారా విక్రయించనుంది. ఈ జెనరిక్ ఔషధాల్లో రక్తపోటు, మధుమేహం, హృద్రోగ వ్యాధులు, కిడ్నీ సంబంధిత వ్యాధుల్లో ఉపయోగించే ప్రిస్క్రిప్షన్ ఔషధాలతో పాటు ఓవర్ ది కౌంటర్ (ఓటీసీ) ఔషధాలు ఉన్నాయని మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ ఎండీ, సీఈఓ గంగాడి మధుకర్ రెడ్డి తెలిపారు. దేశంలోని అన్ని ప్రధాన ఫార్మా కంపెనీలకు అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో జెనరిక్ ఔషధాలను సరఫరా చేసే కాంట్రాక్ట్ డ్రగ్ మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ (సీడీఎంఓ)ల నుంచి తాము కూడా ఔషధాలను పొందుతున్నట్లు ఆయన చెప్పారు. సీడీఎంఓల నుంచి నేరుగా జెనరిక్ ఔషధాలను పొందుతుండటంతో మార్కెటింగ్, డిస్ట్రిబ్యూషన్ వ్యయాలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. దీంతో తమ ఫార్మసీ రిటైల్ నెట్‌వర్క్ ద్వారా విక్రయిస్తున్న ఈ ఔషధాలపై 60 నుంచి 80 శాతం వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నట్లు మధుకర్ తెలిపారు. కాగా బ్రాండెడ్ జెనరిక్స్‌పై 20 శాతం వరకు డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు చెప్పారు.

అకుమ్స్ ఫార్మాతో జట్టు: జెనరిక్ ఔషధాల కోసం హరిద్వార్ కేంద్రంగా ఉన్న అకుమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్‌తో పాటు విండ్‌లాస్ బయోటెక్, హెటిరో కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు మధుకర్ వెల్లడించారు. ఈ కంపెనీలు యూరోపియన్ యూనియన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రమాణాలకు అనుగుణంగా ఔషధాలను తయారు చేస్తాయని వివరించారు. మొత్తం జెనరిక్ ఔషధాల్లో అకుమ్స్ ఫార్మా సరఫరా చేసే ఔషధాల వాటా 70 శాతం వరకు ఉండనుందన్నారు. కాగా త్వరలోనే ఈ ఔషధాల పోర్ట్‌ఫోలియోను 800కు చేర్చనున్నట్లు ఆయన చెప్పారు. గత ఏడాది జూన్ నుంచి తెలంగాణలో పైలెట్ ప్రాతిపదికన ఈ జెనరిక్ ఔషధాల విక్రయాలను ప్రారంభించామని, ఆ తర్వాత దశలవారీగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు విస్తరించినట్లు మధుకర్ చెప్పారు. ప్రస్తుతం పదికి పైగా రాష్ట్రాల్లో మెడ్‌ప్లస్ 4,200 ఫార్మసీ స్టోర్లను నిర్వహిస్తోంది.

అదరగొట్టిన అరబిందో ఫార్మా

- క్యూ3 లాభంలో 90% వృద్ధి
- రూ.936 కోట్లుగా నమోదు
- ఒక్కో షేరుకు 150% మధ్యంతర డివిడెండ్

హైదరాబాద్: అరబిందో ఫార్మా డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో అద్భుతమైన ఫలితాలను ప్రకటించింది. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికాని (క్యూ3)కి గాను కంపెనీ నికర లాభం కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన ఏకంగా 90.6 శాతం వృద్ధి చెంది రూ.936.20 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో లాభం రూ.491.20 కోట్లుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో కార్యకలాపాల ఆదాయం కూడా రూ.6,407 కోట్ల నుంచి రూ.7,351.70 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో అమెరికా ఫార్ములేషన్స్ వ్యాపారం 28.9 శాతం వృద్ధి చెంది రూ.3,756 కోట్లకు చేరుకుందని అరబిందో తెలిపింది. అలాగే యూరప్ వ్యాపారం 1.6 శాతం వృద్ధితో రూ.1,728 కోట్లుగా నమోదైందని పేర్కొంది. ఇదే కాలంలో యాంటీ రిట్రోవైరల్ (ఏఆర్‌వీ) ఆదాయం రూ.627 కోట్లు, ఏపీఐ రెవెన్యూ రూ.1,022 కోట్లుగా ఉందని తెలిపింది. ఈ కాలంలో కంపెనీ ఆర్ అండ్ డీ కార్యకలాపాల కోసం రూ.398 కోట్లు వెచ్చించింది. డిసెంబరు త్రైమాసికంలో నిర్వహణాపరంగా మంచి పనితీరును కనబరచటంతో మెరుగైన ఫలితాలను నమోదు చేసిందని అరబిందో ఫార్మా వైస్ చైర్మన్, ఎండీ కే నిత్యానంద రెడ్డి తెలిపారు. కీలకమైన ప్రాజెక్టులను వాణిజ్యపరంగా అందుబాటులోకి తీసుకురావటంతో పాటు ఔషధాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా రానున్న రోజుల్లో మరింత వృద్ధిని సాధించవచ్చని విశ్వసిస్తునట్లు ఆయన చెప్పారు. త్రైమాసిక కాలంలో యూఎస్ ఎఫ్‌డీఏ నుంచి 7 స్పెషాలిటీ, ఇంజెక్టబుల్ ఉత్పత్తులు సహా మొత్తం 16 అబ్రివేటెడ్ న్యూ డ్రగ్ అప్లికేషన్స్ (అండా)కు తుది అనుమతులు లభించాయని అరబిందో ఫార్మా తెలిపింది. కాగా త్రైమాసిక ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో రూ.1 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు 150 శాతం (రూ.1.5) మధ్యంతర డివిడెండ్‌కు కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	62,950 ▼	57,700 ▼	76,500 ▲
ముంబై	62,624 ▲	57,364 ▲	70,638 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

10వ తేదీ		విజయవాడ	530
హైదరాబాద్	545	విశాఖపట్నం	555
11వ తేదీ		వరంగల్	547
చిత్తూరు	583		
గోదావరి	530	డజను గుడ్లు రూ.72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	122	విజయవాడ	127
వరంగల్	122	గుంటూరు	127
కరీంనగర్	122	ఒంగోలు	127
మహబూబ్‌నగర్	122	చిత్తూరు	133
కర్నూలు	122	నెల్లూరు	133
విశాఖపట్నం	122	అనంతపురం	127
గోదావరి	127		




విరాట్, శ్రేయాస్ దూరం

పేసర్ ఆకాశ్ దీప్‌నకు చోటు

జడేజా, సిరాజ్, రాహుల్ పునరాగమనం
మిగిలిన మూడు టెస్టులకు భారత జట్టు

న్యూఢిల్లీ: ఊహించినట్టుగానే భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఇప్పటికే రెండు టెస్టులు ముగిసిన ఈ సిరీస్‌లో మిగిలిన మూడు మ్యాచ్‌ల కోసం సెలెక్టర్లు 17 మందితో కూడిన జట్టును శనివారం ప్రకటించారు. అయితే ఇందులో విరాట్ పేరు లేదు. అతడి కెరీర్‌లో స్వదేశంలో జరిగిన ఓ టెస్టు సిరీస్ మొత్తానికి దూరం కావడం ఇదే తొలిసారి. ఈనెల 15 నుంచి రాజ్‌కోట్‌లో, 23 నుంచి రాంచీలో, మార్చి 7నుంచి ధర్మశాలలో ఈ టెస్టులు జరుగనున్నాయి. వ్యక్తిగత కారణాలతో సిరీస్ ఆరంభానికి ముందు విరాట్ తొలి రెండు టెస్టులకు దూరమవుతున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత తను అందుబాటులో ఉంటాడని అంతా భావించారు. కానీ శుక్రవారం బోర్డుకు తన పరిస్థితిపై కోహ్లీ సమాచారం ఇచ్చాడట. దీంతో అతనిపేరు లేకుండానే జట్టును ప్రకటించారు. కాగా కుటుంబంలోని పరిస్థితుల కారణంగా కోహ్లీ ఈ సిరీస్ మొత్తానికి అందుబాటులో ఉండబోడన్న విషయం సెలెక్టర్లకు ముందే తెలుసునని, దానికి తగ్గట్టే ప్రత్యామ్నాయ ఎంపికలు చేసుకున్నారని బీసీసీఐలోని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఇక గాయాలతో బాధపడుతున్న జడేజా ప్రాతినిధ్యంపైనా సందేహాలు నెలకొన్నా అతడి ఎంపికను పరిగణనలోకి తీసుకున్నారు. రాహుల్ కూడా జట్టులోకి వచ్చాడు. అయితే ఈ ఇద్దరు ఫిట్‌గానే ఉన్నారని వైద్య సిబ్బంది ధ్రువీకరించాల్సివుంటుంది. ఆ తర్వాతే వీరు తుది జట్టులో ఉంటారా? లేదా? అనేది తెలుతుంది.

అయ్యర్‌పై వేటు!

వెన్ను నొప్పితో పాటు గజ్జల్లో గాయంతో శ్రేయాస్ అయ్యర్ బాధపడుతున్నాడని, అతను కూడా సిరీస్‌కు దూరమవుతాడని కథనాలు వినిపించాయి. కానీ అతడి గాయం సిరీస్‌కు దూరమయ్యేంత సీరియస్ కాదని, శ్రేయా్‌స్‌ను సెలెక్టర్లే పక్కనబెట్టారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే క్రికెట్ బోర్డు కూడా అతడి గాయానికి సంబంధించి ఎలాంటి సమాచారమూ ఇవ్వలేదు. దీంతో ఈ సిరీస్‌లో విఫలమైన అయ్యర్‌పై వేటు వేశారనే అంతా భావిస్తున్నారు. మున్ముందు కూడా అతనని టెస్టు జట్టులోకి తీసుకోవడం కష్టమనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కొత్త కుర్రాళ్లు రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్ తమ స్థానాలను కాపాడుకున్నారు.


ఆకాశ్‌దీప్

ఆకాశ్‌దీప్ వచ్చేశాడు

బెంగాల్ క్రికెటర్ 27 ఏళ్ల ఆకాశ్ దీప్‌నకు తొలిసారి టెస్టు జట్టులో చోటు దక్కింది. అవేశ్ ఖాన్‌ను రంజీల కోసం విడుదల చేయడంతో సెలెక్టర్లు ఆకాశ్‌ను పరిగణనలోకి తీసుకున్నారు. తను 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 103 వికెట్లు తీయగా, ఇటీవల ఇంగ్లండ్ లయన్స్‌పై భారత్ 'ఎ' తరఫున 13 వికెట్లతో ఆకట్టుకున్నాడు. అయితే బుమ్రా, సిరాజ్ పేస్ బాధ్యతలు తీసుకోనుండడంతో అతడికి తుది జట్టులో చోటు కష్టమే. అలాగే జడేజా రాకతో లెఫ్టామ్ స్పిన్నర్ సౌరభ్ కుమార్‌ను తప్పించారు.

భారత జట్టు

రోహిత్ (కెప్టెన్), బుమ్రా, జైస్వాల్, గిల్, రాహుల్, జడేజా, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (కీపర్), కేఎస్ భరత్ (కీపర్), అశ్విన్, అక్షర్, సుందర్, కుల్దీప్, సిరాజ్, ముకేశ్ కుమార్, ఆకాశ్ దీప్.

స్పోర్ట్స్



ఫైనల్లో నిఖత్, అమిత్

- మరో నలుగురు కూడా
- స్ట్రాంజా బాక్సింగ్ టోర్నీ

సోఫియా (బల్గేరియా): స్ట్రాంజా మెమోరియల్ టోర్నీలో వరల్డ్ చాంపియన్ నిఖత్ జరీన్, కామన్వెల్త్ స్వర్ణ పతక విజేత అమిత్ పంగల్ సహా మొత్తం ఆరుగురు భారత బాక్సర్లు ఫైనల్‌కు దూసుకెళ్లారు. శనివారం జరిగిన మహిళల 50 కిలోల విభాగం సెమీస్‌లో నిఖత్ 5-0తో చుకనోవా జ్లస్టిస్‌లవ (బల్గేరియా)ను మట్టికరిపించింది. ఆదివారం జరిగే స్వర్ణ పోరులో సబీనా బొబొకులోవా (ఉజ్బెకిస్థాన్)తో జరీన్ తలపడనుంది. 66 కిలోల్లో అరుంధతి చౌదరి 5-0తో ట్రిబిలోవా (స్లొవేకియా)పై గెలిచి ఫైనల్ చేరింది. పురుషుల 51 కిలోల సెమీస్‌లో అమిత్ 5-0తో గుమన్ సమీట్ (టర్కీ)పై, 48 కిలోల్లో వరుణ్ సింగ్ 5-0తో ఖెనొస్సీ కామెల్ (అల్జీరియా)పై, 57 కిలోల్లో సచిన్ 4-1తో ఐడర్ (ఉక్రెయిన్)పై గెలిచారు.

తనయ్.. తడాఖా

ఏడు వికెట్లతో చెలరేగిన హైదరాబాద్ స్పిన్నర్

హైదరాబాద్: స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (7/63) ఏడు వికెట్లతో చెలరేగడంతో నాగాలాండ్‌తో రంజీ ప్లేట్ గ్రూప్ సెమీఫైనల్లో హైదరాబాద్ విజయం దిశగా సాగుతోంది. ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు తొలి ఇన్నింగ్స్ 462/8 డిక్లేర్డ్ స్కోరుకు జవాబుగా..నాగాలాండ్ 206 పరుగులకే కుప్పకూలి ఫాలో ఆన్‌లో ఆడుతోంది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో శనివారం ఆట ఆఖరికి నాగాలాండ్ వికెట్ నష్టానికి 20 పరుగులు చేసింది. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 236 పరుగులు వెనుకంజలో నిలిచింది. అంతకుముందు ఓవర్‌నైట్ 383/5 స్కోరుతో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన హైదరాబాద్ మరో 79 రన్స్ జోడించి మిగిలిన 5 వికెట్లు కోల్పోయింది.

యువ భారత్ 'సిక్సర్' కొట్టేనా..!

మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో



ఆసీస్‌తో తుది సమరం నేడు

5 టీమిండియా ఐదుసార్లు విశ్వ విజేతగా నిలిచింది. 2000, 2008, 2012, 2018, 2022ల్లో టైటిళ్లు సొంతం చేసుకొంది.

టైటిల్ నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో టీమిండియా

● ఉదయ్, సచిన్‌పైనే దృష్టి ● అండర్-19 వరల్డ్‌కప్

బెనోని: టోర్నీ ఆసాంతం అజేయంగా నిలిచిన డిఫెండింగ్ చాంప్ భారత్.. అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లో మరోసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఆదివారం జరిగే టైటిల్ సమరంలో బలమైన జట్టు ఆస్ట్రేలియాతో తలపడనుంది. కంగారూలు కూడా ఓటమనేదే లేకుండా తుది పోరుకు చేరుకొన్నారు. అయితే, గతేడాది వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఈ రెండు దేశాల సీనియర్ జట్ల మధ్య జరిగిన ఫైనల్లో భారత్‌ను ఓడించి ఆస్ట్రేలియా విశ్వవిజేతగా నిలిచింది. ఆ ఓటమికి బదులు తీర్చుకోవడానికి యువ భారత్‌కు ఇప్పుడు సువర్ణావకాశం లభించింది. టీమిండియా నెగ్గితే తొలిసారి టైటిల్‌ను నిలబెట్టుకోవడంతోపాటు రికార్డుస్థాయిలో ఆరోసారి జూనియర్ వరల్డ్‌కప్ నెగ్గిన జట్టుగా చరిత్ర సృష్టించనుంది. కెప్టెన్ ఉదయ్ సహరన్ సారథ్యంలోని భారత్.. మ్యాచ్ మ్యాచ్‌కూ మెరుగైన ప్రదర్శన చేస్తోంది. సచిన్ దాస్, అర్షిన్ కులకర్ణి, ఉదయ్, ముషీర్ ఖాన్‌లు టీమిండియా బ్యాటింగ్‌కు మూలస్తంభాలు. లీగ్ దశలో భారత్‌కు తిరుగులేదనిపించినా.. సెమీస్‌లో మాత్రం దక్షిణాఫ్రికా రూపంలో పెను సవాలే ఎదురైంది. టోర్నీలో తొలిసారి ఛేజింగ్ చేసిన టీమిండియా 32/4తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన సమయంలో సహరన్, దాస్ అద్భుత భాగస్వామ్యంతో ఫైనల్‌కు చేర్చారు. కఠిన పరిస్థితులకు ఎదురు నిలిచి విజయం సాధించడం టీమిండియా ఆత్మవిశ్వాసాన్ని పెంచేదే. బౌలింగ్‌లో స్పిన్నర్ సౌమీ పాండే ప్రత్యర్థులను కట్టడి చేస్తుంటే.. పేసర్లు రాజ్ లింబానీ, నమన్ తివారి క్రమం తప్పకుండా వికెట్లను పడగొడుతున్నారు.

ఆసీస్ బలంగానే..: ఆస్ట్రేలియా జట్టు సెమీస్‌లో పాకిస్థాన్ రూపంలో కఠిన పరీక్షను ఎదుర్కొన్నా.. ఉత్కంఠ మధ్య వికెట్ తేడాతో గెలిచింది. బ్యాటింగ్‌లో హ్యారీ డిక్సన్, కెప్టెన్ హగ్ విబ్‌జన్, ఒలివర్ పీక్ రాణిస్తుండగా.. టామ్ స్ట్రాకర్, కాలమ్ విడ్లర్ బంతితో నిలకడైన ప్రదర్శన చేస్తున్నారు. ఈ క్రమంలో సమవుజ్జీలైన భారత్, ఆస్ట్రేలియా మధ్య తుది పోరు రసవత్తరంగా సాగే అవకాశం ఉంది.

జట్లు (అంచనా)

భారత్: ఆదర్శ్, అర్షిన్, ముషీర్, ఉదయ్ సహరన్ (కెప్టెన్), మోలియా, సచిన్ దాస్, అవనీష్ (వికెట్ కీపర్), అభిషేక్, నమన్ తివారి, లింబానీ, పాండే.

ఆస్ట్రేలియా: డిక్సన్, సామ్, విబ్‌జన్ (కెప్టెన్), హర్జాస్ సింగ్, ర్యాన్ హిక్స్ (వికెట్ కీపర్), పీక్, క్యాంప్‌బెల్, మక్‌మిలన్, స్ట్రాకర్, మహ్లి బియార్డ్‌మన్, విడ్లర్.

పిచ్/వాతావరణం

విల్లోమూర్ పార్క్ వికెట్ పేసర్లకు అనుకూలం కావడంతో.. ఓ మాదిరి స్కోర్లు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. ఇక్కడ ఆడిన గత 27 మ్యాచ్‌ల్లో ఛేజింగ్ చేసిన జట్లు 17 నెగ్గాయి. ఆసీస్-పాక్‌తో సెమీస్ పోరు కూడా ఇక్కడే జరిగింది. వర్షం కురిసే అవకాశాలున్నాయి.

3 భారత్, ఆసీస్‌లు ఫైనల్లో తలపడడం టోర్నీ చరిత్రలో ఇది మూడోసారి. 2012, 2018లో కంగారూలను ఓడించిన టీమిండియా విజేతగా నిలిచింది.

ఆస్ట్రేలియా జట్టు 1988, 2002, 2010లో ట్రోఫీలు నెగ్గింది.

5 2016 నుంచి భారత్ తుది పోరుకు చేరడం ఇది వరుసగా ఐదోసారి

సాకేత్ జోడీకి టైటిల్



చెన్నై: చెన్నై ఓపెన్ చాలెంజర్ టెన్నిస్ టోర్నీ డబుల్స్ టైటిల్‌ను సాకేత్ మైనేని/రామ్‌కుమార్ రామనాథన్ జోడీ గెలుచుకుంది. శనివారం హోరాహోరీగా జరిగిన ఫైనల్లో సాకేత్/రామ్‌కుమార్ ద్వయం 3-6, 6-3, 10-5తో తెలుగు కుర్రాడు రిత్విక్ బొల్లిపల్లి/పూనాచ జంటపై విజయం సాధించింది. ఇక సింగిల్స్ ఫైనల్లో సుమిత్ నగాల్ ఇటలీకి చెందిన లుకా నార్డీతో అమీతుమీ తేల్చుకోనున్నాడు. సెమీఫైనల్లో నగాల్ 6-3, 6-4తో సిసినా (చెక్ రిపబ్లిక్)ను చిత్తు చేశాడు. మరో సెమీస్‌లో లుకా 6-4, 4-6, 7-6 (6)తో చెన్ సిన్ సెంగ్ (తైపీ)పై కష్టపడి నెగ్గాడు.

టైటాన్స్‌కు 17వ ఓటమి

కోల్‌కతా: ప్రొ కబడ్డీ లీగ్‌లో పేలవ ప్రదర్శన చేస్తున్న తెలుగు టైటాన్స్ 17వ ఓటమిని చవిచూసింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 35-55తో బెంగాల్ వారియర్స్ చేతిలో చిత్తయింది. బెంగాల్ తరపున నితిన్ కుమార్ సూపర్-10 సాధించాడు. మరో మ్యాచ్‌లో పట్నా పైరేట్స్ 44-23తో యు ముంబాను ఓడించింది. నాలుగో స్థానంలో నిలిచిన పైరేట్స్.. ప్లేఆఫ్స్‌కు మరింత చేరువైంది.

ఐపీఎల్‌లో షమార్

లఖ్‌నవూ జట్టులో చేరిక



న్యూఢిల్లీ: వెస్టిండీస్ నయా సంచలన పేసర్ షమార్ జోసెఫ్ ఐపీఎల్‌లోనూ ఆడనున్నాడు. తాజాగా అతడిని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రూ.3 కోట్లకు తీసుకుంది. మార్క్ ఉడ్ స్థానంలో ఎల్ఎస్‌జీ షమార్‌ను ఆడించనుంది. టీ20 వరల్డ్‌కప్‌తో పాటు విండీస్, శ్రీలంకలతో టెస్టు సిరీస్‌ల కారణంగా పేసర్ ఉడ్‌పై పనిభారం పడకూడదని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. అందుకే లీగ్‌కు దూరంగా ఉండాలని సూచించింది. మరోవైపు ఇటీవల ఆసీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో షమార్ ఆడిన రెండు టెస్టుల్లోనే 13 వికెట్లు తీశాడు.

రామ్‌కుమార్‌కు వైల్డ్‌కార్డ్

బెంగళూరు: రామ్‌కుమార్ రామనాథన్‌కు బెంగళూరు ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ మెయిన్ డ్రాలో వైల్డ్‌కార్డ్ ప్రవేశం లభించింది. టోర్నమెంట్ ఈనెల 12న ప్రారంభం కానుంది. ఏటీపీ చాలెంజర్ సర్క్యూట్‌లో ఏడుసార్లు రామ్‌కుమార్ సింగిల్స్‌లో ఫైనల్‌కు చేరాడు.

గ్రూప్-4 ఫలితాల్లో కుమరం భీం జిల్లా వాసి ఫస్ట్

ఆసిఫాబాద్‌రూరల్, కొత్తకోట, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి విడుదల చేసిన గ్రూప్-4 పరీక్ష ఫలితాల్లో కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన శ్రీరాం శివకృష్ణ(25) సత్తా చాటారు. మొత్తం 300 మార్కులకు 220.458 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించారు. స్థానిక శివకేశవ మందిర్ కాలనీకి చెందిన శివకృష్ణ 2022లో సింగరేణి నిర్వహించిన పరీక్షలో రాష్ట్ర 12వ ర్యాంకు సాధించి జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. మరోవైపు వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన తరుణ్‌కుమార్ రెడ్డి గ్రూప్-4 ఫలితాల్లో రాష్ట్ర 2వ ర్యాంకు సాధించారు. గత ఏడాది సివిల్ ఎస్సై ఫలితాల్లో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన తరుణ్ ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు.

జూన్ 4న ఐసెట్.. మే 23న ఎడ్‌సెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఐసెట్, ఎడ్‌సెట్ పరీక్షల తేదీలు ఖరారయ్యాయి. ఐసెట్‌ను జూన్ 4, 5 తేదీల్లో, ఎడ్‌సెట్‌ను మే 23న నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. శనివారం ఎడ్‌సెట్, ఐసెట్ షెడ్యూళ్లు విడుదలయ్యాయి. మార్చి 5వ తేదీన ఐసెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసి, మార్చి 7వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో జూన్ 4, 5 తేదీల్లో ఐసెట్ నిర్వహించనున్నారు. అలాగే మార్చి 4న ఎడ్‌సెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మే 23న ఉదయం 10 గం.ల నుంచి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గం.ల నుంచి సాయంత్రం 4 గం.ల వరకు పరీక్షను నిర్వహించనున్నారు.

వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ పోస్టుల తుది కీ విడుదల

వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షల తుది 'కీ'ని విడుదల చేశారు. ఈ మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. గత ఏడాది జులై 13,14వ తేదీల్లో అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించగా, ఆగస్టు 14న ప్రిలిమనరీ కీని విడుదల చేశారు. వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని తాజాగా తుది కీని విడుదల చేశారు. కాగా, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షల తుది 'కీ'ని కూడా అధికారులు శనివారం విడుదల చేశారు.

భూవివాదంలో రామానాయుడు కుటుంబానికి ఊరట

» గోపన్‌పల్లిలో 26 ఎకరాల స్వాధీనం డిక్లరేషన్‌ను కొట్టేసిన హైకోర్టు

గోపన్‌పల్లిలో భూసేకరణ వ్యవహారంలో దివంగత సినీ నిర్మాత డీ రామానాయుడు, ఆయన కుటుంబసభ్యులు, కంపెనీలకు హైకోర్టులో ఊరట లభించింది. 2005లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం గోపన్‌పల్లిలో ఐటీ పార్కు ఏర్పాటు కోసం భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని కింద ఇతరుల భూములతోపాటు డీ రామానాయుడు, వెంకటేశ్, రాజేశ్వరి, లక్ష్మి, నీరజ, డీ సురేశ్‌బాబు, సురేశ్ ప్రొడక్షన్స్, దగ్గుబాటి ఫామ్స్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన 26.09 ఎకరాల భూమి ఉంది. తమ భూముల స్వాధీనాన్ని వ్యతిరేకిస్తూ రామానాయుడు తదితరులు నాడే భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు అభ్యంతరాలు సమర్పించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంక్వైరీ జరిపి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్ భూసేకరణకు డిక్లరేషన్ జారీ చేశారు. దీనిపై రామానాయుడు తదితరులు 2005లో హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం.. ఎంక్వైరీ రిపోర్ట్ కాపీని పిటిషనర్లకు ప్రభుత్వం అందజేయలేదని, నిబంధనల ప్రకారం పిటిషనర్ల అభ్యంతరాలను తెలిపేందుకు వ్యక్తిగత హియరింగ్‌కు అవకాశం సైతం ఇవ్వలేదని తెలిపింది. ఈ మేరకు పిటిషనర్ల భూములకు సంబంధించిన డిక్లరేషన్‌ను రద్దు చేస్తూ తుది తీర్పు ఇచ్చింది. అప్పటి భూసేకరణ నోటిఫికేషన్ చట్టబద్ధతను తాము పరిశీలించలేదని.. ప్రభుత్వం చట్టప్రకారం వ్యవహరించవచ్చని పేర్కొంది.

త్వరలో గ్రామ రెవెన్యూ సహాయకులు: పొంగులేటి

గ్రామాల్లో రెవెన్యూ సహాయకులను నియమించే ఆలోచన చేస్తున్నామని, అందుకు సంబంధించి ఒక కమిటీని ఏర్పాటు చేశామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను సామాన్యుడి వరకు చేరవేసేందుకు తమ ప్రభుత్వం పటిష్ఠ చర్య లు చేపట్టిందన్నారు. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసేదిశగా ఇప్పటికే పలు చర్యలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిపై ఒక కమిటీని నియమించామని, ఆ కమిటీ నివేదికను త్వరలో అందిస్తుందన్నారు.

బీసీ గురుకుల పాఠశాలలో అనుమానాస్పద స్థితిలో ఇంటర్ విద్యార్థిని మృతి

సూర్యాపేట రూరల్, ఫిబ్రవరి 10: సూర్యాపేట జిల్లా కేంద్ర సమీపంలోని ఇమాంపేట బీసీ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం రాత్రి ఓ ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. సూర్యాపేట పట్టణానికి చెందిన దగ్గుపాటి వెంకన్న, భాగమ్మ దంపతుల కుమార్తె వైష్ణవి(17) ఇమాంపేట బీసీ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. రోజు మాదిరిగానే కళాశాలకు వెళ్లి వచ్చి రాత్రి హాస్టల్‌లో భోజనం చేసింది. ఇంతలోనే హాస్టల్‌లో విగతజీవిగా పడివుండటాన్ని చూసి హాస్టల్ విద్యార్థులు ఉలిక్కిపడ్డారు. హాస్టల్ సిబ్బంది ఆమెను సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి వైష్ణవి అప్పటికే మృతిచెందిందని నిర్ధారించారు. సమాచారాన్ని వైష్ణవి తల్లిదండ్రులు ఇవ్వగా, వారు ఆస్పత్రికి చేరుకొని సాయంత్రం నవ్వుతూ తమతో మాట్లాడిందని రోదించారు.

కొండంత చెప్పి.. గోరంత!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. 'కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ప్రజలకు కొండంత ఆశలు కల్పించి, గోరంత కూడా అమలు చేయని బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అంకెలు మార్చి, ఆంక్షలు పెట్టి అన్నదాత నోరు కొట్టేలా ఉంది. రైతుబంధుకు రాంరాం.. రుణమాఫీకి మొండిచెయ్యి, పంటలకు బోనస్ అంతా బోగస్సే అన్నట్టుగా కేటాయింపులున్నాయి. రూ.19,746 కోట్ల వ్యవసాయ బడ్జెట్‌లో జీతాలకే రూ.3 వేల కోట్లు పోతాయి. మిగిలిన దానిలో పంట బీమా, రుణమాఫీ, రైతుబంధు ఎలా అమలు చేస్తారు. ఒక్క రైతు భరోసాకే రూ.22 వేల కోట్లు కావాలి. కౌలు రైతులకు రైతు భరోసా ప్రస్తావనే లేదు. పంటలకు కనీస మద్దతు ధర ఊసే లేదు.. వీటన్నింటిని అమలు చేయాలంటే రూ.82 వేల కోట్లు కావాలి. 24 గంటల కరెంట్ ఇవ్వడం అబద్ధం. సీఎం వచ్చినా, మంత్రులు వచ్చినా నిరూపించేందుకు సిద్ధం. కేసీఆర్ రైతును రాజు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తే.. 2 నెలల్లో కాంగ్రెస్ సర్కారు రైతన్నను ఆగం చేసింది. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టం చేస్తామని.. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రభుత్వం చేతులు ఎత్తేసింది' అని వ్యాఖ్యానించారు.


అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న హరీశ్‌రావు

మాకంటే ఎక్కువ అప్పులు తెస్తున్నారు..

జనవరి, ఫిబ్రవరి పింఛన్లు ఇంకా ఇవ్వలేదని హరీశ్ అన్నారు. రూ.4000 పింఛన్ అని చెప్పి.. రూ.2000 పింఛన్ కూడా ఇవ్వట్లేదని విమర్శించారు. 'ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీ అమలు కావాలంటే రూ.23 వేల కోట్లు కావాలి. కానీ బడ్జెట్‌లో పెట్టింది 7 వేల కోట్లే. నిరుద్యోగ భృతి గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. ఉద్యోగులకు పీఆర్సీ, మూడు డీఏల విషయంలో నిధులు పెంచుతూ బడ్జెట్‌లో పెట్టలేదు. మహాలక్ష్మి పథకం అమలు కావాలంటే రూ.45 వేల కోట్లు కావాలి. గృహజ్యోతి విషయంలో అంతే, ఉచిత కరెంట్ చెప్పి కోతలు పెడుతున్నారు. ఆటో కార్మికుల రుణాలు మాఫీ చేయాలి, వారికి నెలవారి భృతి ఇవ్వాలి, చనిపోయిన కుటుంబాలకు 10 లక్షలు ఇవ్వాలన్న డిమాండ్‌పై ప్రభుత్వం నుంచి స్పందన లేదు. మాకంటే రూ.19 వేల కోట్లు అదనంగా అప్పు తెస్తున్నారు. మేమే అప్పులు చేశామని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు' అని దుయ్యబట్టారు. 'ఆర్థిక మాంద్యం అన్నారు. 59 వేల కోట్లు అదనంగా రాబడి వస్తున్నదని చెప్పారు.. ఇవెలా వస్తాయి. ప్రజలపై పన్నుల వేస్తారా స్పష్టం చేయాలి. కాంగ్రెస్ ప్రభు త్వం రైతులు, నిరుద్యోగులు, మహిళలను మోసం చేస్తోంది. బేషరతుగా వారు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ ఎంటో అర్థమైందని.. ఆరు గ్యారెంటీల అమలు అటకెక్కిందని విమర్శించారు. సభను తప్పుదోవ పట్టించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రివిలేజ్ నోటీసు ఇవ్వాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆయన అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు.

కాంగ్రెస్‌ది అయోమయ పాలన..: కేటీఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ అయోమయ పాలన సాగిస్తోందని.. వారు ప్రతిపాదించిన రూ.57 వేల కోట్ల బడ్జెట్ ఆరు గ్యారెంటీల్లో 13 కార్యక్రమాల అమలుకే సరిపోదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాలక్ష్మి కింద దరఖాస్తు చేసుకున్న సోదరీమణులకే రూ.50 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటుందని, రైతు బంధు, ఆసరా, రుణమాఫీ వంటి పథకాల అమలకు ఎక్కడి నుంచి నిధులు తెస్తారో బడ్జెట్లో ప్రస్తావించనే లేదని చెప్పారు. శనివారం తెలంగాణభవన్‌లో జీహెచ్‌ఎంసీ బీఆర్‌ఎస్ కార్పొరేటర్లతో ఆయన భేటీ అయ్యారు. ఇందులో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్మాసిటీ, మెట్రో విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్ర అభివృద్ధి కూడా దెబ్బతినే అవకాశం ఉందని చెప్పారు. అభివృద్ధి దెబ్బ తింటే, రాష్ట్రానికి రాబడి, రెవెన్యూ తగ్గే ప్రమాదముందన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటోందని, జీహెచ్‌ఎంసీ పాలకవర్గం తమ బాధ్యతలను నిర్వహించడంలో ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ప్రజాపాలన అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ సర్కారు.. జీహెచ్‌ఎంసీ జనరల్ బాడీ సమావేశం జరగకుండా, స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికలు చేపట్టకుండా అడ్డుపడుతోందని విమర్శించారు. కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ శ్రేణుల కృషి వల్లే హైదరాబాద్‌లో పార్టీ క్లీన్ స్వీప్ చేయగలిగిందన్నారు.

పేర్ల మార్పు తప్ప మరేమీలేదు: కవిత

కాంగ్రెస్ ప్రభుత్వం పాత పథకాలకు పేర్లను మార్చుకోవడం తప్ప కొత్తగా అభివృద్ధి సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పేర్లు పెడతామనడం తప్ప ప్రగతి గేర్లను మార్చడం లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేరిట ఆడబిడ్డల పెళ్లిళ్లకు గత ప్రభుత్వం రూ.లక్ష చొప్పున అందించగా.. దానికి అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. కానీ బడ్జెట్‌లో అందుకు అనుగుణంగా నిధులు కేటాయించ లేదు. ఆశా వర్కర్ల జీతాలను రూ.18 వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్నారు. దాన్ని పస్తావించనే లేదు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయింది' అని దుయ్యబట్టారు. మధ్యంతర బడ్జెట్ ప్రజలను నిరాశపరిచిందని సత్యవతి అన్నారు. మైనారిటీ సంక్షేమానికి సంబంధించి చేస్తామన్నవి కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిందే కానీ.. బడ్జెట్‌లో విస్మరించిందని మండిపడ్డారు.

రాష్ట్రాన్ని నడుపుతున్నది ఓ క్రిమినల్

» ఒక్క బరాజ్‌లో లోపముంటే ప్రాజెక్టు మొత్తం ఫెయిల్ అయినట్టేనా?

» కాంగ్రెస్‌లోకి ఎవరైనా వెళ్లాలి అనుకుంటే వాళ్ల ఖర్మ: కేటీఆర్



హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): "తెలంగాణ రాష్ట్రాన్ని నడుపుతున్నది ఓటుకు నోటు వ్యవహారంలో పట్టుబడిన వ్యక్తి. అతనో క్రిమినల్. ఆయనకు క్రిమినల్ ఆలోచనలే ఉంటాయి" అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐఏఎస్‌లపై ఆరోపణలను పాత్రికేయులు ప్రస్తావించగా.. "ఐఏఎస్‌ల మీద ఆరోపణలు వస్తే వారిపైనే కాదు. ఇంకెవరి మీదైనా చర్యలు తీసుకోవచ్చు. అధికారం ఆయన చేతుల్లోనే ఉంది" అని వ్యాఖ్యానించారు. మేడిగడ్డ బరాజ్‌లో చిన్న సమస్య వస్తే.. దానిని భూతద్దంలో పెట్టి మొత్తం ప్రాజెక్టు ఫెయిల్ అయ్యిందని చెప్పాలనుకుంటే అది వారి (కాంగ్రెస్ ప్రభుత్వం) మూర్ఖత్వం అవుతుందన్నారు. ప్రాజెక్టుల్లో ఏమైనా చిన్న చిన్న లోపాలుంటే ప్రభుత్వం సరి చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏ విచారణకైనా సిద్ధమని గత అసెంబ్లీ సమావేశాల్లో చెప్పామన్నారు.

'చలో నల్లగొండ'ను సక్సెస్ చేయండి

తెలంగాణ ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెడుతూ రేవంత్‌రెడ్డి కృష్ణా జలాలను కేఆర్‌ఎంబీకి అప్పజెప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 13న బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చలో నల్లగొండ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కేటీఆర్ చెప్పారు. శనివారం హైదరాబాద్ బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులతో, జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లతో సమావేశమైనట్లు తెలిపారు. నల్లగొండ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "పార్టీ నుంచి ఒకరో, ఇద్దరో పోతరనుకుంటే వారిష్టం.ఎవరైనా కాంగ్రెస్‌లోకి పోవాలనుకుంటే పోతరు. అది వారి ఖర్మ. మేం చేయగలిగిందేం లేదు" అని ఓ ప్రశ్నకు సమాధానంగా కేటీఆర్ చెప్పారు.

ప్రశ్నిస్తే కేసులా..!

» మాపై తప్పుడు కుట్ర కేసులు ఆపండి

» కేంద్రానికి పలు ప్రజాసంఘాల డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనను, హిందూత్వం పేరుతో బీజేపీ చేస్తున్న అరాచకాలను ఎండగడుతున్న ప్రజాసంఘాలపై తప్పుడు కేసులు బనాయించడం వెంటనే ఆపాలని పలు ప్రజాసంఘాలు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు శనివారం ఆల్ ఇండియా రెవెల్యూషనరీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏఐఆర్‌ఎస్‌వో), అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్‌ఏ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్), అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ సివిల్ రైట్స్ (ఏపీసీఆర్), భీమ్ ఆర్మీ, ప్రోగ్రెసివ్ లాయర్స్ అసోసియేషన్, పీపుల్స్ వాచ్, మజ్దూర్ అధికార్ సంఘటన్‌తో పాటు 39 ప్రజాసంఘాలు సంయుక్తంగా బహిరంగ లేఖను విడుదల చేశాయి. ఈ నెల 8న హైదరాబాద్‌లో ఎన్. వేణుగోపాల్, ఎన్.రవి శర్మల ఇళ్లపై ఎన్ఐటీ నిర్వహించినటువంటి దాడులను ఖండించాయి. గత ఆరు నెలల్లో తెలంగాణలో 140 మందికి పైగా ప్రజాసంఘాల నేతలపై తీవ్రమైన యూఏపీఏ కేసులు నమోదు చేశారని సంఘాలు పేర్కొన్నాయి. ప్రశ్నించే వారిని నేరస్తులుగా చిత్రీకరించడం ఆపాలని ప్రజాసంఘాలు కేంద్రాన్ని డిమాండ్ చేశాయి.

రామరాజ్యం కావాలా.. రాక్షసుల రాజ్యం కావాలా?

» కాంగ్రెస్ గెలిస్తే రామ మందిరం స్థానంలో బాబ్రీ మసీదు కడతారు

» నాకు రాముడు, మోదీ అండగా ఉన్నారు

» కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల పక్షాన రజాకార్ల పార్టీ రాక్షసులు ఉన్నారు

» నేను చచ్చిపోవాలని కేసీఆర్ తాంత్రిక పూజలు చేశారు

» 17 ఎంపీ స్థానాలు మావే: బండి సంజయ్

జగిత్యాల/హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రామరాజ్యం కావాలో.. రాక్షసుల రాజ్యం కావాలో ప్రజలు ఆలోచించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం నుంచి తన ప్రజాహిత యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రజాకార్ రాక్షసులకు వత్తాసు పలుకుతున్న రాహుల్ పాలన కావాలా? నిరంతరం ప్రజల కోసం పోరాడే బీజేపీ కావాలా? రాముడి వారసుల పార్టీ కావాలా? రాక్షసుల వారసుల పార్టీలు కావాలా? దేవుడిని నమ్మే బీజేపీ కావాలా? దేవుడిని నమ్మకుండా హేళన చేసే పార్టీలు కావాలా?' అని ప్రశ్నించారు. బండి సంజయ్‌కు అండగా ఎవరున్నారని కొందరు నేతలు కూస్తున్నారని, తనకు అండగా శ్రీరాముడు, ప్రధాని మోదీ ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పక్షాన రజాకార్ల పార్టీ రాక్షసులు ఉన్నారని వ్యాఖ్యానించారు. మోదీ ఓబీసీ కాదంటూ హేళన చేస్తున్న రాహుల్ గాంధీకి తనది ఏ కులమో, ఏ మతమో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. మోదీ కులం భారతీయత, మతం హిందూ మతం అని పేర్కొన్నారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రామ మందిరం స్థానంలో బాబ్రీ మసీదు కడతారన్నారు. కేసీఆర్ పనై పోయిందని, తాంత్రిక పూజలకు నిలయమైన ఫాంహౌస్‌కు ఎవరూ వెళ్లే సాహసం చేయడం లేదని చెప్పారు. తాను చచ్చిపోవాలని, కాళ్లు, చేతులు పడిపోవాలని కేసీఆర్ తాంత్రిక పూజలు చేసిండని, ఎవరు ఇతరుల నాశనం కోరుకుంటే చివరకు వాళ్లే నాశనమైపోతారన్నారు. కేసీఆర్ వేములవాడకు రూ.500 కోట్లు, కొండగట్టుకు రూ.100 కోట్లు ఇస్తానని చెప్పి.. ఆ దేవుళ్లకు కూడా శఠగోపం పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావును దారుణంగా అవమానించిందని, ఆయన చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు కూడా జరపలేదన్నారు. మేడిగడ్డ కుంగిపోవడానికి కారణం స్వయం ప్రకటిత మేధావి, బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ అని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల కాంట్రాక్టు పొందిన సంస్థను బెదిరించి తన వాళ్లకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ సంస్థ చేసిన పనుల వల్లే మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోయాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ 17 లోక్‌సభ స్థానాలు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


జగిత్యాల జిల్లా మేడిపల్లిలో మాట్లాడుతున్న సంజయ్

తొలిరోజు ప్రజాహిత యాత్ర సక్సెస్

బండి సంజయ్ ప్రజాహిత యాత్ర తొలిరోజు విజయవంతమైంది. కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రారంభించిన యాత్రకు వేలాది మంది జనం తరలివచ్చారు. యాత్రకు బయల్దేరే ముందు సంజయ్ తన తల్లికి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గురుకులంలో బాలికలకు కామెర్లు

» వికారాబాద్ పాఠశాలలో 40 మంది విద్యార్థినుల అస్వస్థత

» ఫిబ్రవరి 2 నుంచి 600 మందికి వైద్య పరీక్షలు

» కొందరికి విష జ్వరాలు.. అపారిశుధ్యమే కారణం

» అపరిశుభ్రంగా మరుగుదొడ్లు.. మిగతా పిల్లలు ఇళ్లకు


కొత్తగడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల

వికారాబాద్, ఫిబ్రవరి 10: వికారాబాద్ కొత్తగడి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో దాదాపు 600 మంది విద్యార్థినుల్లో కొందరు ఒకరి తర్వాత మరొకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పరీక్షలు చేయడంతో పలువురికి కామెర్లు ఉన్నట్లు తేలింది. పాఠశాలలో పారిశుధ్యలేమి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడమే విద్యార్థినుల అస్వస్థతకు కారణం అని వైద్యులు నిర్ధారించారు. ఈ గురుకులంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ డీఎంహెచ్‌వో పల్వాన్ కుమార్‌కు సమాచారం అందించారు. వైద్య బృందం పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించి ఈనెల 2 నుంచి పిల్లలకు వైద్యం అందిస్తున్నారు. విద్యార్థుల నుంచి రక్త నమూనాలను స్వీకరించగా వారిలో 40మంది విద్యార్థినులకుపైగా కామెర్లతో బాధపడుతున్నట్లు గుర్తించారు. మిగిలిన వారిలో కొందరికి వైరల్ ఫీవర్ ఉన్నట్లుగా నిర్ధారించారు. పిల్లల ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లారు. దీంతో గురుకులం దాదాపు ఖాళీ అయింది. కాగా పాఠశాలలో మరుగుదొడ్లు ఉపయోగించడానికి వీల్లేనంత అపరిశుభ్రంగా ఉన్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో సరిగా వసతులు లేకపోవడంతో తాము ఉండలేమని తల్లిదండ్రులతో విద్యార్థులు చెప్పుకొని బాధపడ్డట్లు తెలిసింది. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణను వివరణ కోరగా విద్యార్థుల వ్యక్తిగత అపరిశుభ్రత వల్లే అస్వస్థకు గురయ్యారని, వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు అందించడం జరిగిందన్నారు. డీఎంహెచ్‌వో పల్వాన్ కుమార్‌ను వివరణ కోరగా, పాఠశాలలో విద్యార్థుల అస్వస్థతకు గురైన మాట వాస్తవమేనని, రెండో నుంచి అక్కడ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. రక్త పరీక్షలు చేయగా విద్యార్థులకు జాండీస్‌గా గుర్తించడం జరిగిందన్నారు.

అపూర్వ సహోదరుల అవినీతి కథ!

» శివబాలకృష్ణ శాసించాడు..శివనవీన్ కుమార్ పాటించాడు..!!

» అన్న చెప్పిందే చేశానన్న నవీన్.. ఏసీబీ ప్రశ్నలకు అదే సమాధానం

» ప్రత్యామ్నాయ మార్గాలపై అధికారుల దృష్టి

» ప్రభుత్వానికి చేరిన ప్రాథమిక నివేదిక


హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అతని సోదరుడు నవీన్‌కుమార్ కూడా కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. నవీన్‌ను రిమాండ్‌కు పంపేవరకు జరిపిన ప్రాథమిక విచారణలో అతను "నాకేం తెలియదు. అన్న చెప్పినట్లే చేశాను" అనే జవాబు మినహా.. ఇతర వివరాలను వెల్లడించలేదని తెలిసింది. ఆస్తుల రిజిస్ట్రేషన్, నగదు లావాదేవీలు ఇతర అంశాలపై ఏ ప్రశ్న వేసినా.. పైన పేర్కొన్న సమాధానమే చెప్పినట్లు సమాచారం. బినామీల పేరుతో శివబాలకృష్ణ కూడబెట్టిన ఆస్తుల్లో 70% వరకు నవీన్‌కుమార్ పేరిటే ఉన్నట్లు ఏసీబీ నిగ్గుతేల్చింది. దీంతో ఇప్పుడు నవీన్‌పైనే దృష్టి సారించింది. ప్రాథమిక విచారణకు పెద్దగా సహకరించని నవీన్‌ను.. మరోమారు కస్టడీకి తీసుకున్నా.. పెద్దగా ఉపయోగం ఉండదని భావిస్తోంది. అందుకే అతని కస్టడీ కోసం పిటిషన్ వేయలేదని తెలుస్తోంది.

ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక

ఏసీబీ అధికారులు ఈ కేసుకు సంబంధించిన ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. శివబాలకృష్ణ ఏసీబీ కస్టడీలో వెల్లడించిన వివరాలు, దర్యాప్తులో ఓ ఐఏఎస్ అధికారి ప్రమేయం వెలుగులోకి రావడం వంటి అంశాలను ఆ నివేదికలో పొందుపరిచినట్లు తెలిసింది. సదరు ఐఏఎస్‌ను విచారించేందుకు ఇప్పటికే ఏసీబీ ప్రభుత్వం నుంచి అనుమతి కోరింది. ఒకవేళ సర్కారు నుంచి అనుమతి లభిస్తే.. ఈ కేసులో రెండో ఎపిసోడ్ ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. మరోవైపు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న శివబాలకృష్ణ బెయిల్ కోసం ఏసీబీ కోర్టును ఆశ్రయించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.

మరోసారి హిట్ కాంబినేషన్



'ఖుషి' చిత్రంతో ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం ఆయన 'ఫ్యామిలీస్టార్' చిత్రం షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. దీని తర్వాత చేయబోయే సినిమాలపై దృష్టి సారించిన విజయ్ కొత్త కథల అన్వేషణలో ఉన్నారు. తాజాగా ఆయన ఓ ప్రాజెక్ట్‌కు పచ్చజెండా ఊపారని టాలీవుడ్ టాక్. గతంలో విజయ్‌తో 'టాక్సీవాలా' చిత్రం రూపొందించిన రాహుల్ సాంకృత్యాన్ కొత్త చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. రాహుల్ సిద్ధం చేసిన స్క్రిప్ట్ నచ్చడంతో విజయ్ ఓకే చెప్పారట. టాలీవుడ్‌కు చెందిన పెద్ద నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుందని సమాచారం. 'టాక్సీవాలా' హిట్ అవ్వడంతో ఇప్పుడు అదే కాంబినేషన్‌లో వస్తున్న కొత్త చిత్రం కూడా అంతకు మించి విజయాన్ని అందుకుంటుందని విజయ్ అభిమానులు భావిస్తున్నారు. 'ఫ్యామిలీ స్టార్' చిత్రం తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ చిత్రం మొదలవనుంది.

అరుంధతి తరహా కథతో అనుష్క?



మరోసారి 'అరుంధతి' లాంటి శక్తిమంతమైన పాత్రలో అనుష్క కనిపించడం ఖాయం అంటున్నాయి టాలీవుడ్ ఇండస్ట్రీ వర్గాలు. ఎలాంటి ప్రచారం చేయకుండానే ఆమె ఓ సినిమాను ఓకే చేసి, సెట్స్ పైకి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో అనుష్క ఇప్పటిదాకా చేయని సరికొత్త పాత్రను పోషిస్తున్నారట. త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. క్రిష్ జాగర్లమూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారనీ, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోందని వార్తలు వస్తున్నా ఇప్పటిదాకా అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. కొన్నాళ్ల విరామం తర్వాత అనుష్క 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో ఎంట్రీ ఇచ్చి సూపర్‌హిట్ అందుకున్నారు. ఆమె ప్రస్తుతం ఓ మలయాళ చిత్రం చేస్తున్నారు.


ఆ ఫిర్యాదు చేసింది వాయుసేన అధికారి కాదు




సిద్ధార్థ్ ఆనంద్

హృతిక్ రోషన్, దీపికా పదుకొనే జంటగా నటించిన 'ఫైటర్' చిత్రం ఇటీవలే విడుదలై బాక్సాఫీసు దగ్గర యావరేజీగా నిలిచింది. ఈ చిత్రంలో హీరో హీరోయిన్ల ముద్దు సన్నివేశం వివాదాస్పదమైంది. దీనిపై చిత్ర దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ శనివారం స్పందించారు. 'ఫైటర్' సెన్సార్ పూర్తయ్యాక వాయుసేన అధికారులకు చూపించామని తెలిపారు. సినిమా చూసినవారిలో ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌తో పాటు మరో వందమంది అధికారులు ఉన్నారు, వారందరి నుంచి నిరభ్యంతర పత్రం తీసుకున్నామన్నారు. అయితే ముద్దు సన్నివేశంపై ఫిర్యాదు చేసిన వ్యక్తి పేరుతో భారత వైమానిక దళంలో ఏ అధికారీ లేరని మా దృష్టికి వచ్చింది, ఇలా చేసినవాళ్లెవరో మాకు తెలియడం లేదు అని సిద్ధార్థ్ అసహనం వ్యక్తం చేశారు. హృతిక్, దీపిక ఈ చిత్రంలో భారత వైమానిక దళ పైలెట్లుగా నటించారు. ఓ సన్నివేశంలో వారిద్దరి మధ్య వచ్చిన ముద్దు సన్నివేశంపై అస్సాంకు చెందిన వాయుసేన అధికారి సౌమ్యా దీప్‌దాస్ చిత్రబృందానికి లీగల్ నోటీసులు పంపారనే విషయం చర్చనీయాంశంగా మారింది. యూనిఫాంలో ఉండగా ముద్దు సన్నివేశాలు చిత్రీకరించడం అంటే సైన్యాన్ని అవమానించడమేనని అందులో అభ్యంతరం వ్యక్తం చేశారని న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు వార్తలొచ్చాయి.

బయోపిక్ కథ బాలీవుడ్‌కు కలిసొచ్చేనా?







కమర్షియల్ చిత్రాలతో పాటు ప్రయోగాత్మక చిత్రాలకు బాలీవుడ్ పెట్టింది పేరు. భారీ బడ్జెట్ చిత్రాలతో బాక్సాఫీసు దగ్గర వసూళ్ల మోత మోగించిన హిందీ చిత్రాలు లెక్కకు మిక్కిలి. అయితే కొన్నాళ్లుగా బాలీవుడ్ కథలు కాసులు కురిపించడం లేదు. అరకొర హిట్లతోనే బండి లాగించాల్సిన పరిస్థితి నిర్మాతలది. మల్టీస్టారర్‌లు, యాక్షన్ థ్రిల్లర్‌లు, లవ్ స్టోరీలు.. ఇలా జానర్ ఏదైనా బాక్సాఫీసు దగ్గర భంగపాటు తప్పడం లేదు. రొటీన్ కమర్షియల్ ఫార్ములా వర్కవుట్ అవ్వకపోవడంతో బాలీవుడ్ దర్శక నిర్మాతలు సక్సెస్ కోసం కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. అందులో భాగమే బయోపిక్ ట్రెండ్. ప్రముఖుల జీవిత చరిత్రలతో పలు సినిమాలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న హిందీ బయోపిక్‌లపై ఓ లుక్కేద్దాం.

ఈ ఏడాది మరి కొన్ని బయోపిక్ చిత్రాలు ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. దక్షిణాదిన బయోపిక్ ట్రెండ్ తగ్గుముఖం పట్టినా హిందీలో మాత్రం ప్రముఖుల జీవిత చరిత్రతో తెరకెక్కే చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. క్రీడా విజేతలు, సినీ, రాజకీయ ప్రముఖులు, సైన్యాధికారులు, సామాజిక కార్యకర్తల జీవితగాథల ఆధారంగా హిందీలో ప్రస్తుతం పలు బయోపిక్ చిత్రాలు రూపుదిద్దుకుంటున్నాయి.

నిర్మాతగానా, నటుడిగానా?

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉజ్వల్ నికమ్ జీవిత కథ ఆధారంగా హిందీలో ఓ చిత్రం తెరకెక్కనుంది. అవినాష్ అరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం అమీర్‌ఖాన్ సొంత ప్రొడక్షన్‌లో తెరకెక్కుతోంది. ఆయనే టైటిల్ రోల్ పోషించనున్నారని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. కానీ అధికారిక ప్రకటన రాలేదు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎన్నో సంచలన కేసులను వాదించి గెలిచిన ఘనత ఉజ్వల్ సొంతం. 1993 ముంబై పేలుళ్లు, గుల్షన్ కుమార్ తదితర కేసులను ఆయన టేకప్ చేశారు.

12th ఫెయిల్ చిత్రంలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు విక్రాంత్ మాసే. ఐపీఎస్ ఆఫీసర్ మనోజ్ కుమార్ శర్మ జీవిత కథతో ఈ చిత్రం తెరకెక్కింది. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి, అనేక కష్టనష్టాలకు ఓర్చి ఐపీఎస్‌గా ఎదిగిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. గతేడాది ఈ చిత్రం దేశవ్యాప్తంగా పలు భాషల్లో విడుదలైంది. అన్నిచోట్లా చక్కటి ప్రేక్షకాదరణ పొందింది. విక్రాంత్ మాసే నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు మరో బయోపిక్‌లో నటించేందుకు విక్రాంత్ సిద్ధమయ్యారు.

ప్రఖ్యాత రచయిత రస్కిన్ బాండ్ ప్రేమ కథ ఆధారంగా రచయిత నిరంజన్ అయ్యంగార్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో విక్రాంత్ మాసే టైటిల్ పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది.

ప్రముఖ బాలీవుడ్ నృత్యదర్శకురాలు సరోజ్‌ఖాన్ బయోపిక్ తెరకెక్కుతోంది. భూషణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్‌లో అనేక సూపర్ హిట్ చిత్రాలకు ఆమె నృత్య దర్శకత్వం వహించారు. మూడు వేలకు పైగా పాటలకు కొరియోగ్రఫీ చేశారు. బాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంతోమంది నృత్య దర్శకులను అందించారు. ఈ బయోపిక్‌కు హన్సల్ మెహతా దర్శకత్వం వహిస్తున్నారు. సరోజ్‌ఖాన్ జీవితంలోని వివిధ దశలను ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉంది. సరోజ్‌ఖాన్ పాత్రను మాధురీ దీక్షిత్ పోషించనున్నారని సమాచారం.

అనుపమ్‌ఖేర్ టైటిల్ పాత్రలో

నోబెల్ పురస్కార గ్రహీత, కవి రవీంద్రనాథ్ ఠాగూర్ జీవితం ఆధారంగా రూపుదిద్దుకుంటున్న చిత్రంలో అనుపమ్ ఖేర్ టైటిల్ పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన ఫస్ట్‌లుక్‌ను ఇటీవలె విడుదల చేశారు. తెల్లటి జుట్టు, పొడవాటి గడ్డంతో ఠాగూర్ అవతారంలో అనుపమ్ ఆకట్టుకున్నారు. నటుడిగా ఆయనకు ఇది 538వ చిత్రం. గురుదేవుని పాత్ర పోషించే భాగ్యం దక్కడంతో నా జీవితం ధన్యమైందని అనుపమ్ సోషల్ మీడియాలో స్పందించారు. అనుపమ్ ఖేర్ గతంలో 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' చిత్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాత్రను పోషించారు. కంగనా రనౌత్ నటిస్తున్న 'ఎమర్జెన్సీ' చిత్రంలో ఆయన లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ పాత్రలో కనిపించనున్నారు.



బాలీవుడ్‌కు సూరారై పొట్రు

ప్రముఖ వ్యాపారవేత్త, ఎయిర్‌డెక్కన్ వ్యవస్థాపకులు జీ ఆర్ గోపీనాథ్ జీవితచరిత్ర 'సింప్లి ఫ్లై' అనే పుస్తకం ఆధారంగా దర్శకురాలు సుధా కొంగర తెరకెక్కించిన చిత్రం 'సూరారై పొట్రు' తెలుగులో 'ఆకాశమే నీ హద్దు'. విలక్షణ నటుడు సూర్య ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రం పలు భాషల్లో చక్కటి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. దక్షిణాది ప్రేక్షకులను ఈ సినిమా అమితంగా అలరించింది. దాంతో బాలీవుడ్ జనాలు అప్పుడే ఈ సినిమా రీమేక్ హక్కులపై కన్నేశారు. చాలామంది ప్రయత్నించినా చివరికి ఆ అవకాశం అక్షయ్‌కుమార్‌కు దక్కింది. రాధికా మదన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. రీమేక్ చిత్రానికి కూడా సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్నారు.





కొన్నాళ్ల క్రితం దక్షిణాదినా ఉధృతంగా కొనసాగిన బయోపిక్ ట్రెండ్ ఇప్పుడు తగ్గిపోయింది. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ జానర్‌లో వచ్చే చిత్రాల సంఖ్య పెరుగుతుండడం విశేషం. నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు, రియల్‌లైఫ్ డ్రామా ఉండడంతో బయోపిక్ చిత్రాలు చేసేందుకు బాలీవుడ్ యువ హీరోలు ముందుకు వస్తున్నారు.





జూన్‌లో చాంపియన్ రాక

ఆర్మీలో అనుభవజ్ఞుడు, క్రీడల్లో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న మురళీకాంత్ పేట్కర్ లాంటి గొప్ప వ్యక్తి జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం 'చందు చాంపియన్'. కార్తిక్ ఆర్యన్ హీరోగా కబీర్‌ఖాన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోంది. 1970లో జరిగిన కామన్వెల్త్, 1972లో జరిగిన పారా ఒలంపిక్ క్రీడల్లో ఆయన బంగారు పతకాలు సాధించి భారతీయులకు గర్వకారణమయ్యారు. ఈ చిత్రాన్ని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. తొలిసారి కార్తిక్ ఆర్యన్‌తో శ్రద్ధాకపూర్ జోడీ కడుతున్నారు. ఈ ఏడాది జూన్ 14న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

తండ్రీ కొడుకుల కాంబినేషన్‌లో

అనిల్‌కపూర్ తనయుడు హర్షవర్ధన్‌కపూర్ టైటిల్ రోల్‌లో ఒలింపిక్స్‌లో స్వర్ణ పతక విజేత షూటర్ అభినవ్ బింద్రా జీవితం ఆధారంగా ఓ చిత్రం తెరకెక్కుతోంది. అభినవ్ ఆత్మకథ 'ఎ షాట్ ఎట్ హిస్టరీ: మై అబ్సెసివ్ జర్నీ టు ఒలింపిక్ గోల్డ్' ఆధారంగా ఈ బయోపిక్‌ను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ జరుగుతోంది. ఇందులో అభినవ్ తండ్రి పాత్రను అనిల్‌కపూర్ పోషిస్తున్నారని సమాచారం.

సుబ్రతారాయ్ జీవిత కథతో

సహారా పరివార్ గ్రూప్ వ్యవస్థాపకుడు దివంగత సుబ్రతారాయ్ వ్యాపారరంగంలో అంచెలంచెలుగా ఎదిగి, పెద్ద వ్యాపార సామ్రాజ్యానికి అధినేత అయిన తీరును 'సహార శ్రీ' చిత్రంలో చూపించబోతున్నారు. వివాదాస్పద చిత్రం 'ద కేరళ స్టోరీ' దర్శకుడు సుదీప్తో సేన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. డాక్టర్ జయంతి లాల్, సందీప్ సింగ్ నిర్మిస్తున్నారు. ఏ. ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. సుబ్రతారాయ్ పాత్రను ఎవరు పోషిస్తున్నారో వెల్లడించాల్సి ఉంది.

కంగన ఎమర్జెన్సీ

మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవితంలోని కీలక ఘట్టాలతో తెరకెక్కుతున్న చిత్రం 'ఎమర్జెన్సీ'. బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ టైటిల్ పాత్ర పోషించడంతో పాటు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. 1975 నాటి ఎమర్జెన్సీ పరిస్థితులను ఈ సినిమాలో చూపించనున్నారు. ఇందిరాగాంధీ పాత్రలో కంగన ఒదిగిపోయిన తీరు ప్రచార చిత్రాల్లో ఆకట్టుకుంటోంది. గతేడాది నవంబర్ 24న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా విడుదల వాయిదా పడింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారని తెలుస్తోంది.

మీనాకుమారిగా కృతీసనన్?

ఒకప్పటి బాలీవుడ్ ప్రముఖనటి మీనాకుమారి బయోపిక్ తెరకెక్కుతోంది. విషాదభరితమైన పాత్రల్లో మెప్పించిన మీనాకుమారి ట్రాజెడీ క్వీన్‌గా అభిమానుల్లో గుర్తింపు పొందారు. కెరీర్ మంచి దశలో ఉన్న సమయంలో ఆమె చనిపోయారు. ఈ బయోపిక్‌కు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఈ ఏడాదే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. మీనాకుమారి పాత్రను కృతీసనన్ పోషిస్తారని సమాచారం.



దర్శకుడు సుదీప్తో సేన్

పంకజ్ త్రిపాఠి టైటిల్ పాత్రలో మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జీవిత చరిత్ర ఆధారంగా బాలీవుడ్‌లో తెరకెక్కిన చిత్రం 'మై అటల్ హూ'. జనవరిలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది.



సూర్యకాంతం మంచి మనసు

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగేశ్వరరావు ద్విపాత్రాభినయంలో రూపుదిద్దుకొన్న చిత్రం 'బుద్ధిమంతుడు'. ఆయనతో బాపు, రమణలు తీసిన తొలి చిత్రం ఇది. ఇందులో పూజారిగా, ఆధునిక భావాలు కలిగిన యువకుడిగా అక్కినేని పరస్పర విరుద్ధమైన రెండు పాత్రలను పోషించారు. ఈ సినిమాలో సూర్యకాంతం కూడా ఓ కీలక పాత్ర పోషించారు. చిత్రం అంతా పూర్తయ్యాక ఆమె ఇంటికి వెళ్లి నిర్మాత ముళ్లపూడి రమణ వెళ్లి పారితోషికం ఇవ్వబోతే 'ఇప్పుడిప్పుడే మీరు రంగంలోకి అడుగుపెట్టారు. నిలదొక్కుకుని వృద్ధిలోకి రండి. అప్పుడు తీసుకుంటా నా ఫీజు' అన్నారు సూర్యకాంతం. తెరపై పోషించే పాత్రలకు పూర్తి భిన్నంగా ఉండేవారు ఆమె. మద్రాసులో షూటింగ్ జరుగుతుంటే ప్రతి రోజూ తన ఇంటి నుంచి పులిహోర, చక్కెర పొంగలి, ఆవడలు తయారు చేసి పెద్ద క్యారెజీలో పెట్టుకుని తీసుకు వచ్చి అందరికీ పెట్టేవారు. ఆమె ఉంటే షూటింగ్‌లో ప్రతి రోజూ విందే.

చిన్న చిత్రాలలో పెద్ద విజయం

స్టార్స్ లేకుండా తీసిన ఓ సినిమా సైలెంట్‌గా హిట్ అయి సూపర్ షేర్స్‌తో 38 కేంద్రాల్లో వందరోజులు ఆడడమే కాదు సిల్వర్ జూబ్లీ జరుపుకోవడం ఆ రోజుల్లో అందరినీ ఆశ్చర్య పరిచిన అంశం. ఆ సినిమా పేరు దేవి. ఆ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత ఎం.ఎస్. రాజు. పెద్ద హీరోలతో పెద్ద హిట్స్ తీయడం కంటే కథే హీరోగా, గ్రాఫిక్ వర్క్ స్పెషల్ ఎటాక్షన్ గా అతున్నత సాంకేతిక విలువలతో ఓ సినిమాను నిర్మించి ఘన విజయం సాధించడం గొప్ప విషయమే. నిజం చెప్పాలంటే అలాంటి విజయంలో ఎంతో థ్రిల్ ఉంటుంది. మాటల్లో చెప్పలేనంతఆత్మసంతృప్తి ఉంటుంది. అదో రకమైన కిక్ ఉంటుంది.



మలయాళ నటుడు సిజ్జు హీరోగా నటించిన 'దేవి' చిత్రంలో సీనియర్ హీరోయిన్ మంజుల కుమార్తె వనిత కథానాయికగా నటించారు. భానుచందర్, బాబూమోహన్, షావుకారు జానకి ఇతర ముఖ్య పాత్రలను పోషించిన ఈ సినిమాలో ప్రేమ నాగదేవతగా నటించారు. మిగిలిన పాత్రలను కొత్త నటీనటులు పోషించారు. 'దేవి' చిత్రాన్ని ప్రారంభించి, కోట్లాది రూపాయలు ఆ సినిమా మీద ఖర్చు పెడుతున్నప్పుడు నిర్మాత ఎం.ఎస్. రాజును చూసి చాలా మంది రకరకాలుగా కామెంట్స్ చేశారు. ప్రాజెక్టు డిలే అవుతున్నకొద్దీ 'హని' (ఎంఎస్. రాజును పరిశ్రమలో అందరూ ఇలాగే పిలుస్తారు) ఓవర్ కాన్ఫిడెన్స్‌తో అనవసరంగా ఈ సినిమా మొదలు పెట్టాడు... దెబ్బ తింటాడు' అని. అయినా ఆ కామెంట్స్‌కు ఏ మాత్రం ఇరిటేట్ అవకుండా తన సర్వ శక్తుల్నీ 'దేవి' చిత్రం మీదే కేంద్రీకరించారాయన. ఆ చిత్ర నిర్మాణాన్ని ఒక యజ్ఞంలా భావించి, హిట్ కొట్టాలనే కసితో కృషి చేశారు దర్శకుడు కోడి రామకృష్ణ.

తెలుగు తెరపై అంతకుముందు ఎన్నడూ చూడని స్పెషల్ ఎఫెక్ట్స్ 'దేవి' చిత్రంలో కనిపించడంతో 1999 మార్చి 12న విడుదలైన ఈ చిత్రం చూసి ఆడియన్స్ థ్రిల్ అయ్యారు. దాంతో తొలి రోజు నుంచే వసూళ్ల ప్రభంజనం మొదలైంది. ఈ సినిమా కొనుక్కున్న బయర్లు రూపాయికి రూపాయి లాభం చూశారు.

ఇండస్ట్రీ పుట్టి పెరిగాక సూపర్ సిక్స్‌గా గుర్తింపు పొందిన చిత్రాల్లో ఒకటిగా దేవి నిలిచింది. అయితే మిగిలిన ఐదు చిత్రాలూ భారీ తారాగణంతో తయారైనవే. తమిళంలోకి ఈ చిత్రాన్ని డబ్ చేశారు. కర్ణాటక లో తెలుగు వెర్షన్ విడుదల చేశారు. తమిళ, కర్ణాటక రాష్ట్రాల్లో 22 కోట్ల రూపాయల షేర్ సంపాదించి దేవి సంచలనం సృష్టించింది. హిందీలో కూడా దేవి విశ్వరూపం చూపించింది.








ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
సండర్‌లెండ్ టిల్ ఐ డై	వెబ్‌సిరీస్ 3	ఫిబ్రవరి 13
లవ్ ఈజ్ బ్లైండ్	వెబ్‌సిరీస్ 6	ఫిబ్రవరి 14
ప్లేయర్స్	హాలీవుడ్ మూవీ	ఫిబ్రవరి 14
ఐన్‌స్టీన్ అండ్ ది బాంబ్	హాలీవుడ్ మూవీ	ఫిబ్రవరి 16
అమెజాన్ ప్రైమ్		
ఫైవ్ బ్లైండ్ డేట్స్	వెబ్‌సిరీస్	ఫిబ్రవరి 13
దిస్ ఈజ్ మీ...నౌ	హాలీవుడ్ మూవీ	ఫిబ్రవరి 16
జీ 5		
క్వీన్ ఎలిజబెత్	మలయాళ చిత్రం	ఫిబ్రవరి 14
ది కేరళ స్టోరీ	హిందీ డబ్బింగ్	ఫిబ్రవరి 16
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్		
ట్రాకర్	వెబ్‌సిరీస్	ఫిబ్రవరి 12
సబ నయగన్	తమిళ చిత్రం	ఫిబ్రవరి 14
ఓజ్లర్	మలయాళ చిత్రం	ఫిబ్రవరి 15
నా సామిరంగ	తెలుగు చిత్రం	ఫిబ్రవరి 17
సలార్	హిందీ డబ్బింగ్	ఫిబ్రవరి 16
సోనీ లివ్		
రాయ్ సింఘాని వర్సెస్ రాయ్‌సింఘాని	హిందీ సిరీస్	ఫిబ్రవరి 12
ఆహా...		
వీరమారి లవ్‌స్టోరీ	తమిళ చిత్రం	ఫిబ్రవరి 14
ఆపిల్ టీవీ ప్లస్		
ది న్యూ లుక్	వెబ్‌సిరీస్	ఫిబ్రవరి 14

ఆంధ్రజ్యోతి దిక్సూచి
diksuchi@andhrajyothy.com
హైదరాబాద్ ● ఆదివారం 11 ఫిబ్రవరి 2024

బయోటెక్నాలజీ విభాగాల్లో పీజీ ప్రవేశాలకు ఉద్దేశించిన గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్-బయోటెక్నాలజీ (జీఏటీ-బీ) 2024, అలాగే జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌ల కోసం నిర్దేశించిన బయోటెక్నాలజీ ఎలిజిబిలిటీ టెస్ట్(బీఈటీ) 2024లకు నోటిఫికేషన్ వెలువడింది. వీటిని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తోంది. ఈ పరీక్షల సిలబస్, పార్టిసిపేటింగ్ యూనివర్సిటీలు, సీట్ల వివరాలకోసం వెబ్‌సైట్ చూడవచ్చు.



బయోటెక్నాలజీలో ప్రవేశానికి జీఏటీ-బీ/ బీఈటీ

జీఏటీ-బీ

ఈ ఎగ్జామ్ ద్వారా పార్టిసిపేటింగ్ ఇన్‌స్టిట్యూషన్స్/యూనివర్సిటీల్లో అడ్మిషన్స్ పొందే అవకాశం లభిస్తుంది. ఎమ్మెస్సీ(బయోటెక్నాలజీ/అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ/సంబంధిత విభాగాలు), ఎంటెక్(బయోటెక్నాలజీ/ సంబంధిత విభాగాలు), ఎంవీఎస్సీ(యానిమల్ బయోటెక్నాలజీ) కోర్సులు అందుబాటులో ఉన్నాయి. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎమ్మెస్సీ(బయోటెక్నాలజీ) 30 సీట్లు, ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ(మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనెటిక్స్) 10 సీట్లు ఉన్నాయి.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 55 శాతం మార్కులతో బీఎస్సీ(ఫిజికల్ సైన్సెస్/బయలాజికల్ సైన్సెస్/అగ్రికల్చర్/వెటర్నరీ/ఫిషరీస్/ఫార్మసీ/ఇంజనీరింగ్/లైఫ్ సైన్సెస్/బయోటెక్నాలజీ/జెనెటిక్స్/మైక్రోబయాలజీ/బయో ఇన్ఫర్మాటిక్స్/ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్)/ఎంబీబీఎస్/బీడీఎస్/బీవీఎస్సీ/బీఏఎంఎస్/బీహెచ్ఎంఎస్/బీపీటీ/బీఈ/బీటెక్ (బయోటెక్నాలజీ/కెమికల్ ఇంజనీరింగ్/ఫుడ్ ఇంజనీరింగ్/ఫుడ్ ప్రాసెస్ టెక్నాలజీ/డెయిరీ టెక్నాలజీ/జెనెటిక్ ఇంజనీరింగ్)/బీఎఫ్ఎస్సీ/ అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్(సైన్స్/అప్లయిడ్ సైన్స్) ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(జీఏటీ-బీ) వివరాలు: దీనిని సీబీటీ విధానంలో నిర్వహిస్తారు. అన్నీ మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలే అడుగుతారు. ఇందులో రెండు సెక్షన్‌లు ఉంటాయి. మొదటి సెక్షన్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథమెటిక్స్, బయాలజీ సబ్జెక్టుల నుంచి ఇంటర్ స్థాయిలో 60 ప్రశ్నలు ఇస్తారు. అన్నింటికీ సమాధానాలు గుర్తించాలి. ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే అర మార్కు కోత విధిస్తారు రెండో సెక్షన్‌లో బేసిక్ బయాలజీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, సంబంధిత విభాగాలనుంచి డిగ్రీ స్థాయిలో 100 ప్రశ్నలు అడుగుతారు. వీటిలో 60 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. ప్రశ్నకు మూడు మార్కులు ఉంటాయి. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. మొత్తం మార్కులు 240. పరీక్ష సమయం మూడు గంటలు. ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు కోర్సును అనుసరించి స్టయిపెండ్ ఇస్తారు. ఎమ్మెస్సీ(బయోటెక్నాలజీ & సంబంధిత విభాగాలు) అభ్యర్థులకు నెలకు రూ.5,000; ఎమ్మెస్సీ అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ అభ్యర్థులకు నెలకు రూ.7,500; ఎంటెక్/ఎంవీఎస్సీ అభ్యర్థులకు నెలకు రూ.12,000 చెల్లిస్తారు.

బీఈటీ

ఈ ఎగ్జామ్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా రెండు కేటగిరీల్లో మెరిట్ లిస్ట్‌లను రూపొందిస్తారు. మొదటి కేటగిరీ అభ్యర్థులకు డీబీటీ జేఆర్ఎఫ్ లభిస్తుంది. వీరు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్సిటీల్లో పీహెచ్‌డీకి రిజిస్టర్ చేసుకోవచ్చు. ఫెలోషిప్ లెటర్ అందుకొన్న రెండేళ్లలోపు వీరు పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో చేరాల్సి ఉంటుంది. రెండో కేటగిరీ అభ్యర్థులను డీబీటీ స్పాన్సర్డ్ ప్రాజెక్టుకు ఎంపిక చేస్తారు. దీనిని నెట్/గేట్ అర్హతకు సమానంగా పరిగణిస్తారు. డీఎస్‌టీ నిబంధనల ప్రకారం వీరు కూడా పీహెచ్‌డీకి అప్లయ్ చేసుకోవచ్చు. వీరికి డీబీటీ ఫెలోషిప్ లభించదు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ప్రథమ శ్రేణి మార్కులతో బీఈ/బీటెక్/ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు బయోటెక్నాలజీ/లైఫ్ సైన్సెస్/బయోమెడికల్/బయో ఇన్ఫర్మాటిక్స్/ బయోకెమిస్ట్రీ/బయోఫిజిక్స్/బోటనీ/కెమిస్ట్రీ/కంప్యూటేషనల్ బయాలజీ/జెనెటిక్స్/మైక్రో బయాలజీ/ జువాలజీ స్పెషలైజేషన్‌లతో ఎమ్మెస్సీ/ఎంటెక్/ఎంవీఎస్సీ/ఎం.ఫార్మసీ/ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ పూర్తి చేసి ఉండాలి. అభ్యర్థుల వయసు దరఖాస్తు నాటికి జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 28 ఏళ్లు; మహిళలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 33 ఏళ్లు; ఓబీసీ అభ్యర్థులకు 31 ఏళ్లు మించకూడదు.

బయోటెక్నాలజీ ఎలిజిబిలిటీ టెస్ట్(బీఈటీ) వివరాలు: ఇందులో కూడా రెండు సెక్షన్‌లు ఉంటాయి. అన్నీ మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలే ఇస్తారు. మొదటి సెక్షన్‌లో జనరల్ సైన్స్, మేథమెటిక్స్, కెమిస్ట్రీ, జనరల్ ఆప్టిట్యూడ్, అనలిటికల్ క్వాంటిటేటివ్ ఎబిలిటీ, జనరల్ బయోటెక్నాలజీ అంశాల నుంచి 50 ప్రశ్నలు అడుగుతారు. అన్నింటికీ సమాధానాలు గుర్తించాలి. రెండో సెక్షన్‌లో బయోటెక్నాలజీ అంశాల నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వీటిలో 50 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. రెండు సెక్షన్లలో ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు నిర్దేశించారు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. మొత్తం మార్కులు 300. పరీక్ష సమయం మూడు గంటలు.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1200; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 6
- **కరక్షన్ విండో ఓపెన్:** మార్చి 8, 9
- **పరీక్ష కేంద్రాలు:** గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం, హైదరాబాద్, సికింద్రాబాద్
- **జీఏటీ-బీ/బీఈటీ 2024 తేదీ:** ఏప్రిల్ 20
- **వెబ్‌సైట్:** www.nta.ac.in

మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి నీట్ యూజీ

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)- అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి ఉద్దేశించిన నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ఎగ్జామ్‌లో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఎంబీబీఎస్, బీడీఎస్, బీఏఎంఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో అడ్మిషన్స్ ఇస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ/ప్రైవేట్/అనుబంధ మెడికల్/డెంటల్/ఆయుష్ కళాశాలలు; డీమ్డ్ యూనివర్సిటీలు; ఎయిమ్స్, జిప్మర్ ఇన్‌స్టిట్యూషన్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. ఆలిండియా కోటా కింద 15 శాతం సీట్లు ప్రత్యేకించారు. ఈ ఏడాది పరీక్ష సిలబస్‌ను తగ్గించారు. నూతన సిలబస్ వివరాలను నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ/బయోటెక్నాలజీ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 50 శాతం మార్కులు తప్పనిసరి. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలు రాసే వారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు 2007 డిసెంబరు 31లోపు జన్మించి ఉండాలి. అడ్మిషన్ నాటికి 17 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి నిబంధనలు లేవు. విదేశీ విద్యార్థులు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ) నిబంధనల మేరకు నిర్దేశిత సర్టిఫికెట్లు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.



నీట్ యూజీ వివరాలు: ఈ పరీక్షని ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ సహా హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, గుజరాతీ, బెంగాలీ, అస్సామీ భాషల్లో నిర్వహిస్తారు. వీటిలో ఒకదాన్ని అభ్యర్థులు ఎంచుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లీష్‌ను ఎంచుకొంటే ఆంగ్ల భాషలో మాత్రమే ప్రశ్నపత్రాన్ని ఇస్తారు. మిగిలినవాటికైతే ఎంచుకొన్న లాంగ్వేజ్‌తో పాటు ఇంగ్లీష్‌లో కూడా ప్రశ్నలు ఉంటాయి. ఈ ఎగ్జామ్‌లో మొత్తం 200 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఫిజిక్స్ కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టుల నుంచి ఒక్కోదానిలో 50 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి సబ్జెక్టులో రెండు సెక్షన్‌లు ఉంటాయి. మొదటి సెక్షన్‌లో 35 ప్రశ్నలు ఇస్తారు. వీటన్నింటికి సమాధానాలు గుర్తించాలి. రెండో సెక్షన్‌లో 15 ప్రశ్నలు ఇస్తారు. వీటిలో ఏవైనా పదింటికి సమాధానాలు గుర్తించాలి. పది కంటే ఎక్కువ ప్రశ్నలకు ఆన్సర్ గుర్తిస్తే మొదటి పది సమాధానాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. అభ్యర్థులు సమాధానాలను బాల్ పాయింట్ పెన్‌తో ఓఎంఆర్ పత్రం మీద గుర్తించాలి. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు నిర్దేశించారు. మొత్తం మార్కులు 720. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం మూడు గంటల ఇరవై నిమిషాలు.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1700; ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1600; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1000
- **చివరి తేదీ:** మార్చి 9
- **నీట్ యూజీ 2024 తేదీ:** మే 5
- **ఫలితాలు విడుదల:** జూన్ 14
- **వెబ్‌సైట్:** exams.nta.ac.in/NEET

విటమిన్



గాడిద చదువు

అనగనగా ఒక రాజ్యం. ఆ రాజ్యంలోకి ఓ పెద్ద మనిషి సుదూర ప్రాంతాలనుంచి వచ్చాడు. తాయత్తులు, విభూతితో సన్యాసిలా ఉన్నాడు. అయితే అతనికి మంచి విషయ పరిజ్ఞానం ఉంది. పైగా తాను వేదపండితుడిని అని చెప్పాడు. గొప్ప విద్వాంసుడు అని ఇతర దేశాల వారు పిలుస్తారని చెప్పుకొన్నాడు. అందరూ ఆయన గురించి ప్రశంసించారు. ఇలా వారి నోటా వీరి నోటా పడి రాజుగారికి తెలిసింది.

రాజుగారు ఆ పెద్ద మనిషిని ఆహ్వానించాడు. ఆ పెద్ద మనిషి ఏవో పద్యాలతో రాజుగారిని పొగిడారు. 'మీరు మహా విద్వాంసులట. ఎవరికైనా విద్య నేర్పగలరట. మీలాంటి గొప్ప వాడు ఈ దరిదాపుల్లో లేరట' అన్నారు రాజుగారు. 'ధన్యవాదాలు మహారాజా.. మీరు నన్ను గుర్తించినందుకు. నేను ఎవరికైనా వేదాలను బోధించగలను. ఆ మాటకొస్తే గాడిదకు కూడా వేదాలు నేర్పించే శక్తి నాకుంది' అన్నాడు. వెంటనే రాజుగారు మీసం దువ్వి.. 'మన రాజ్యంలో పనికి మాలిన గాడిద ఒకటి ఉంది. దానికి అరవటమే తెలుసు' అన్నాడు. 'ఆ గాడిదకు వేదం నేర్పుతా మహారాజా' అంటూనే ఆ పెద్దాయనను కరతాళ ధ్వనులు వినపడ్డాయి.

వెంటనే రాజావారు ఆ గాడిదను తెప్పించారు. 'అయ్యా.. పెద్ద మనిషి ఈ గాడిదకు వేదం నేర్పాలి' అన్నాడు. 'చిత్తం మహారాజా' అన్నాడు. 'ఎన్నేళ్లు పడుతుంది' అని అడిగాడు. 'పదేళ్లు సమయం చాలు' అన్నాడు పెద్ద మనిషి. 'అయితే బుద్ధిగా ఈ గాడిదకు నేర్పించు' అంటూ పరాచకం ఆడినట్లు మాట్లాడారు రాజుగారు. ఆ తర్వాత ఇంకో మాట.. అంటూ రాజుగారు ఇలా అన్నారు. 'నీవు కాని ఈ గాడిదకు వేదం నేర్పించకపోతే నీ తలను ఖండించి.. శరీరాన్ని రెండు భాగాలుగా చీల్చేస్తాను' అన్నాడు. రాజుగారి పౌరుషం, కోపం చూసి అందరూ సభలో అదిరి పడ్డారు. 'మహారాజా.. మీ మాట వేదవాక్కు. మీరు చెప్పినట్లే నడుచుకుంటా. అయితే నెలకు వెయ్యి వరహాలు నాకు ఇవ్వాల్సి ఉంటుంది. గురుదక్షిణ మరి' అన్నాడు. 'ఇదేమి స్థితి' అన్నారంతా. 'అవును.. దానికి తిండి. వాక్ శుద్ధి నేర్పించటానికి ఈ ధనం తక్కువే' అన్నాడు. 'అంతేనా.. నెలకు వెయ్యి వరహాలు తీసుకో' అన్నాడు. పెద్ద మనిషి సంతోషంతో వెనుదిరిగాడు.

ఆ పెద్ద మనిషికి సన్నిహితుడైన ఓ వ్యక్తి ఆ సభలో ఉన్నాడు. వేగంగా పెద్ద మనిషి దగ్గరకు పోయాడు. 'గాడిదను తీసుకువచ్చే బాధ్యత నీదే' అన్నాడు తన మిత్రుడితో. ఇంటికి వెళుతూ తన మిత్రుడు పెద్ద మనిషిని అడిగాడు. 'ఈ గాడిద వేదం నేర్చుకోదు. చదవలేదు. ఈ పిచ్చి మాటలు మాట్లాడావెందుకూ. నీ తల పోతుంది' అన్నాడు. 'పిచ్చివాడా.. నెలకు ఎలానూ వెయ్యి వరహాలు వస్తాయి. పైగా పదేళ్ల పాటు హాయిగా ఉండొచ్చు. పదేళ్లకు ఆ రాజుగారు ఉంటారో లేదో! ఆ మాటకొస్తే ఆ గాడిద బతికి ఉంటుందో లేదో తెలీదు' అన్నాడు. 'బావుంది.. గాడిద చదువు' అన్నాడు ఆ పెద్దమనిషి మిత్రుడు.

చుక్కలు కలిపి రంగులు వేయండి




7 తేడాలను గుర్తించండి



దారి కనుక్కోండి



సరైన నీడ ఏది?



డైలీ సుడోకు - 227

			5	2			1	4
6		1		7				
						2		
	8	4	9					
	6						4	
					8	7	2	
		6						
				4		3		5
7	4			1	6			

సుడోకు - 226 సమాధానం

8	9	6	3	1	7	5	4	2
1	7	2	4	5	8	6	9	3
3	4	5	6	2	9	8	1	7
4	2	8	9	6	1	3	7	5
6	5	3	2	7	4	1	8	9
7	1	9	5	8	3	4	2	6
9	8	7	1	3	6	2	5	4
5	6	1	7	4	2	9	3	8
2	3	4	8	9	5	7	6	1

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

టీఎస్‌పీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ జాగ్రఫీ

నీటి పారుదల

పంటలకు కృత్రిమంగా నీటి వసతిని కల్పించడాన్నే నీటి పారుదల అంటారు. 1950-1951లో నీటి పారుదల వసతులు 22.6 మిలియన్ హెక్టార్లకు కల్పించగా... ప్రస్తుతం 139.89 మిలియన్ హెక్టార్లకు నీటి సౌకర్యం ఉంది.

భారతదేశంలో నీటి పారుదల ప్రధానంగా మూడు మార్గాలపై ఆధారపడి ఉంది. అవి.. బావులు, కాలువలు, చెరువులు.

బావులు: భారతదేశంలో అత్యధికంగా(62 శాతం) నీటి పారుదల బావుల ద్వారానే కల్పిస్తున్నారు. విస్తీర్ణపరంగా ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, శాతం పరంగా గుజరాత్‌లో అధికంగా నీటి పారుదల వసతులున్నాయి. బావులు రెండు రకాలు... గొట్టపు బావులు, సాధారణ బావులు. ఉత్తరప్రదేశ్‌లో బావులు అత్యధికంగా ఉన్నాయి.

కాలువలు: భారతదేశంలో 24 శాతం నీటి పారుదల కాలువల ద్వారా సమకూరుతోంది. విస్తీర్ణపరంగా ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్; శాతంపరంగా పంజాబ్‌లో అధికంగా కాలువల ద్వారా నీటి పారుదల కల్పిస్తున్నారు.

చెరువులు: దేశంలో 3 శాతం నీటి పారుదలను చెరువుల ద్వారా కల్పిస్తున్నారు. విస్తీర్ణపరంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ; శాతం పరంగా తమిళనాడులో అధికంగా చెరువుల ద్వారా నీటి పారుదల సౌకర్యం ఉంది. చెరువులు ప్రధానంగా దక్షిణ భారతదేశంలోనే ఉన్నాయి. అత్యధిక నీటి పారుదల సాంద్రత పంజాబ్‌లో ఉంది. అత్యల్ప నీటి పారుదల సాంద్రత మిజోరంలో కలదు. ఇక భారతదేశంలో ఇతర నీటిపారుదల వసతులు 11.07 శాతం ఉన్నాయి.

ఆనకట్ట రకాలు

1. భూభాగ నిర్మాణం ఆధారంగా

చెక్ డ్యామ్స్: చిన్న చిన్న నీటి ప్రవాహాలకు అడ్డంగా నిర్మించేవి

డ్రై డ్యామ్స్: వర్షాభావ ప్రాంతాల్లో నేలల సంరక్షణ కోసం ప్రవాహ దిశను మళ్లిస్తూ నిర్మించేవి.

సాడిల్ డ్యామ్స్: ప్రధాన ఆనకట్ట కారణంగా లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా నిర్మించే ఆనకట్టలు

డైక్ డ్యామ్స్: సాడిల్ ఆనకట్ట లక్షణాలతో ప్రధాన ఆనకట్టను పోలివుండే వాటిని డైక్ డ్యామ్స్ అంటారు.

కాఫర్ డ్యామ్స్: నీటిలో మునిగి ఉన్న ప్రాంతంలో నిర్మాణాలు చేయడానికి ఆ నీటిని తొలగించడం కోసం నిర్మించే డ్యామ్స్


ఓవర్ ఫ్లో డ్యామ్స్: నది నుంచి లేదా ఆనకట్ట నుంచి ప్రవహిస్తున్న నీటిని శాస్త్రీయంగా లెక్కించడానికి నిర్మించే ఆనకట్టలు

2. డిజైనింగ్, ఇంజనీరింగ్ ఆధారంగా

గ్రావిటీ డ్యామ్స్: భారీ కాంక్రీట్ డ్యామ్‌లను గ్రావిటీ డ్యామ్‌లు అంటారు. లోతైన పునాదులతో నిర్మిస్తారు.

ఆర్చ్ డ్యామ్స్: వి ఆకారంలో ఉండే నదీలోయలకు అడ్డంగా నిర్మిస్తారు.

ఉదా: ఇడుక్కి-కేరళ(ఎత్తు 169 మీ.)



ఎమ్ బ్యాంక్ మెంట్ డ్యామ్స్: రాళ్ల మధ్య ఖాళీలను మట్టి లేదా కాంక్రీట్‌తో పూడ్చుతారు. వీటిలో ఎర్త్ ఫిల్ డ్యామ్, రాక్ ఫిల్ డ్యామ్, రబ్బర్ డ్యామ్, ఆస్పేట్ డ్యామ్ ఉన్నాయి.

3. నీటి నిల్వ సామర్థ్యం ఆధారంగా/ ఆయకట్టుకు నీటిని అందించే సామర్థ్యం ఆధారంగా

భారత ప్రణాళికా సంఘం మన దేశంలోని నీటి పారుదల ప్రాజెక్టులను ఆయకట్టు ప్రాంతం ఆధారంగా మూడు విధాలుగా వర్గీకరించింది.

భారీ తరహా ప్రాజెక్ట్: 10,000 హెక్టార్ల కన్నా ఎక్కువ సాగు భూమికి నీటి పారుదల వసతిని కల్పించే ప్రాజెక్టు.

మధ్య తరహా ప్రాజెక్ట్: 2,000- 10,000 హెక్టార్ల మధ్య సాగుభూమికి నీటి పారుదల వసతిని కల్పించే ప్రాజెక్టు.

చిన్న తరహా ప్రాజెక్ట్: 2,000 హెక్టార్ల కంటే తక్కువ సాగుభూమికి నీటి పారుదల వసతిని కల్పించే ప్రాజెక్టు.

ప్రధాన ప్రాజెక్టులు

దామోదర్ వ్యాలీ

- దామోదర్, దాని ఉప నదులపై నిర్మించిన నాలుగు ప్రాజెక్టులను కలిపి దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు అని పిలుస్తారు.
- 1948లో దేశంలో మొట్టమొదటి వరద నియంత్రణ కార్యక్రమంగా దామోదర్ వ్యాలీ ప్రాజెక్టును ప్రారంభించారు.
- ఈ ప్రాజెక్టు అమలు కోసం 'దామోదర్ వ్యాలీ కార్పొరేషన్'(డీవీసీ) అనే సంస్థను ఏర్పాటు చేశారు.
- డీవీసీకి సహాయపడిన సంస్థ టెన్నిస్ వ్యాలీ అథారిటీ
- డీవీసీలో భాగంగా ఊర్దిన్ ప్రతిపాదించిన డ్యామ్‌ల సంఖ్య 7
- ఇప్పటి వరకు నాలుగు డ్యాములను నిర్మించారు. అవి.. కోనార్(కోనార్ నదిపై), పాంచెట్(దామోదర్ నదిపై), తిలయ(బారకార్ నదిపై), మైదాన్(బారకార్ నదిపై).
- ఊర్దిన్ అమెరికాలోని టెన్నిస్ వ్యాలీ అథారిటీ ఛైర్మన్
- దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు అమెరికాలోని టెన్నిస్ వ్యాలీ నమూనాను పోలి ఉంటుంది.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్

- **నిర్మాణం ప్రారంభం అయిన సంవత్సరం:** 1955 డిసెంబరు 10
- **నిర్మాణం పూర్తి:** 1967 ఆగస్టు 4. ఇందిరాగాంధీ ప్రారంభించారు.
- ఈ ప్రాజెక్టును కృష్ణా నదిపై నందికొండ గ్రామం(నల్లగొండ) వద్ద నిర్మించారు.
- **దీని నిర్మాణ ఇంజనీర్:** కానూరి లక్ష్మణ రావు
- డ్యామ్ నిర్మాణానికి కేంద్రం ఖోస్లా కమిటీని ఏర్పాటు చేసింది.
- ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అని ఈ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా నెహ్రూ వ్యాఖ్యానించారు.
- నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాతి ఆనకట్ట. **ఎత్తు:** 124.7 మీటర్లు, **పొడవు:** 1550 మీ. నీటి నిల్వ **సామర్థ్యం:** 408 టీఎంసీలు. స్థాపిత విద్యుత్ **సామర్థ్యం:** 826 మెగా వాట్లు.
- ఈ ప్రాజెక్టుకు రెండు కాలువలు ఉన్నాయి. ఒకటి జవహర్ లాల్ నెహ్రూ కాలువ(కుడి కాలువ)- దీని పొడవు 203 కి.మీ. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు సాగునీటి వసతులను కల్పిస్తుంది. రెండోది లాల్ బహదూర్ శాస్త్రి కాలువ(ఎడమ కాలువ)- దీని పొడవు 296 కి.మీ. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, ఏలూరు, జిల్లాలకు; తెలంగాణలోని నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాకు సాగునీటి వసతులను కల్పిస్తుంది.

ఇందిరా గాంధీ కాలువ

- దీనిని రాజస్థాన్ కాలువ అని కూడా పిలుస్తారు. దీనిలో సట్లెజ్, రావి, బియాస్ మూడు నదుల నీరు ప్రవహిస్తుంది. దీని ప్రధాన కాలువ హరికే బ్యారేజ్ నుంచి ప్రారంభమవుతుంది. ఉప కాలువలు బియాస్, రావి నదుల నుంచి ప్రారంభమవుతాయి. దీని ప్రధాన కాలువ పొడవు: 650 కి.మీ. ఇది మూడు రాష్ట్రాలకు నీటి వసతులను కల్పిస్తుంది. పంజాబ్‌లో 167 కి.మీ., హర్యానాలో 38. కి.మీ., రాజస్థాన్‌లో 445 కి.మీ. ప్రవహిస్తుంది. రాజస్థాన్‌లోని థార్ ఎడారిలోని గంగానగర్, బికనీర్, జైసల్మేర్, జోధ్‌పూర్ వరకు నీటి వసతులను కల్పిస్తుంది. ఇది దేశంలోనే అతి పొడవైన వ్యవసాయ కాలువ.

నోట్: ప్రపంచంలో అత్యంత పొడవైన వ్యవసాయ కాలువ: ద గ్రాండ్ కెనాల్ - చైనా - 1776 కి.మీ. (బీజింగ్ నుంచి హాంగ్ జంగ్ నగరం వరకు కలదు).



వి.వెంకటరెడ్డి,
సీనియర్ ఫ్యాకల్టీ